

2లో...

# మహిళలపై సీఎం సభ భారం...?

స్వయం సహాయక సంఘాల నుంచి రూ. 500 చొప్పున వసూల్

మీటింగ్ హాజరైన వారి కోసమంటు వసూల్ చేస్తున్న వైనం


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 10, ఫిబ్రవరి 2026 16 పేజీలు







2 లో..

## ఏం చేద్దాం.. ఎలా గెలుద్దాం

### ముగిసిన ప్రచారపర్వం

తెరచాటున ప్రలోభాల పర్వం

వార్డుల అభ్యర్థుల గెలుపు వ్యూహాలు

అన్ని పార్టీల నేతల్లో కోవర్టుల బయం..

ప్రతి 20 మంది ఓటర్ల చొప్పున ఇన్‌చార్జిల నియామకం

ఇంటింటికీ తిరిగి ప్రచారం..రహస్య సమావేశాలపై ఫోకస్..

ప్రత్యర్థుల బలహీనతలపై ప్రత్యేక దృష్టి

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో, ప్రభాతవార్త

ములుగులో మున్సిపల్ ఎన్నికల వేళ నగరంలో రాజకీయ వేడి రాజుకుంది. ములుగు మున్సిపాలిటీగా మారిన తర్వాత తొలిసారిగా జరుగుతున్న ఈ మున్సిపల్ ఎన్నికలలో బరిలో నిలిచిన అభ్యర్థులు గెలుపు కోసం ఆయా పార్టీలు వ్యూహారచనలో నిమగ్నమయ్యాయి. తమ తమ వార్డుల్లో ఆధిపత్యం సాధించేందుకు నాయకులు కసరత్తులు ముమ్మరం చేశారు. ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ తరపున మంత్రి సీతక్క, తనయుడు సూర్య ఇప్పటికే పలుమార్లు 20 వార్డులలో తమ అభ్యర్థుల తరపున విస్తృత ప్రచారం చేశారు. బిజెపి పార్టీ కూడా తమ అభ్యర్థుల గెలుపు కోసం మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, మాజీ రాజ్య సభ




2 లో..



## బయ్యారంలో డిజిటల్ సంతకం దందా..!

### డిజిటల్ సైన్ కీ దొంగతనం..!

ఐదు నెలల్లో 279 నకిలీ సర్టిఫికెట్లు - బయ్యారంలో పెను స్కాం..!

సెక్రటరీలే సూత్రధారులా..? మీసేవతో కుమ్మక్కు..!

ఒక్క సర్టిఫికెట్‌కు రూ.5 వేల నుంచి రూ.20 వేల వసూళ్లు!

డబ్బు పంపకంలో తేడా వచ్చి బయటపడిన అక్రమం!

చేసిందంతా చేసి ఆపరేటర్లపై నిందలేనా..?

డిజిటల్ సంతకాలు 'పోయాయంటూ' పోలీసులకు ఫిర్యాదులు!

ఎంపీడీవో,ఎంపీవో పర్యవేక్షణ ఎక్కడ..?

మరణ-జనన సర్టిఫికెట్ల పేరుతో బహిరంగ దోపిడీ!

బయ్యారం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 9:

బయ్యారం మండలంలో పంచాయతీ సెక్రటరీల డిజిటల్ సంతకాలతో నకిలీ జనన-మరణ ధ్రువీకరణ పత్రాల దందా వెలుగులోకి రావడం సంచలనంగా



అడ్డదారిలో సీఎం అయ్యి రాష్ట్రంను దోచుకుంటున్నాడు.

సింగరేణిలో రూ.6వేల కోట్ల స్కాం చేసిండు.

జిల్లాలను రద్దు చేస్తే బండకేసి కొడుతాం.

పాలన చేతకాక కేసీఆర్‌ను తిడుతున్నాడు.

ప్రభుత్వంను నడపలేని సన్నాసి సీఎం రేవంత్‌రెడ్డి

భూపాలపల్లి మునిసిపాలిటీ ఎన్నికల ప్రచార రోడ్‌షోలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 9:

2 లో..

# ఏం చేద్దాం...? ఎలా గెలుద్దాం..?

## మొదటి పేజీ తరువాయి..

సభ్యుడు గరికపాటి మోహన్ రావు, మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ కూడా ప్రచారంలో దింపారు. ములుగు వార్డులలో విస్తృత ప్రచారం చేసి కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అభివృద్ధి సాధ్యమని, ములుగుకి అభివృద్ధి వెలుగులు బిజెపి తోనే సాధ్యమని, అందుకే బిజెపి అభ్యర్థులకు పట్టం కట్టాలని ఓటర్లని కోరారు. ఇది ఇలా ఉండగా బిఆర్ఎస్ పార్టీ కూడా మాజీ మంత్రి సత్యవతి రథోడ్, జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్ మణ్ బాబు, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ బడే నాగజ్యోతి, మాజీ గ్రంధాలయ ఛైర్మన్ పొరిక గోవింద్ నాయక్ తరహా ప్రతి వార్డుకు వెళ్ళి విశృతా ప్రచారం చేశారు. వార్డుల వారిగా బాధ్యతలు అప్పగింత. పార్టీల అభ్యర్థులతో, ఆయా సామాజిక వర్గాలకి సంబంధించిన వారికి వార్డుల వారీగా బాధ్యతలు కేటాయిస్తూ సమావేశాలు నిర్వహణకు వ్యూహ ప్రతి వ్యూహాలు పన్నుతున్నారు. ప్రతి 20 మంది ఓటర్లకు ఒక ఇన్‌చార్జిని పెట్టాలని, వారు ఆ ఓటర్లను సంప్రదించి తమకు అనుకూలంగా మలుచుకోవాలని సూచిస్తున్నారు. ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలని, ప్రలోభాలకు తెరలేపాలని సన్నిహితులకు చెబుతున్నారు. మునుపెన్నడూ లేనంతగా ఈసారి ఎన్నికలలో సోషల్ మీడియాలో ప్రచారం హోరెత్తించారు. ప్రత్యర్థుల బలహీనతలను ఒడిసిపట్టాలని, .. ఎవరు ఎక్కడ ఎలా వ్యవహరించాలి, ఓటర్లను ఎలా తీసుకురావాలి అనే అంశాలపై కూడా ప్రత్యేకంగా దృష్టి పెడుతున్నారు. మున్సిపల్ పీఠం దక్కించుకునేందుకు ప్రధాన పార్టీలు హోరాహోరీగా ప్రయత్నాలు. ఓటర్లను ఆకట్టుకునేందుకు వార్డ్ టీములు ఇప్పటికే ప్రధాన పార్టీలు ఏర్పాటు చేశాయి. ప్రతి టీమ్‌కు టార్గెట్లు నిర్ణయించారు. కేటగిరీలుగా విభజించుకొని.. ప్రధాన పార్టీల గెలుపు వ్యూహాలు వేర్వేరుగా సాగుతున్నాయి. మొదట ఓటర్లను ఏ, బి, సి కేటగిరీలుగా విభజించి తమకు అనుకూలంగా ఉన్నవారిని గుర్తిస్తున్నారు. తటస్థంగా ఉన్నవారిని తమవైపు తిప్పుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. వ్యతిరేక ఓటర్లను ప్రభావితం చేయడానికి కూడా మార్గాలు అన్వేషిస్తున్నారు. కొన్ని చోట్ల ఓటర్లకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీలు ఇస్తున్నారు. అభ్యర్థుల సామర్థ్యాన్ని, పార్టీ బలాన్ని వివరించే ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. ప్రతి 20 మంది ఓటర్లకు ఒక టీమ్‌గా ఏర్పడి రోజువారీ ఫాలోఅప్ చేస్తున్నారు. ఏటూరునాగారం సీన్ రిపీట్ చేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహారావువిశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈసారి మంత్రి సీతక్క పకడ్బందీగా ప్రచారం నిర్వహిస్తూ, కోవర్టులను ఓ కంట కనిపెడుతూ.. ములుగు మున్సిపల్ పీఠం అధికార కాంగ్రెస్ పార్టీదే అనే ధీమాలో ఉన్నారు. బిజెపి మున్సిపల్ ఎన్నికల బరిలో ములుగు జిల్లా అధ్యక్షుడు 8 వ వార్డ్ సిరికొండ సునీత బలరాం6 వ వార్డ్ ఇమ్మడి రాకేష్ 19 వ వార్డ్ చింతలపూడి భాస్కర్ రెడ్డి, 3 వ వార్డ్ గాదం కుమార్, 20 వ వార్డ్ కొత్త సురేందర్, 14 వ వార్డ్ యసం లక్షి ్మ భవాని రాజ్ కుమార్ ఉన్నారు. ఎలాగైనా ములుగు మున్సిపల్ లో కీలకంగా మారాలి బిజెపి అడుగులు వేస్తోంది.

# బయ్యారంలో 'డిజిటల్ సంతకం' దందా

## మొదటి పేజీ తరువాయి..

మారింది. గత ఐదు నెలల కాలంలో ఇర్సులాపురం 96, నామాలపాడు159, బాల్య తండా 8, కొత్తగూడెం 9 పంచాయతీల నుంచి సుమారు 272కి పైగా నకిలీ సర్టిఫికెట్లు జారీ అయినట్లు సమాచారం. ఈ మొత్తం వ్యవహారం పంచాయతీ సెక్రటరీల కనుసన్నల్లోనే జరిగిందన్న ఆరోపణలు మండలవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీశాయి. సర్టిఫికెట్ల జారీ విషయంలో పంచాయతీ సెక్రటరీలు – మీసేవ కేంద్ర నిర్వాహకులు కుమ్మక్కై, ఒక్కో సర్టిఫికెట్‌కు రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు, కొన్ని సందర్భాల్లో రూ.20 వేల వరకూ వసూళ్లు చేసినట్లు స్థానికంగా గుసగుసలు వినిపిస్తున్నాయి. పంపకాల విషయంలో సయోధ్య కుదరకపోవడంతో ఈ అక్రమ వ్యవహారం బయటపడినట్లు తెలుస్తోంది. డిజిటల్ సంతకం పంచాయతీ కార్యదర్శుల ఆమోదం లేకుండా ఈ స్థాయిలో నకిలీ సర్టిఫికెట్లు ఎలా జారీ అయ్యాయన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. చేసినదంతా చేసి, చివరికి పంచాయతీ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఆపరేటర్లపై నిందలు మోపే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు మరింత కలకలం రేపుతున్నాయి. మీసేవ కేంద్రాల ద్వారా ఫోన్‌పే లావాదేవీలు జరిగాయని, వచ్చిన డబ్బులను నగదుగా పంచాయతీ సెక్రటరీలకు అందించినట్లు మండలంలో చర్చ జరుగుతోంది. మరోవైపు, సెక్రటరీలు తమ డిజిటల్ సైన్ కీలు పోయాయని చెబుతూ పోలీసులకు ఫిర్యాదు చేయడం అనుమానాలకు తావిస్తోంది. ఇంతకాలం పాటు వందల సంఖ్యలో సర్టిఫికెట్లు జారీ అయినా, సంబంధిత ఎంపీడీవో, ఎంపీవో స్థాయి పర్యవేక్షణ లోపించడమే ఈ అక్రమాలకు దారి తీసిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలకు నీళ్లు వదిలి, డబ్బు ఇస్తేనే పని జరిగే పరిస్థితి నెలకొన్నదన్న ఆరోపణలు పాలనాపై ప్రజల్లో విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయి. ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినా,

అసలైన సూత్రధారుల వరకు విచారణ చేరుతుందా..? లేక కింది స్థాయి ఉద్యోగులకే పరిమితం అవుతుందా..? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మండల ప్రజలు మాత్రం – ఈ వ్యవహారంలో ఉన్న ప్రతి ఒక్కరినీ, ఎంత పెద్దవారైనా సరే, చట్టం ముందు నిలబెట్టాలని గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. దీనిపై బయ్యారం ఎస్ఐ తిరుపతి ని వివరణ కోరగా నలుగురి పంచాయతీ సెక్రటరీల డిజిటల్ సైన్ దుర్వినియోగం అయిందని ఎంపిఓ చంద్ర మోహన్ పిర్యాదు మేరకు ఈ నెల 4న కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వంను నడపలేని సీఎం రేవంత్‌రెడ్డి

**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 9ః**

ప్రభుత్వంను నడపలేని సన్నాసి సీఎం రేవంత్‌రెడ్డి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. మునిసిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొన్న కేటీఆర్ బీఆర్ఎస్ అభ్యర్థుల తరుపున ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపం అని అధికారం అప్పజెప్పితే పాలన చేత కాక కేసీఆర్‌ను తిడుతూ రేవంత్‌రెడ్డి కాలక్షేపం చేస్తున్నారన్నారు. ఎన్నికల వాగ్దానాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు చిల్లర వేశాలేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లక్కీడ్రా సీఎం అని వాఖ్యానించారు. ఆడబిడ్డల నుంచి అన్నదాతల వరకు ప్రతి ఒక్కరికి ఇచ్చిన హామీలను విస్మరించి మోసం చేశారన్నారు. యాసంగి సీజన్ ప్రారంభం అయిన రైతులకు రైతు భరోసా నిధులు విడుదల చేయాలేదన్నారు. ఆడబిడ్డలకు ఇస్తానన్న రూ.



2500, తులం బంగారం ఎక్కడ అని రేవంత్‌రెడ్డిని నిలదీయ్యాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మున్సిపాల్ ఎన్నికల ఓటమి భయంలో ఇష్టానురీతిలో మాట్లాడుతూ సీఎం కూర్చీకి కళంకం తెస్తున్నాడని దుయ్యపట్టారు. రేవంత్‌రెడ్డి అంతా నీచమైన మాటతీరు, అడ్డగోలుగా మాట్లాడే ముఖ్యమంత్రి చరిత్రలో ఎవరులేరన్నారు. చంద్రబాబు సంకలో చోచ్చి నోట్లకట్టలు పట్టుకొని ఎమ్మెల్యేలు కొనుగోలు చేసేందుకు బ్రోకర్ పనులు చేశాడన్నారు. రేవంత్‌రెడ్డి మాటాలు విని కొంత మంది పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని మేమే అధికారంలోకి వచ్చిన వెంటనే వారి తోకలు కట్‌చేస్తామన్నారు. తెలంగాణ కోసం కేసీఆర్ నాయకత్వంలో సింగరేణి కార్మికులు సకలజనుల సమ్మెచేస్తున్నప్పుడు రేవంత్‌రెడ్డి ఎక్కడ ఉన్నాడని ప్రశ్నించారు. సింగరేణిని దోచుకోవడానికి స్వయంగా సీఎం తన బావమరిదితో కలిసి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. సింగరేణిలో రేవంత్‌రెడ్డిరూ.6వేల కోట్ల అవినీతి చేశాడన్నారు. రేవంత్ అవినీతిని సాక్షాలతో సహా బహిర్గతం చేశామన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ బండ ప్రకాష్, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ నేతలు జ్యోతి, సమ్మారావు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలపై సీఎం సభ భారం...?

**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 9ః**

సీఎం రేవంత్‌రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యటన మహిళలకు ఇబ్బందిగా మారింది. ఆదివారం భూపాలపల్లి మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్న విషయం తెలిసిందే. సీఎం హోదాలో జిల్లాలో మొదటిసారి పబ్లిక్‌మీటింగ్‌కు రేవంత్‌రెడ్డి హాజరు అవుతుండటంతో సభకు మహిళలను సమీకరించే బాధ్యత జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖకు జిల్లా అధికారయంత్రాంగం అప్పగించింది. సీఎం మీటింగ్‌కు 13వేల వరకు స్వయం సహాయక సంఘాల్లోని మహిళలను తరలించినట్లు సమాచారం. సీఎం జిల్లాకు రావడం, సభ సక్సెస్ కావడంతో అధికారులు, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఊపిరి పీల్చుకున్నారు. అయితే అసలు కథ సభ తరువాత మొదలైంది. సీఎం మీటింగ్‌కు హాజరైన మహిళ సంఘాల్లో ప్రతి ఒక్క సంఘం నుంచి రూ. 600 నుంచి రూ. 500 వసూలు చేస్తున్నట్లు సమాచారం. జిల్లాలో 8,500కుపైగా మహిళ స్వయం సహాయక సంఘాలున్నాయి. వీటిలో87,000కు పైచిలుకు మహిళలు సభ్యులుగా ఉన్నారు. దాదాపు ప్రతి ఒక్క సంఘం నుంచి మహిళలను మీటింగ్‌కు తరలించారు. మీటింగ్‌కు హాజరైన మహిళలకు ఇవ్వాలని సభకు హాజరుకానీ మహిళల నుంచి డబ్బులు వసూళ్లు చేస్తున్నట్లు సమాచారం. సీఎం సభలో బ్యాంకు లీకేంజీ రుణాల చెక్‌ను అందిస్తారాని మహిళలను అధికారులు తరలించినట్లు సమాచారం. సీఎం సభ పేరిట మహిళ సంఘాల్లో జరుగుతున్న వసూళ్లపై జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బాలకృష్ణను అడిగేందుకు ఫోన్‌లో సంప్రదించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

# ఎన్నికల ప్రచారం ముగిసిన నేపథ్యంలో నిషేధాజ్ఞలు అమలు

## : పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**

ఖమ్మం జిల్లాలోని మునిసిపాలిటీలకు నిర్వహిస్తున్న ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం సోమవారం సాయంత్రం 5.00 గంటలతో ఎన్నికల ప్రచారం ముగిసిందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ప్రచారం ముగిసిన అనంతరం అమల్లోకి వచ్చే ప్రచార నిషేధ కాలం ( సైలెన్స్ పీరియడ్) సమయంలో ఎలాంటి బహిరంగ సభలు, ర్యాలీలు, రోడ్ షోలు, ఇంటింటి ప్రచారం, మైక్‌లు, లౌడ్ స్పీకర్లు, ప్రచార వాహనాలు, పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు లేదా ఇతర ప్రచార కార్యక్రమాలు నిర్వహించడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. ఈ నిబంధనలను అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. అదేవిదంగా సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపులు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా కూడా ఎలాంటి ఎన్నికల ప్రచారం, అభ్యర్థులకు అనుకూలంగా లేదా వ్యతిరేకంగా సందేశాలు పంపడం నిషేధమని తెలిపారు. ఈ అంశంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పోలింగ్ రోజు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా జరగేలా జిల్లా పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టిందని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించడం జరిగిందని, ఫ్లయింగ్ స్క్వాడ్స్, క్విక్ రెస్పాన్స్ టీమ్‌లను సిద్ధంగా ఉంచినట్లు వెల్లడించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తూ అక్రమ మద్యం రవాణా, నగదు పంపిణీ, బెదిరింపులు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు సూచనలు చేస్తూ, ఎన్నికల నిబంధనలను గౌరవించి, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖకు సహకరించాలని, ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు అధికారులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ కోరారు.

# అబకాస్‌ల రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన బాలాజీ విద్యార్థులు

నర్సంపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

అబకాస్ రాష్ట్ర స్థాయి సీనియర్ లెవల్‌లో బాలాజీ విద్యా సంస్థల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల పాఠశాలల ప్రిన్సిపల్స్ తెలిపారు. బాలాజీ విద్యాసంస్థల్లో భాగమైన బాలాజీ టెక్నో స్కూల్, బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్, అక్షరాధా స్కూల్ విద్యార్థులు పిఎన్ఎం హైస్కూల్ కూకట్పల్లి ,హైదరాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి అబాకస్ సీనియర్ లెవెల్ లో నిర్వహించిన అబాకస్ పోటీ పరీక్షలలో బాలాజీ టెక్నో స్కూల్ విద్యార్థి బి. యశ్వంత్ కుమార్ మొదటి స్థానం సీనియర్ లెవెల్ 3 రైజింగ్ స్టార్ విన్నర్, బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ విద్యార్థి కే .లిఖిత శ్రీ




మొదటి స్థానం జూనియర్ స్టార్ లెవెల్3 విభాగంలో జీనియస్ విన్నర్‌గా, కే. సాకేత్ చౌహాన్ జూనియర్ లెవెన్ 3 విజువలైజేషన్ విభాగంలో మొదటి స్థానం సాధించి అక్షరాధా స్కూల్ విద్యార్థి ఎస్. కౌశిక్ రెడ్డి మొదటి స్థానం స్టార్ జూనియర్ లెవెల్ 3 విభాగంలో రైజింగ్ స్టార్ విన్నర్ గా సర్టిఫికెట్లు ,షీల్డ్ లు పొందారు. ఈ సందర్భంగా అబాకస్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అబాకస్ టీచర్స్ నీ బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ రెడ్డి, ట్రెజరర్ వనజ అభినందించి ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి, బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పి రాజేంద్రప్రసాద్ రెడ్డి, బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ ప్రిన్సిపల్ ఆర్. జ్యోతి, అక్షరాధా స్కూల్ ప్రిన్సిపల్ భవాని, సిఏఓ సురేష్, ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జనరల్ అబ్జర్వర్

జనగామ టౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :

ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసే విధంగా అవసరమైన మౌళికవసతులు కల్పించి భరోసా ఇవ్వాలని ఎన్నికల అబ్జర్వర్ నర్సింహారెడ్డి అన్నారు. జ్యోతి నగర్ పరిధిలోగల సేయింట్‌మేరీస్ హైస్కూల్, నెహ్రూనగర్‌లో మండల పరిషత్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్‌స్టేషన్‌లను సోమవారం జనరల్ అబ్జర్వర్ నర్సింహారెడ్డి పరిశీలించారు. ఎన్నికలు పకడ్బందీగా, పారదర్శకంగా జరిగేలా అధికారులు తగుచర్యలు తీసుకోవాలని అబ్జర్వర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి మాత్రు నాయక్, లైజనింగ్ అధికారి అన్వేష్, మున్సిపల్‌వార్డ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మోకుదెబ్బ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జూలూరి మనీష్ గౌడ్



నర్సంపేట,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త

నర్సంపేట పట్టణానికి చెందిన జూలూరి మనీష్ గౌడ్‌ను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ అనుబంధ సంఘం యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు నియామక పత్రం సోమవారం అందజేసినట్లు రమేష్ గౌడ్ తెలిపారు. గౌడ కులస్తుల అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం మనీష్ గత కొన్నేళ్లుగా చేస్తున్న కృషిని గుర్తించి యువజన సంఘం ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగిందన్నారు. ఈ పదవిలో మనీష్ గౌడ్ రెండేళ్లు కొనసాగుతాడన్నారు. తనను యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన అనంతుల రమేష్ గౌడ్, తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు రాగుల కిరణ్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, ఎరుకొండ కర్ణాకర్ గౌడ్, కందుల శ్రీనివాస్ గౌడ్‌కు మనీష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

నెక్కొండ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



నెక్కొండకి చెందిన మాజీ వైస్ ఎంపీపీ రామారపు పుండరీకం రామారపు లక్ష్మీనారాయణ తల్లి రామారావు భద్రమ్మ మృతి చెందగా వారి కుటుంబాన్ని మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారివెంట మాజీ సర్పంచ్ వడ్డే సురేష్, సుధనపు సారయ్య, బండారి రమేష్, ఇదినూరి వెంకన్న, రామారావు భద్రయ్య, బొడ్డుపల్లి రాజు, దేవన బోయిన వినోద్, రాపాక వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు ప్రారంభం

నల్లబెల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



మండలంలోని దస్తగిరి పల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనులు స్థానిక సర్పంచ్ పులి రమేష్ గౌడ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబు కార్డు ఉన్న ప్రతి వ్యక్తి ఉపాధి హామీ పనులను సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రావణ్. ఉప సర్పంచ్ తోపాటు వార్డు సభ్యులు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే భవిష్యత్‌కు బంగారుబాటలు

**- ఇష్టంగా చదివి ఉత్తమఫలితాలు సాధించాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

జనగామ టౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :

విద్యార్థులకు విద్యతోనే భవిష్యత్‌ను బంగారు బాటను ఏర్పాటు చేసుకోవచ్చునని, ఇష్టంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సూచించారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలంటే కష్టంగా కాకుండా ఇష్టంగాచదివి ఉత్తమఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సూచించారు. సోమవారం జనగామ స్టేషన్‌రోడ్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన విజయోస్తు స్టడి మెటీరియల్ పంపిణీ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్దులకు 10వ తరగతి అత్యంత కీలకమైన



మైలురాయి అని, వార్షిక పరీక్షలు ఉత్తమంగా రాసి బంగారు భవిష్యత్తుకు స్పష్టమైన పునాదులు వేసుకోవాలని తెలిపారు. విద్యతోపాటు విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేవిధంగా పౌష్టికహారం తీసుకోవడంతోపాటు సరిపడ నిద్ర పోవాలని, కొద్దిపాటి వ్యాయామం చేయడంవల్ల మీయొక్క ఏకాగ్రత పెరుగుతుందని సూచించారు. పరీక్షలముందు సానుకూల ఆలోచనలు విశ్వసించాలన్నారు. తద్వారా మీఆరోగ్యాన్ని దృఢంగా ఉంచుతాయన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాన్ని ఎప్పుడూ మనసులో ఉంచుకొని, టైమ్‌టేబుల్ ప్రకారం చదవాలని తెలిపారు. ఆత్మవిశ్వాసంతో పరీక్షలు వ్రాసి ఉత్తమ



మార్కులతో ఉత్తీర్ణలై మీ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జనగామ జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానం నిలుపుటకు ప్రతీఒక్కరు సన్నద్ధం కావాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. అనంతరంవిజయోస్తు పుస్తకాలను, పెన్నులు విద్యార్దులకు కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎ.యం.ఓ. శ్రీనివాస్, హెచ్‌యం. నర్సింహారెడ్డి, జీసీడీఓ గౌసియాబేగం, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాకేంద్రంలోని లాడ్జీలను తనిఖీచేసిన డీసీపీ



జనగామ టౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :

ఎన్నికల నిర్వహణ సందర్భంగా జనగామ పట్టణంలోని బయటి ప్రాంతాలకు చెందిన అనుమానిత వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిన సందర్భంగా సోమవారం జనగామ జిల్లాకేంద్రంలోని వివిధ లాడ్జీలలో బసచేసిన అనుమానితులను పరిశీలించేందు జనగామ డీసీపీ బి.రాజమహేంద్రనాయక్ సీఐ సత్యనారాయణరెడ్డి, ఎస్ఐ చెన్నకేశవులతో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా లాడ్జీల్లో ఉన్న అతిథుల వివరాలు, గుర్తింపుపత్రాలు, బసచేసే ఉద్దేశం తదితర అంశాలను సవివరంగా తనిఖీచేసి ఎలాంటి అక్రమ కార్యకలాపాలకు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామన్నారు. ప్రజలు పోలీసుశాఖకు సహకరించి అనుమానాస్పద విషయాలు గమనించి వెంటనే సమాచారం అందించాలని విజ్ఞప్తిచేశారు.

## IIన మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సెలవు

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

జనగామ టౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :



జనగామ జిల్లా మున్సిపాలిటీ ఎన్నికలలో ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుటకు గాను ఈనెల 11వ తేదీ (బుధవారం) పోలింగ్ రోజున స్థానిక సెలవుగా ప్రకటిస్తు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచన ప్రకారం కలెక్టర్‌కు కల్పించబడిన అధికారాల మేరకు మునిసిపాలిటి పోలింగ్ జరిగే ఈనెల 11వ తేదీన ప్రభుత్వ సంస్థల ఉద్యోగులకు సాధారణ సెలవు, ఎన్నికల ప్రాంతంలో ఉన్న షాపులు సంస్థలు ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ రోజున వేతనంతో కూడిన సెలవు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు వేతనంతో కూడిన సెలవుగా ప్రకటించినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు ఉపయోగించే ప్రభుత్వభవనాలు, విద్యాసంస్థల భవనాలకు ఈనెల 10వ తేదీన (మంగళవారం) పోలింగ్‌కు ముందురోజు, 11వ తేదీన (బుధవారం) పోలింగ్ రోజు, 13వ తేదీ (శుక్రవారం) ఓట్ల లెక్కింపు తేదీల్లో సెలవులను ప్రకటించినట్లు పేర్కొన్నారు. అందుకు తగుచర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఓటర్లు తప్పకుండా తమ విలువైనఓటును పోలింగ్ రోజున వినియెగించుకోవాలని కలెక్టర్ కోరారు.




# రైతులకు తప్పని యూరియా తిప్పలు

**పలిమెల మండలంలో తీవ్ర ఇబ్బందులు**

పలిమెల, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

పలిమెల మండలంలోని రైతులు యూరియా ఎరువుల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే వెనుకబడిన ప్రాంతంగా పేరున్న ఈ మండలంలో చాలా గ్రామాలకు మొబైల్ సిగ్నల్ సరిగా అందుబాటులో లేదు. పైగా చాలామంది రైతుల వద్ద స్మార్ట్‌ఫోన్లు కూడా లేవు. యాప్ బుకింగ్ నిబంధన రైతులను ఆందోళనకు గురి చేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో యూరియా బస్తాలను తప్పనిసరిగా మొబైల్ యాప్ ద్వారానే బుక్ చేయాలని నిబంధన పెట్టడం రైతులను మరింత ఆందోళనకు గురిచేస్తోంది. ప్రస్తుతం యూరియా బస్తాలు కొనుగోలు చేయాలంటే "ఫెర్టిలైజర్" యాప్ ద్వారా ముందస్తుగా స్లాట్ బుక్ చేసుకోవాల్సి ఉందని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. బుకింగ్ ప్రక్రియ వివరాలు యాప్‌లో బుకింగ్ చేసిన తరువాత వచ్చిన బుకింగ్ ఐడీతో పాటు పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులు తీసుకుని, రైతులు తాము ఎంపిక చేసిన దుకాణానికి వెళ్లి ఎరువులు పొందాల్సి ఉంటుంది.

**ఏఈఓ స్పందన...**

యాప్ డౌన్‌లోడ్ చేసి బుక్ చేయండి. ఈ విషయంపై ఏఈఓ శరత్ మాట్లాడుతూ.. "ప్లే స్టోర్ నుండి ఫెర్టిలైజర్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని స్లాట్ బుక్ చేసుకోవాలి. బుకింగ్ ఐడీ, పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డు జిరాక్స్‌లతో బుక్ చేసిన షాపు వద్ద యూరియా పొందవచ్చు" అని తెలిపారు.

**రైతులకు యాప్.. ఆచరణలో సాధ్యం కాదు...**

అయితే రైతులు మాత్రం ఆచరణలో ఇది సాధ్యం కాదని అంటున్నారు. సిగ్నల్ లేక యాప్ పనిచేయకపోవడం, స్మార్ట్‌ఫోన్ లేకపోవడం, ఆన్‌లైన్ ప్రక్రియపై అవగాహన లేకపోవడం వంటి కారణాలతో ఎరువులు పొందడం కష్టమవుతోందని వాపోతున్నారు. కొందరు రైతులు ఇతరుల ఫోన్లు అడిగి, ఇంటర్నెట్ కోసం గ్రామం బయటకు వెళ్లి బుకింగ్ చేయాల్సి వస్తోందని చెబుతున్నారు.

**రైతుల డిమాండ్...**

ఆఫ్‌లైన్ విధానం కల్పించండి. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆఫ్‌లైన్ విధానం కూడా కల్పించాలని, లేకపోతే వ్యవసాయ సీజన్‌లో పంటలు దెబ్బతింటాయని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## పాము కాటుతో పాడి గేదె మృత్యువాత...!

కాటారం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



పాము కాటుతో పాడి గేదె మృత్యువాత పడ్డ సంఘటన కాటారం మండలంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాల మేరకు కాటారం మండలంలోని జాదరావుపేట గ్రామ పంచాయతీ పరిధిలోని రఘుపల్లిలో సోమవారం ఓదెల కుమారస్వామికి చెందిన పాడి గేదె పాము కాటుతో మృత్యువాత పడింది. రోజు మాదిరిగానే తెల్లవారుజామున పాడి గేదెను చూసేసరికి పాము కాటుకు గురై మృతి చెందినట్లు తెలిపారు. ఈ సంఘటనతో పాలిచ్చే పాడి గేదె మృతి చెందడంతో రూ. 50,000/ ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితుడు కుమారస్వామి తెలిపారు. పాడి గేదెను కోల్పోయిన బాధితునికి ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందజేయాలని బాధితుడు, గ్రామస్తులు కోరుతున్నారు.

## భాదిత కుటుంబానికి ఉప సర్పంచ్ ఆర్థిక చేయూత

కాటారం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



కాటారం మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన గుండప సంపత్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా దశ దిన కర్మ లో భాగంగా ఉప సర్పంచ్ పాడి రమేష్ సంపత్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతుని ఆత్మశాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం మృత కుటుంబానికి 25కేజీల బియ్యం బస్తాతో పాటు ఇతర సామాగ్రిని పంపిణీ చేశారు. వారి వెంట మృత కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు ఉన్నారు.

## విధ్యా ప్రమాణాల పెంపునకు కృషి చేయాలి

**మండల విద్యాధికారి ఎం. రవీందర్ రెడ్డి**

మహముత్తారం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

హాముత్తారం మండలం లోని ప్రాథమిక పాఠశాల ములుగుపల్లి మరియు పోలారం, స్తంభం పల్లి పాఠశాలలను మండల విద్యాధికారి మండల రవీందర్ రెడ్డి సందర్శించారు. ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయుల బోధన, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన అమలు తీరు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. ఆయా ప్రతి పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎస్ మీద ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టి విద్యా సామర్థ్యాల పెంపుకు కృషి చేయాలని అన్నారు. వారితో పాటు ములుగుపల్లి కాంప్లెక్స్ హెచ్ ఎం కే.సాంబ శివ రావు, సి ఆర్ పి బాబు రెడ్డి, రవి, నాయక్, పద్మ, ఆయా పాఠశాలల హెచ్ ఎం లు పాల్గొన్నారు.



## యూరియా పంపిణీలో సరికొత్త సాంకేతిక

**యూరియా యాప్‌తో తీరిన రైతుల కష్టాలు**

**జిల్లాలో రైతులకు సరిపడా యూరియా నిలువలు**

**జిల్లా వ్యవసాయ అధికారి జె. బాబురావు వెల్లడి**

మల్హర్ రావు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఫెర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి జె. బాబురావు తెలిపారు. మండలంలోని కొయ్యూరు గ్రామంలో గల ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం, హాక్ ఫార్మర్ సర్వీస్ సెంటర్, డీసీఎంఎస్ సెంటర్లను సోమవారం సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారి యూరియా పంపిణీ విధానాన్ని పరిశీలించారు.

**యాప్ ద్వారా సులభ పంపిణీ..**

**రైతులకు ఇబ్బందులు లేవు..**

.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లాలోని అన్ని వ్యవసాయ సహకార సంఘాలు మరియు ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, క్యూలైన్‌లో నిలబడే అవసరం లేకుండా యూరియా యాప్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. పంటలకు అవసరమైన నిలువలు అందుబాటులో జిల్లాలోని వివిధ పంటల సాగుకు అవసరమైన యూరియా నిలువలు పూర్తిగా అందుబాటులో ఉన్నాయని, ఇటీవల విషయంపై రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.

**యాప్‌లో ఇబ్బంది.. సహాయం అందిస్తామని హామీ...**

రైతులకు అవసరమైన యూరియాను సులభతరమైన యాప్ పద్ధతిలో కొనుగోలు చేయవచ్చుని, యాప్ ఉపయోగించడంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైతే సమీప వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, డీలర్లు సహాయం అందిస్తారని ఆయన తెలిపారు. అదే విధంగా, యూరియా బుక్ చేసుకుని వచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తక్షణం అందించాలని డీలర్లకు సూచించారు.

## ప్రజాకవి అందెశ్రీ కవితా సంకలనంలో కాటారం వాసి

**గోరోజు సదానందంకు దక్కిన అరుదైన గౌరవం**

కాటారం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



ప్రజాకవి, పద్మశ్రీ అందెశ్రీ సాహితీ ప్రస్థానాన్ని గౌరవిస్తూ రూపొందించిన ప్రత్యేక కవితా సంకలన ఆవిష్కరణ కార్యక్రమం హైదరాబాద్‌లోని త్యాగరాయ గానసభ, గండవరపు హనుమంత రావు కళావేదికపై అత్యంత వైభవంగా జరిగింది. భవాని సాహిత్య వేదిక అధ్యక్షులు వైరాగ్యం ప్రభాకర్ సంపాదకత్వంలో వెలువడిన ఈ పుస్తకంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలానికి చెందిన ప్రముఖ కవి, యోగాచార్యులు గోరోజు సదానందం బాపూజీ రాసిన కవితలు ప్రచురితమయ్యాయి.సాహితీ దిగ్గజాల సమక్షంలో పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖనేటి నిజంభి పత్రికా సంపాదకులు బైసా దేవదాసు, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ నాళేశ్వరం శంకరం విచ్చేశారు. అలాగే ప్రముఖ కవి, కాలమిస్ట్ పాణ్యం దత్త శర్మ, సినీ టీవీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్ తదితర సాహితీవేత్తలు పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. ఈ సంకలనంలోని కవితలు అద్భుతంగా ఉన్నాయని, ప్రజలను చైతన్యపరిచే సాహిత్యం నేటి సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. అందెశ్రీ జీవిత విశేషాలను, ఆయన సాహితీ సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.సదానందం కవితలకు ప్రశంసలు...కాటారంకు చెందిన మోటివేషనల్ స్పీకర్ గోరోజు సదానందం పంపిన కవితా శీర్షికలు ఈ సంకలనంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆయన కవితల పట్ల స్పందించిన అతిథులు.. సామాజిక స్పృహతో కూడిన ఇలాంటి రచనలు మరిన్ని రావాలని, ఇవి భావి తరాల కవులకు ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు. అనంతరం సదానందంను వేదికపై ప్రశంసా పత్రం, మెమెంటోతో ఘనంగా సత్కరించారు.తన కవితలను ప్రతిష్ఠాత్మకమైన అందెశ్రీ సంకలనంలో ప్రచురించినందుకు మరియు తనను సత్కరించినందుకు నిర్వాహకులకు సదానందం బాపూజీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కవులు, కళాకారులు మరియు సాహిత్య అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారిమరియన్న**

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:

పండ్ల తోటలకు ప్రభుత్వం అందించే రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి జీనుగు మరియన్న అన్నారు. సోమవారం జిల్లాలో పండ్లతోటలను సాగుచేస్తున్న రైతులను కలిసి అధిక దిగుబడులు, నాణ్యమైన ఉత్పత్తి కొరకు మేలైన యాజమాన్య పద్ధతులైన నూతన రకాల సాగు, అధిక సాంద్రత, మొక్కలు నాటుట, కత్తిరింపులు, పునరుద్ధరణ, మల్చింగ్, ఎత్తుమడులు, బిందు సేద్య పద్ధతులు, ఫర్టిగేషన్, వేపనూనె వాడకం, సేంద్రియ పద్ధతులు, పండ్లకోత, ప్యాకింగ్, ప్లాస్టిక్ బుట్టల వాడకం పాటించాలన్నారు. ఇటీవల కాలంలో నూతన పంటలైన డ్రాగన్ ఫ్రూట్, అవకాడో, అనాస, లిచ్చి, రాంబూటన్, స్ట్రాబెర్రీ తదితర పంటలను సాగుచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులను వెంటనే మూసివేయాలి

**ఆత్మకూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 9**

గల్లి గల్లి కి విచ్చలవిడిగా బెల్టు షాపుల్లో అధిక ధరలకు అమ్ముతూ చేస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని వెంటనే మూసివేయాలని గ్రామసభలో గ్రామస్తులు డిమాండ్ చేశారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచి పర్వతగిరి మహేశ్వరి రాజు అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో నిర్వహిస్తుండగా గ్రామస్తులు,మహిళలు బెల్ట్ షాపుల్లో విచ్చలవిడిగా మద్యం అధిక ధరలకు అమ్ముతున్న కూడా అధికారులు మామూళ్ల మత్తులో ఉండి పట్టించుకోవడంలేదని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. వెంటనే గ్రామస్తులు అందరూ బెల్ట్ షాపులను ముగించాలని ఏకగ్రీవ తీర్మానం చేయాలని పట్టుబట్టారు. పంచాయతీ కార్యదర్శి శ్వేత జోక్యం చేసుకొని బెల్ట్ షాపులు మూయించే విధంగా ఏకగ్రీవ తీర్మానం చేసి అధికారుల దృష్టికి తీసుకుపోతామని హామీ ఇవ్వడంతో శాంతించారు. కెనరా బ్యాంకులో ముద్ర రుణాలు ఇవ్వడం లేదని ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ బ్యాంక్ అధికారులను ప్రశ్నించారు. గ్రామస్తుల కోరిక మేరకు మేనేజర్ దృష్టికి తీసుకుపోయి ఎలాంటి షూరిటీ లేకుండా ముద్ర రుణాలు ఇచ్చే విధంగా చూస్తామన్నారు. అలాగే గృహ రుణాలు కూడా తక్కువ వడ్డీకే అందజేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు మాట్లాడుతూ స్వయం ఉపాధి కోసం నిరుపేదలందరికీ ముద్ర రుణాలు వచ్చే విధంగా బ్యాంక్ అధికారులతో మాట్లాడి ఇప్పించే విధంగా చూస్తానని భరోసా ఇచ్చారు.

## 12 న దేశవ్యాప్త సమ్మె లో పాల్గొనండి

**ఫిబ్రవరి 09, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:కార్మిక హక్కులను హరిస్తూ 44 లేబర్ కోడ్ లను నాలుగు కోడ్ లుగా చట్టం చేసి 2026 ఏప్రిల్ ఒకటో తేదీ నుండి అమలు చేసి యావత్ భారతదేశం కార్మిక వర్గానికి ఉడితాడు బిగించనున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను తప్పి కొట్టడానికి ఫిబ్రవరి 12 జరిగే దేశ వ్యాప్త సమ్మెలో తెలంగాణ రాష్ట్ర యావత్ కార్మిక ఉద్యోగ వర్గాలు సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని ఆల్ ఇండియా సెంటర్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ (ఏఐసిటియు) రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం ఎస్ రావు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. 1886 లో ప్రపంచవ్యాప్తంగా అమెరికాలోని జార్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా అమెరికా కార్మిక వర్గం తమ హక్కుల సాధనకు జార్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసి వేలాదిమంది కార్మికులు రక్తతర్పణం చేసి ఎనిమిది గంటల పని విధానం సాధించుకున్నాము. ఆ తదనంతరం దేశవ్యాప్తంగా కార్మిక రంగాలలో 8 గంటల పని విధానం అమలవుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను కూల ద్రోసి రాజ్యాంగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మికుల మెడపై కత్తి పెట్టిన కేంద్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరిని తెలంగాణ ప్రజానీకం, కార్మికవర్గం, ఉద్యోగ, సంఘాలు ఖండించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లు అమలులైతే ఉద్యోగుల, కార్మికుల యావత్ హక్కులు హరించడమే కాకుండా వెట్టి చాకిరీ చేయడం, ఎనిమిది గంటల నుండి 12 గంటలు విధులు నిర్వహించడం, సంఘాలు పెట్టుకొనే హక్కు లేకపోవడం, యాజమాన్యాన్ని ప్రశ్నించే హక్కులు కోల్పోవడమే, కాకుండా బానిస సామ్రాజ్యం మొదలై బాంచన్ దొర అనే కాడికి తీసుకు వస్తున్న ప్రభుత్వ విధానాలను త్రిప్పి కొట్టడాని కి రాష్ట్ర ప్రజానీకం, కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని, ఫిబ్రవరి 12 జరిగే సమ్మెలో అన్ని రంగాల కార్మికుల పాల్గొనాలని ప్రధానంగా ఆర్టిసి, విద్యుత్తు, ఎల్ఐసి , ఇండస్ట్రియల్ రంగాలు, ఆటో వర్కర్స్ యూనియన్, అసంఘటిత రంగాల కార్మికులు, టెలికాం, బిఎస్ఎన్ఎల్ కార్మికులు, అందరూ ఫిబ్రవరి 12 జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ఎం ఎస్ రావు పిలుపునిచ్చారు.

## బ్రవరి 24న "ఛలో సెక్రటేరియట్" టిజిఎస్ ఆర్టీసి జెఎసి పిలుపు

**ఫిబ్రవరి 09, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

సోమవారం ఎంప్లాయిస్ యూనియన్ కేంద్ర కార్యాలయంలో జెఎసి అత్యవసర సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సమావేశానికి జెఎసి ఛైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ ఛైర్మన్ ఎం.థామస్ రెడ్డి, కన్వీనర్ ఎండి.మోలానా, కోకన్వీనర్లు కత్తుల యాదయ్య, సుద్దాల సురేష్, బి.యాదగిరి హాజరై ప్రసంగిస్తూ ఆర్టీసి కార్మికులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని సుమారు రెండున్నర సంవత్సరాల నుండి జెఎసి ఆధ్వర్యంలో పలు ఉద్యమాల ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి మరియు మంత్రుల దృష్టికి, యాజమాన్యం దృష్టికి తీసుకు వెళ్ళినప్పటికీ హామీల అమలుకు నోచుకోలేదని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ప్రధానంగా ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని, యూనియన్లపై ఆంక్షలను ఎత్తివేస్తామని, 2021 వేతన సవరణ అమలు చేస్తామని, ఆర్టీసిని విస్తరిస్తామని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి ఏ ఒక్కటీ అమలు చేయకుండా వాటిని ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు... ఆర్టీసి కార్మికులపై ఈ ప్రభుత్వం మహాలక్ష్మి ౹ పథకం పెట్టి విపరీతమైన పనిభారాలు మోపిందని, రోజుకు 16 గంటలు



బలవంతంగా డ్యూటీలు చేయిస్తూ కార్మికుల నడ్డి విరుస్తున్నారని, ఇంకా ఎంతకాలం ఈ బాధలు, కష్టాలు కార్మికులు అనుభవించాలని ప్రభుత్వాన్ని వారు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కార్మికులలో రోజు రోజుకూ అసంతృప్తి, వ్యతిరేకత తీవ్రరూపం దాలుస్తున్నాయని, అందులో భాగంగా ఈరోజు జెఎసి నాయకత్వం ఫిబ్రవరి 24న "ఛలో సెక్రటేరియట్" కార్యక్రమానికి పిలుపునిస్తున్నామని తెలిపారు. కావున కార్మికవర్గం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోల నుండి పెద్దయెత్తున తరలివచ్చి "ఛలో సెక్రటేరియట్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.
ఈ సమావేశంలో సి.ఎన్.కృష్ణఎన్.ఎం.యు, జె.రాఘవులుఈయు, ఎన్.బాల్ రెడ్డిఈయు, ఎన్.బుద్ధ విశాల్బికెయు, ఎం.ఎ.మజీద్–ఈయు, డి.రాంచందర్బిడబ్ల్యుయు, పాపయ్యగౌడ్, ము త్యాలు, రమేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్లలో కాంగ్రెస్ దుకాణం బంద్



**( పరకాల ప్రభాత వార్త )**

రెండేండ్లలో కాంగ్రెస్ దుకాణం బంద్ అవుతదని, కేసీఆర్ తిరిగి రాష్ట్రానికి సీఎం అవుతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జోష్యం చెప్పారు.సోమవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలో బస్టాండు కూడలి నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ వద్ద రోడ్ షోలో కేటీఆర్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి తెల్లారి లేస్తే కేసీఆర్ ను తిట్టడమే తప్ప చేసింది ఏమీ లేదన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కొరవడిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల హామీ నెరవేర్చలేకపోయిందని, రేవంత్ రెడ్డిని నమ్మిన ప్రజలను నట్టేట ముంచారని అన్నారు.అన్న వస్త్రం కోసం వస్తే ఉన్న వస్త్రం పోయిన చందంగా మార్పు మార్పు అన్న ప్రజలారా ఈరోజు ఆగమయ్యారా అని కేటీఆర్ ప్రజలను అడిగారు. ఏ హామీని నెరవేర్చని కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో ఓటు ఎందుకు వేయాలని రేవూరి ప్రకాష్ రెడ్డిని ఆడబిడ్డలు నిలదీయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో చెల్లని 2000 నోట్లు ఇస్తారు జాగ్రత్త అన్నారు. కాంగ్రెస్ పార్టీ వాళ్ళు ఇచ్చే డబ్బులు తీసుకొని బిఆర్ఎస్ మున్సిపల్ అభ్యర్థులకు ఓట్లు వేయాలని కేటీఆర్ ప్రజలను కోరారు. పరకాలను ఏం అభివృద్ధి చేశావని రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రజలను ఓట్లు అడగడానికి వెళుతున్నావు అని, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కెసిఆర్ ఆశీస్సులతో నిధులు తీసుకువచ్చి పరకాలలోని ప్రభుత్వ పలు నూతన భవనాల నిర్మాణం, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల సంక్షేమం చేశారని కేటీఆర్ అన్నారు. పరకాల మున్సిపాలిటీలోని 22 వార్డుల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కేటీఆర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.






## మహాశివరాత్రి ఉత్సవాలకు అధికారుల ఆహ్వానం



**ధర్మసాగర్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):**

ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలోని పురాతన శ్రీ ముఖ్యనాథస్వామి దేవాలయంలో ఈ నెల 15,16 తేదీలలో నిర్వహించనున్న మహాశివరాత్రి ఉత్సవాలకు పలువురు అధికారులను ప్రజా ప్రతినిధులను ఆలయ ట్రస్టు పాలక మండలి సభ్యులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ధర్మసాగర్ మండలం ఎంపీడీవో కె అనిల్ కుమార్ తహశీల్దార్ పి సదానందం, సీఐ కె శ్రీధర్ రావు ఎస్ఐ నరసింహ రావు ధర్మసాగర్ మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ మాచర్ల జ్యోతి నారాయణగిరి సర్పంచ్ పుట్ట రేణుకలను ఆలయ ట్రస్టు సభ్యులు కలిసి ఉత్సవాలకు ఆహ్వాన పత్రాలు అందజేశారు.ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆలయ పునర్ వ్యవస్థాపక ఛైర్మన్ శివసాని ప్రవీణ్ కోరగా అందుకు సీఐ శ్రీధర్ రావు సానుకూలంగా స్పందించి తగిన బందోబస్తు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాళ్ళపల్లి కుమారస్వామి పంచాయితీ కార్యదర్శి ఆకారపు సురేష్ కుమార్ ఆలయ పునర్ వ్యవస్థాపక ఛైర్మన్ శివసాని ప్రవీణ్ రవీంద్ర ప్రధాన కార్యదర్శి గుంటిపల్లి సంపత్ కుమార్ కమిటీ సహాయకులు సులుగూరి రాజు చామల మహేందర్ రెడ్డి ఏతిరాజుల మల్లయ్య తాళ్ళపల్లి గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలో రాణిస్తే మంచి భవిష్యత్తు

**ప్రభాతవార్త సుబేదారి:**

క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు అజీజ్ ఖాన్ అన్నారు. సోమవారం హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో సీఎం కప్ 2025 జిల్లాస్థాయి పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అజీజ్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో రాణించే వారికి ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు మంచి పేరు వస్తుందని తెలిపారు. అంతర్జాతీయ చెస్ క్రీడాకారుడు అర్జున్, పారా ఒలంపిక్ లో కాంస్య పతకం సాధించిన దీప్తిదివాంజి మన జిల్లా క్రీడాకారులు కావడం గర్వకారణం అన్నారు. ఈ పోటీల్లో పాల్గొనడం వల్ల క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయవచ్చు అన్నారు. చాలామంది చిన్నారులు సెల్ ఫోనుకు అతుక్కుపోతున్నారని, తల్లిదండ్రులు గమనించి క్రీడల్లో పాల్గొనేలా సూచించారు. ఇందుకు శ్రమించిన హనుమకొండ క్రీడా అధికారి అశోక్ కుమార్ ను అభినందించారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా క్రీడాకారుడని ఈ క్రమంలోనే క్రీడలకు అధిక బడ్జెట్ కేటాయించారని తెలిపారు. రాష్ట్రంలోనే హనుమకొండను క్రీడా హబ్ గా చేసేందుకు అందరి సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు. క్రీడల్లో రాణించి జిల్లాకు రాష్ట్రానికి పేరు తీసుకురావాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడలపై ఆసక్తి చూపేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రతి క్రీడాకారుడు గ్రౌండ్ బాట పట్టాలని సీఎం రేవంత్ రెడ్డి క్రీడా బడ్జెట్ ఎన్నడూ లేని విధంగా రు.425 కోట్లు కేటాయించారని తెలిపారు. పోటీల్లో పెద్ద ఎత్తున క్రీడాకారులు పాల్గొనడాని కృషి చేసిన డి వై ఎస్ ఓ అశోక్ కుమార్ ను అభినందించారు. ఎన్నడూ లేని విధంగా ఇంత పెద్ద ఎత్తున క్రీడాకారులు పాల్గొనడం అభినందనీయమన్నారు. హనుమకొండలో అన్ని వసతులతో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేస్తున్నామని, మంచి కోచ్ లు ఉన్నారని వాటిని క్రీడాకారుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జిల్లా యువజన, క్రీడాభివృద్ధి అధికారి గుగులోతు అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ పోటీలకు అద్భుత స్పందన వచ్చిందని తెలిపారు. మొదటిరోజు 13 క్రీడాంశంలో దాదాపు 2500 మంది క్రీడాకారులు పాల్గొన్నారని చెప్పారు. రెండు రోజులపాటు ఈ పోటీలు జరుగుతాయి అన్నారు. 30 క్రీడాంశంలో పోటీలు నిర్వహిస్తున్నామని, 15 క్రీడల్లో డైరెక్ట్ సెలక్షన్ నిర్వహిస్తున్న చెప్పారు.

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్ సందర్శించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్. సోమవారం రాత్రి సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి, తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని సూచించారు.స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాళ్ళను సైతం పరిశీలించిన కలెక్టర్, సీ.సీ టీవీలు ఏర్పాటు చేయాలని, ఒక్క సెకను కూడా విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగానే అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, సకాలంలో ఓట్ల లెక్కింపు పూర్తి



చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు ర్యాంపులు, వీల్ చైర్లు అందుబాటులో ఉండాలన్నారు. బీ.ఎల్.ఓలు ప్రతి ఇంటికి వెళ్లి ఓటరు సమాచార వివరాలతో కూడిన స్లిప్పులను వంద శాతం పంపిణీ చేసేలా పర్యవేక్షణ చేయాలన్నారు. సదుపాయాల కల్పన విషయమై అధికారులకు పలు సూచనలు చేశారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు అందుబాటులో ఉండాలని, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని అన్నారు. అనవసర తప్పిదాలకు తావిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎంతో అప్రమత్తతో ఎన్నికల విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మున్సిపల్ కమిషనర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ సిబ్బంది మూడో ర్యాండమైజేషన్ పూర్తి.

**ములుగు ప్రభాత వార్త,**



మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బంది మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియను సోమవారం కలెక్టర్ చాంబర్‌లో నిర్వహించారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్‌రావు, జనరల్ అబ్జర్వర్ ఈ.



గంగాధర్ సమక్షంలో ఈ ప్రక్రియ జరిగింది.రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ ర్యాండమైజేషన్ నిర్వహించగా, అధికారులు దానిని నిశితంగా పరిశీలించారు. ములుగు మున్సిపల్ ఎన్నికలకు గాను 20 మంది ప్రిసైడింగ్ అధికారులు, 20 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, 60 మంది ఇతర పోలింగ్ అధికారులను కేటాయించారు. అదనంగా 6 మంది సూక్ష్మ పరిశీలకులను కూడా ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేశారు. అలాగే 20 శాతం రిజర్వు సిబ్బందిని సిద్ధంగా ఉంచారు.పోలింగ్‌ను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు స్థానికేతర సిబ్బందినే విధులకు ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్, ఈడీఎం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కెవైసి తోనే సురక్షితమైన బ్యాంకింగ్

**జి.జయప్రకాష్,లీడ్ బ్యాంకు జిల్లా అధికారి.**



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి పిలుపుమేరకు కెవైసి తో సురక్షితమైన బ్యాంకింగ్ కి సంబంధించి అవగాహన పెంచేందుకు ఆర్థిక అక్షరాస్యత వారం గా నిర్వహిస్తోంది ఈనెల 9వ తేదీ నుండి 13వ తేదీ వరకు ములుగు జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని లీడ్ బ్యాంకు జిల్లా అధికారి జి.జయప్రకాష్ తెలిపారు.డిజిటల్ టెక్నాలజీ రోజు రోజుకి కొత్త పుంతలు తొక్కుతున్న తరుణంలో సైబర్ నేరగాళ్లు కూడా వివిధ రకాలుగా డిజిటల్ టెక్నాలజీ ద్వారా ప్రజలను మోసం చేస్తూన్నారు. ఈ సైబర్ నేరాలపై దృష్టి పెట్టి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని జయప్రకాష్ తెలిపారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ మహేందర్ జి, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ సంపత్ రావు, ఆర్డీవో వెంకటేష్, ఏవో రాజ్ కుమార్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అనుమతి ఇచ్చిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ కి లీడ్ బ్యాంక్ మేనేజర్ జి. జయప్రకాష్ ధన్యవాదములు తెలిపారు.

# సైబర్ నేరగాళ్ల వేధింపులకి వ్యక్తి ఆత్మహత్య.

**వెంకటాపురం ప్రభాత వార్త,**

వెంకటాపురం మండలం, తిప్పాపురం గ్రామానికి చెందిన కొమరం రామారావు అనే గిరిజనుడు సైబర్ నేరగాళ్ల బెదిరింపులు భరించలేక ప్రాణాలు తీసుకున్న విషాద ఘటన తిప్పాపురం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం తిప్పాపురం గ్రామానికి చెందిన రామారావు అనే వ్యక్తి మొబైల్ ఫోన్‌ను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేసి, పలురకాలుగా



బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని మూడు రోజుల క్రితమే స్థానిక పోలీసుల దృష్టికి తీసుకెళ్లినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. అయినప్పటికీ వేధింపులు ఆగలేదని వారు వాపోతున్నారు. ఇక కుటుంబ సభ్యులను కూడా ఇబ్బందులకు గురిచేస్తామని నేరగాళ్లు హెచ్చరించడంతో తీవ్ర మనస్తాపానికి గురైన కొమరం రామారావు శనివారం రాత్రి పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు ఆయనను వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి రిఫర్ చేశారు.అక్కడ చికిత్స పొందుతూ రామారావు ఆదివారం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.

# ములుగు వార్త

# ములుగులో 144 సెక్షన్ అమలు

**ఫిబ్రవరి 9 సాయంత్రం 5 నుంచి 12 వ తేదీ సాయంత్రం 5 వరకు ఆంక్షలు.**

**గుంపులు, ర్యాలీలు, సభలకు నిషేధం.**

**జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** ములుగు మున్సిపాలిటీలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలు-2026 సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ కోసం సెక్షన్ 144, భారతీయ నాగరిక భద్రతా సంహిత-2023లోని సెక్షన్ 163ను అమలు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్. ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఫిబ్రవరి 11న పోలింగ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో పోలింగ్‌కు ముందు చివరి 48 గంటలు, పోలింగ్ అనంతరం 24 గంటలు అత్యంత సున్నితమైనవిగా పరిగణించబడతాయని చెప్పారు. ప్రజా శాంతి భద్రతల దృష్ట్యా ఈ ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. ఫిబ్రవరి 9 సోమవారం సాయంత్రం 5 గంటల నుంచి ఫిబ్రవరి 12 గురువారం సాయంత్రం 5 గంటల వరకు మొత్తం 72 గంటలు మున్సిపాలిటీ పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. ఈ సమయంలో ఎవరూ గుంపులుగా చేరడం, ర్యాలీలు, ఊరేగింపులు, ప్రజా సమావేశాలు నిర్వహించడం నిషేధమని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా ప్రజలందరూ సహకరించి చట్ట నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్ కోరారు.

# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 11న స్థానిక సెలవు.

**100 శాతం పోలింగ్ లక్ష్యమన్న కలెక్టర్ దివాకర్ టి.ఎస్.**

**ములుగు ప్రభాత వార్త,** ములుగు మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 11న జరిగే పోలింగ్ రోజున స్థానిక సెలవు ప్రకటిస్తూ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర్ టి.ఎస్. ఉత్తర్వులు జారీ చేశారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనల మేరకు కలెక్టర్‌కు కల్పించిన అధికారాల ప్రకారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల ఉద్యోగులకు సాధారణ సెలవు ఉంటుందని తెలిపారు. ఎన్నికల ప్రాంతంలోని షాపులు, సంస్థలు, ఫ్యాక్టరీల్లో పనిచేసే ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని ఆదేశించారు. ప్రైవేట్ సంస్థల్లో పనిచేసే కార్మికులకు కూడా ఇదే వర్తిస్తుందని స్పష్టం చేశారు.ఎన్నికల నిర్వహణకు వినియోగించే ప్రభుత్వ, విద్యాసంస్థల భవనాలకు ఈ నెల 10న పోలింగ్‌కు ముందు రోజు, 11న పోలింగ్ రోజు, 13న ఓట్ల లెక్కింపు రోజున సెలవు ఉంటుందని పేర్కొన్నారు. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఓటర్లు తప్పనిసరిగా తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ కోరారు.

# ఐదవ రోజు కొనసాగిన మేడారం హుండీల లెక్కింపు.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**

సమ్మక్క-సారలమ్మ జాతరలో భక్తులు కానుకలు వేసిన హుండీల లెక్కింపు ప్రక్రియ సోమవారం సాయంత్రం 6 గంటల వరకు ప్రశాంతంగా కొనసాగింది. ఎండోమెంట్స్ శాఖ సిబ్బంది, సేవా సమితి సభ్యుల సమక్షంలో టిటిడి కళ్యాణ మండపం, హనుమకొండలో లెక్కింపు జరుగుతోంది. సోమవారం 163 హుండీల లెక్కింపు ద్వారా వచ్చిన ఆదాయం రూపాయలు 1,12,63,000. సోమవారం వరకి మొత్తం తెరిచిన 788 హుండీల ద్వారా వచ్చిన ఆదాయం మొత్తం రూ.11,83,85,116.లెక్కింపు ప్రక్రియ ఇంకా కొనసాగుతోందని ఎగ్జిక్యూటివ్ అధికారి తెలిపారు.

# ములుగు మున్సిపాలిటీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థుల గెలుపే లక్ష్యం

### బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్

**ములుగు ప్రభాత వార్త:** ములుగు మున్సిపాలిటీ పరిధిలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికలు బీసీ వర్గాల రాజకీయ భవిష్యత్తును నిర్ణయించే కీలక ఘట్టమని బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్ స్పష్టం చేశారు. మున్సిపాలిటీ పాలనలో బీసీ వర్గాలకు తగిన ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల పట్టణ అభివృద్ధి పూర్తిస్థాయిలో జరగడం లేదని, పట్టణాన్ని ముందుకు నడిపించే ప్రధాన శ్రామిక వర్గాలు బీసీలేనని, అయినప్పటికీ నిర్ణయాధికార స్థానాల్లో వారికి స్థానం దక్కడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశ జనాభాలో మెజారిటీగా ఉన్న బీసీ వర్గాలను ఇప్పటి వరకు రాజకీయ పార్టీలు కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించు కున్నాయని విమర్శించారు. ఎన్నికల సమయం వచ్చేసరికి హామీలు ఇస్తూ, ఎన్నికలు పూర్తయ్యాక బీసీ సమస్యలను పక్కన పెట్టడం అన్యాయమని అన్నారు. ఈ నేపథ్యంలో మున్సిపాలిటీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపించడమే ప్రధాన లక్ష్యంగా బీసీ జేఏసీ ములుగు మున్సిపాలిటీ పరిధిలో విస్తృత ప్రజా చైతన్య కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. ప్రతి



వార్డు స్థాయిలో బీసీ వర్గాలు ఐక్యంగా ఓటు హక్కును వినియోగించి, బీసీ హక్కులు, బీసీ రిజర్వేషన్లు, బీసీ సంక్షేమం కోసం పోరాడే అభ్యర్థులకే మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపు నిచ్చారు. బీసీలకు రాజకీయ అధికారం లభించినప్పుడే పట్టణంలో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, అప్పుడే సామాజిక న్యాయం అమలవుతుందని శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ములుగు మున్సిపాలిటీ ఎన్నికలు బీసీల రాజకీయ శక్తిని చాటే వేదికగా మారాలని ఆకాంక్షించారు. బీసీ హక్కులను నిర్లక్ష్యం చేసే పార్టీలకు ఈ ఎన్నికలే గట్టి హెచ్చరికగా నిలవాలని, బీసీల సత్తా ఏంటో బ్యాలెట్ ద్వారానే చూపించాలని స్పష్టం చేశారు.

---

# ఇసుక కాంట్రాక్టర్‌ల మొరం దందా

### అనుమతులు లేకున్నా అక్రమ తవ్వకాలు.
### తోలకానికీ అనుమతులు ఇవ్వలేదన్న తహసీల్దార్ రవీందర్.





**మంగపేట ఫిబ్రవరి9, ప్రభాత వార్త.** మంగపేట మండలంలో ఇసుక కాంట్రాక్టర్లు ఇష్టా రాజ్యంగా వ్యవహారిస్తున్నారు. వారి అక్రమాలకు అవధులు లేవు. గోదావరి నుండి ఇసుక తోలుకోవడానికి గోదావరిలో దారులు వేసు కోవడానికి ఎటువంటి అనుమతులు లేకుండానే పగలు రాత్రి తేడా లేకుండా జేసీబీ ల సహాయంతో తిప్పర్లతో పెద్దఎత్తున తరలిస్తున్నారు. మండలంలో ఇసుక కాంట్రాక్టర్ లు వారి ఇష్టాను సారంగా వ్యాహ రిస్తున్నారు. ఏది చేసిన తమకు ఎదురు ఉండదని మాకు అందరి అండ దండలు ఉన్నాయని ఎవరైనా ఎదురువస్తే వారికి వెంటనే పైనుండి ఫోన్లు వస్తాయి. దీనితో అధికారులు భయపడుతున్నారు. ఇసుక దందా చేసే వారికి ఎదురు లేకుండా పోతుంది. దీనితో వారి ఆగడాలకు హద్దు పద్దు లేకుండా పోయింది. ఓవర్ లోడ్ లు, జీరో, బకెట్ దందాలు యాథేచ్ఛగా నడుస్తు న్నాయి. నిత్యం ఇసుక లారీల అతి వేగానికి రోడ్డు ప్రమాదాల్లో అనేక మంది చనిపోతున్నారు. అయినా వారు పట్టించుకోరు. మంగపేట మండలంలోని రమనక్కపేట గ్రామ శివారులో రెవెన్యూ భూముల్లో( గుట్ట) నుండి గోదావరి నది లోకి ఇసుక క్వారీ నిర్వాహకులు రైజింగ్ కాంట్రాక్టర్లు అక్రమంగా ఎర్ర మొరం, మట్టిని యథేచ్ఛగా తవ్వకాలు జరుగు తున్నాయని అక్కడి గ్రామస్తులు తెలుపుతున్నారు. మంగపేట రెవిన్యూ అధికారులు పట్టించు కోవడం లేదని అధికారులకు ముడుపులు ముట్టాయని ఆరోపణలు వినిపిస్తు న్నాయి. కొందరు ఇసుక క్వారీ నిర్వాహకులు సంబంధిత అధికారుల అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అయితే అలాంటి అనుమతి ఏమి లేకుండానే కాంట్రాక్టర్లు జేసిబి లతో అర్ధరాత్రి నుంచి తవ్వకాలు జరిపి లారీల తో ఎర్రమట్టి ని ఇష్టారాజ్యంగా తరలిస్తుండగా అధికార యంత్రాంగం సైతం వారికి వత్తాసు పలుకుతూ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తమ వు తున్నాయి. ప్రస్తుతానికి మంగపేట మండలంలో జోరుగా ఇసుక క్వారీలు నడుస్తున్నాయి. రాజుపేట, కత్తిగూడెం, గోదావరి నది ఇసుక క్వారీలు నడపడానికి అక్రమంగా మొరం తోలుతున్నారు. దీనితో ఈ విషయాన్ని తహసీల్దార్ తోట రవీందర్ ని వార్త పత్రిక వివరణ అడగ్గా మొరం తొలడానికి వారికి ఎటువంటి అనుమతులు ఇవ్వలేదు. వారికి అనుమతులు ఇవ్వదానికి నాకు ఎటువంటి అధికారాలు లేవు అందుకే వాళ్ళకి నేను అనుమతులు ఇవ్వలేదు. గతంలో వారు బాటల కోసం అక్కడ మొరం డంపింగ్ చేసుకున్నారని వారు తెలిపారని. అయితే ఫీల్డ్ కి వెళ్లి అక్కడ పరిశీ లించడం జరిగిందని. అక్కడ 3నుండి 4టిప్పర్లు తీసినట్లు ఉందని వారిని పిలిచి ఎక్కడ మొరం గాని, మట్టి గాని తీయవద్దని వారిని హెచ్చరించినట్లు రవీందర్ తెలిపారు. తెలియకుండా మట్టి తరలిస్తే చర్యలు తీసుకుంటామని అయన హెచ్చరించారు.

---

# బీఆర్‌ఎస్‌కు మద్దతివ్వండి

### ములుగును అభివృద్ధి చేసింది కేసీఆరే.
### కాంగ్రెస్ వైఫల్యాలకు ఓటుతో సమాధానం ఇవ్వాలి.
### పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు.

**ములుగు ప్రభాత వార్త:** ములుగు మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికలకు రేపు ఒక్కరోజు మాత్రమే మిగిలి ఉన్నందున కార్యకర్తలు మరింత ఉత్సాహంగా పనిచేయాలని సూచించారు. ములుగు జిల్లాను ఏర్పాటు చేసి ప్రత్యేక గుర్తింపు తెచ్చింది మాజీ సీఎం కేసీఆర్ మాత్రమేనని, సమ్మక్కసారలమ్మ జాతరకు అంతర్జాతీయ స్థాయిలో ప్రాధాన్యం రావడంలో కేసీఆర్ ప్రభుత్వ కృషి ఉందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పట్టణంలో పారిశుధ్యం, తాగునీరు, గృహ సమస్యలు తీవ్రంగా పెరిగాయని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ఐదు వేల ఇండ్ల పట్టాలు ఇచ్చామని, రైతు బంధు, రైతు భీమా పథకాలు, కళ్యాణ లక్ష్మీ సమర్థంవంతంగా అమలయ్యాయని గుర్తుచేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చలేక ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. ములుగు జిల్లాను రద్దు చేసే కుట్ర జరుగుతోందని, దీనిపై మంత్రి సీతక్క స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ఎన్నిక సామాన్య ప్రజలు, కాంగ్రెస్ నాయకుల మధ్య పోరాటమని, ములుగు మున్సిపాలిటీలో బీఆర్ఎస్ జెండా ఎగరేలా ఓటర్లు సహకరించాలని లక్ష్మణ్ బాబు కోరారు.



---

ఏటూర్‌నాగారం వార్త

# ములుగు జిల్లాలో ఈనెల 11న సెలవు
## కలెక్టర్ టి.ఎస్ దివాకర్‌న

**ములుగు ప్రభాతవార్త:**



ములుగు మున్సిపాలిటీ ఎన్నికల సందర్బంగా ఈ నెల 11న జరిగే పోలింగ్ రోజున స్థానిక సెలవు ప్రకటిస్తూ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.ఎస్. దివాకర సోమవారం రోజు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు కల్పించారు. ఎన్నికల కోసం వినియోగించే ప్రభుత్వ, విద్యా సంస్థల భవనాలకు 10, 11, 13 తేదీల్లో సెలవులు ప్రకటించారు. ఓటర్లు తప్పకుండా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

# బి.ఆర్. ఎస్ లో చేరిన సీనియర్ జర్నలిస్ట్ బేతి సతీష్ యాదవ్

**వెంకటాపూర్ రామప్ప ప్రభాతవార్త:**



గత 15 సంవత్సరాలుగా వివిధ పత్రికలలో జర్నలిస్టుగా పనిచేస్తూ గుర్తింపు తెచ్చుకున్న సీనియర్ జర్నలిస్టు బేతి సతీష్ యాదవ్ బీ.ఆర్.ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. మండలంలోని ఎల్లారెడ్డి పల్లె గ్రామానికి చెందిన సతీష్ బి. ఆర్. ఎస్ పార్టీ వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పార్టీ లో చేరారు. ఈ మేరకు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, బి.ఆర్.ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు లు సతీష్ కి కండువా కప్పి బి. ఆర్. ఎస్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, బి. ఆర్. ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ రాబోయే రోజులు బీఆర్ఎస్ పార్టీయేనని అన్నారు. మేధావులు, వక్తలు బి.ఆర్.ఎస్ పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని అన్నారు. గత 15 సంవత్సరాలుగా మీడియా లో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి పనిచేసిన సతీష్ పార్టీలో చేరడం అభినందనీయమని కొనియాడారు. బి. ఆర్.ఎస్ పార్టీ బలోపేతానికి సతీష్ కృషి చేయాలని వారు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. జిల్లాలో మంచి గుర్తింపు ఉన్న సతీష్ తమ పార్టీలో చేరడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ములుగు జిల్లా కోసం జర్నలిస్ట్ లతో కలసి బ్రాహ్మణపల్లి చెక్ పోస్ట్ నుంచి ములుగు వరకు పాదయాత్ర నిర్వహించిన సతీష్ కి తమ పార్టీ లో తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అనంతరం వారు సతీష్ సమావేశమై పార్టీ బలోపేతం కోసం భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు మల్క రమేష్, పోరిక గోవింద్ నాయక్, సకినాల భవాని, భూక్య జంపన్న, ములుగు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సానికొమ్ము రమేష్ రెడ్డి, వేముల బిక్షపతి, ములుగు పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్, నర్సాపూర్ సర్పంచ్ గై రుద్రమదేవి, సీనియర్ నాయకులు బిక్షపతి, లింగాల రమణారెడ్డి, పోశాల వీరమల్లు, చింతి రెడ్డి ప్రసాద్ రెడ్డి, చింతి రెడ్డి అనోజ్ రెడ్డి, చింతి రెడ్డి రవీందర్ రెడ్డి, వీరబోయిన సాంబయ్య యాదవ్, సోమిరెడ్డి రవి, బోయిని చిన్న రవి, మెరుగు సతీష్, భాష వేణి అశోక్ యాదవ్, బోయిన సాదయ్య, కొలనుపాక రవీందర్, గువ్వ వీరస్వామి, భాషవేన జ్ఞానేందర్ యాదవ్, చింతం ప్రకాష్, చల్లగుండ రాజు, కార్పోతుల సత్యం, మూల రత్నాకర్, జనగాం రవీందర్, పోరిక హర్జి నాయక్, ఆషాడపు దేవేందర్, ఎండి అలీ మియా, విజేందర్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.




# సేవకునిగా పనిచేస్తా......ఆదరించండి

**భూపాలపల్లి, ఫిబ్రవరి09, ప్రభాతవార్త**

నాయకునిగా కాకుండా సేవకునిగా పనిచేస్తానని, ఆదరించి గెలిపించాలని 28వ వార్డులో స్వతంత్ర్య అభ్యర్థిగా పోటి చేస్తున్న గడిపే చక్రపాణి ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 28వ వార్డు మిలినియం క్వార్టర్స్ కాగా అందులో సింగరేణి కార్మిక కుటుంబాలు నివసిస్తుండగా కేటికే 1వ గని మైనింగ్ సర్ధార్‌గా పనిచేస్తున్న గడిపే చక్రపాణి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నారు. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 28వ వార్డులో స్వతంత్ర్య అభ్యర్థిగా బరిలో నిలిచిన గడిపే చక్రపాణికి రోజు రోజుకు వార్డు పరిధిలో ఆదరణ పెరుగుతున్నది. కార్మిక కాలనీ అయిన 28వ వార్డులో సింగరేణి కార్మికులను కౌన్సిలర్‌గా గెలిపించుకుంటామని, కార్మికేతరులకు ఎటువంటి అవకాశం కల్పించమని నినాదాలు చేస్తూ కాంగ్రేస్ టికెట్ ఆశించి భంగపడిన గడిపే చక్రపాణికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఐఎన్‌టియుసి మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్‌గా, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ బ్రాంచీ వైస్ ప్రసిడెంట్‌గా, కాలనీ వాసులకు సుపరిచితుడైన గడిపే చక్రపాణికి 28వ వార్డులో పూర్తి మద్దతు ప్రకటించారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి గడిపే చక్రపాణి గెలిపించి భూపాలపల్లి మున్సిపాలిటికి పంపాలని కాలనీ వాసులు స్వతహాగా ప్రచారం నిర్వహిస్తున్నారు. అంతే కాకుండా ఐఎన్‌టియుసి, మైనింగ్ స్టాఫ్, ఇతర గనులకు చెందిన కార్మికులు, కార్మిక సంఘ నాయకులు, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్, దళిత సంఘాల నాయకులు, ఎంఆర్‌పిఎస్ సైతం మద్దతు పలికి ప్రచారంలో నిలిచారు. దీంతో 28వ వార్డులో స్వతంత్ర్య అభ్యర్థిగా నిలిచిన చక్రపాణి విజయం తధ్యమని కాలనీ వాసులు భావిస్తున్నారు.






# 18వ వార్డులో కారుకు బ్రహ్మరధం

**భూపాలపల్లి, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త**

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 18వ వార్డులో బిఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న గ్యాదంగి తిరుపతి కారు గుర్తుకు ఓటర్లు బ్రహ్మరధం పడుతున్నారు. ఎన్నికల తేది ప్రకటించిన అనంతరం నుండి వార్డులో మహిళలు, మద్దతుదారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకుల సహకారంతో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తుండగా కాలనీ వాసుల నుండి అపూర్వ మద్దతు లభిస్తున్నది. 18వ వార్డులో గల సమస్యలను కాలనీకి చెందిన పెద్దలు సైతం గ్యాదంగి తిరుపతి పట్ల ఎంతో నమ్మకం ఉంచి ప్రచారంలో పాల్గోంటున్నారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే కాలనీకి అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవుటకు కృషి చేయటం జరుగుతుందని హామీ ఇవ్వటం జరుగుతున్నది. కాలనీకి సేవకునిగా పనిచేయుటకు అవకాశం కల్పించాలని గ్యాదంగి తిరుపతి కోరుచున్నారు. ప్రచారంలో భాగంగా గడప గడపకు తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్యాదంగి తిరుపతి ఓటర్లను ప్రాదేయ పడుతున్నారు. సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబాలు, కాలనీ వాసుల మద్దతు పూర్తిగా ఉండటంతో గెలవటం ఖాయమని పలువురు భావిస్తున్నారు. అదే విధంగా ముస్లీం, మైనార్టీలు, పద్మశాలీ వర్గంకు చెందిన గ్యాదంగి తిరుపతికి ఆ వర్గం సైతం పూర్తిగా మద్దతు పలకటంతో మరింత బలంను ఇచ్చింది.





## ఫిర్యాదు బాక్సుల్లో రెండు ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు

### మద్దులపల్లి సర్పంచ్ ఎల్పుల సరిత..

### మద్దులపల్లి గ్రామంలో ఫిర్యాదు బాక్సుల పరిశీలన

**మహాదేవపూర్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహాదే వపూర్ మండలం మద్దులపల్లి గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఫిర్యాదు బాక్సులను సోమవారం తెరిచి పరిశీలించగా రెండు ఫిర్యాదులు అందినట్లు సర్పంచ్ ఎల్పుల సరిత తెలిపారు. ఫిర్యాదుల వివరాల వాటిలో ఒక ఫిర్యాదులో గ్రామంలో మద్యం అమ్మకాలను నిషేధించాలని, మరొక ఫిర్యాదులో నేతకాని కాలనీలో కరెంటు స్తంభం ఏర్పాటు చేయాలని కోరినట్లు ఆమె వెల్లడించారు. మద్యం అమ్మకాల విషయంలో గ్రామంలోని కిరాణా దుకాణాల యజమానులతో మాట్లాడి మద్యం అమ్మకాలు నిలిపివేయాలని సూచించినట్లు తెలిపారు. మద్యం సేవించడం వల్ల పలువురు అనారోగ్యానికి గురవుతున్నారని, గ్రామంలో మద్యం నిషేధం అవసరమని సూచించామని అన్నారు. అలాగే కరెంటు స్తంభం ఏర్పాటు విషయమై విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు సర్పంచి సరిత తెలిపారు. గ్రామ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ఆమె భరోసా ఇచ్చారు. అనంతరం గ్రామసభ నిర్వహించి, గ్రామంలోని పలు సమస్యలను తెలుసుకున్నట్లు తెలిపారు. అంగన్వాడి భవనం కోసం ప్రత్యేక గ్రామసభ నిర్వహించి తీర్మానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లచ్చిరెడ్డి, వార్డు సభ్యులు సంతోష్, తేజస్విని, శ్రీజ, మనక్క, వెంకటేష్, కార్యదర్శి స్వాతి, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ పై బీఆర్ఎస్ జెండా ఎగిరేయాలి

### బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి..

### బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 09**

, ప్రభాతవార్త:మున్సిపాలిటీ సాధారణ ఎన్నికలలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయగా ఈ మీటింగ్ కు ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ హాజరై వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు ఉద్యమం చేసి సాధించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుది అలాగే పరిపాలన సౌలభ్యం కోసం నూతన జిల్లాలను నూతన మండలాలు నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయడం జరిగింది అందులోని భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాను ఆనాడు మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఏర్పాటు చేశారు కొందరు నాయకులు అసత్య ఆరోపణలు చేస్తూ జిల్లాలను తగ్గిస్తామని అంటున్నారు జయశంకర్ భూపాలపల్లి జిల్లాను తీసేస్తామని అసత్య ఆరోపణలు చేస్తున్నారు అలాంటి వారికి బుద్ధి చెప్పాలంటే భూపాలపల్లి మున్సిపాలిటీ ప్రజలు కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి భూపాలపల్లి మున్సిపాలిటీ పై బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలి స్థానిక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రెండు సంవత్సరాలలో చేసిన అభివృద్ధిని చూపెట్టాలి గతంలో బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి మున్సిపాలిటీలో సెంట్రల్ లైటింగ్ సిస్టం సిసి రోడ్ల నిర్మాణం స్మశాన వాటికల నిర్మాణం సైడ్ డ్రైనేజీలు కోర్టు భవనం మిషన్ భగీరథ నీరును పట్టణ ప్రజలకు అందివ్వడం జరిగింది వారు అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఏ ఒక్క హామీని అమలు చేయలేదు రైతులకు రుణమాఫీ చేయలేదు అలాగే మహిళలకు 2500 ప్రతినెల ఇస్తా అని హామీ ఇచ్చారు ఆ హామీని కూడా అమలు చేయలేదు కల్యాణ లక్షి ్మ ధార మహిళలకు తులం బంగారం ఇస్తా అని పగడ్బాలు పలికారు కానీ ఏ ఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదు. వానకాల సీజన్ స్టార్ట్ అయింది అంటే రైతులకు ఎరువులు యూరియా అందక రైతులు చెప్పులను ఎరువుల దుకాణాల ముందు లైన్ లో పెడుతున్నారు అంటే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పరిపాలనకు నిదర్శనం రైతులు చెప్పులు లైన్లో పెట్టడమే. దీనికి నిదర్శనం గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు ఏనాడూరియా కోసం ఎరువుల కోసం ఇబ్బంది పడలేదు అలాంటి పరిపాలన అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుంది అని వారు అన్నారు రైతులు కష్టాలు పడుతున్నారని ఆలోచించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కోసం రైతుబంధు రైతు బీమా రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు రైతులు పండించిన ధాన్యాన్ని ఐకెపి కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడం జరిగింది అలాగే రైతులకు ఏకారాన పదివేల రూపాయలు రైతుబంధు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అని వారు అన్నారు సింగరేణి కార్మికులకు వారసత్వ ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు ఇప్పటివరకు ఇవ్వలేదు కార్మికులకు పేరు మార్పిడి సమస్యతో అనేక బాధలు పడుతున్నారు అయినా వారి సమస్యలను పట్టించుకోవడం లేదు సింగరేణిలో ఉన్న నిధులను పార్టీ అవసరాల కోసం వాడుకుంటున్న సీఎం మన కాంగ్రెస్ పార్టీ సీఎం కావున వారికి తగిన గుణపాఠం ప్రజలు ఓటు ద్వారా చెప్పాలి అని వారు అన్నారు భూపాలపల్లిలో నిరంతరం బొగ్గు లారీలు ఇసుక లారీలతో అనేకమంది వాహనదారులు యాక్సిడెంట్లు ప్రాణాలు దానితో మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి నాకు చెప్పడంతో వెంటనే ఆ రోజులలో భూపాలపల్లికి బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం సాంక్షన్ జీవో తీసుకురావడం జరిగింది కానీ దానిని ఇప్పుడు గెలిచిన ఎమ్మెల్యే ఇప్పటివరకు భూములు సేకరించి పనులు చేపట్టడం లేదు వారు మున్సిపాలిటీ అభివృద్ధి ఎలా చేస్తారు అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ ఎమ్మెల్సీ బండ ప్రకాష్ వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి నాయకులు గండ్ర గౌతంరెడ్డి టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..






# దళితులము కాబట్టి మాపై చిన్న చూపు

**20 ఏండ్లకు పైగా ఇక్కడే జీవిస్తున్నాము**
**మంచినీరు సరఫరా నిలిపివేయడం తో ఇబ్బందులు**
**కాలనీ ని వెల్లగొట్టే ప్రయత్నం మానుకోవాలి**
**ఎమ్మెల్యే తీరు తో మా బతుకులు ఆగం**
**చెరబండరాజు కాలనీ వాసుల ఆందోళన**

వరంగల్ సిటి ఫిబ్రవరి9 ప్రభాతవార్త



చెరబండరాజు కాలనీ వాసులకు దాదాపు నాలుగు వారాలు గా మంచినీటి సరఫరా బంద చేయడం తో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు.సోమావారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో జరిగే గ్రీవెన్స్ లో చెరబండరాజు కాలనీ కి గత నాలుగు వారాలు గా మంచి నీటి సరఫరా నిలిపివేయడం తో వారు పడుతున్న తమ బాధాలను తెలుపడానికి వచ్చిన కాలనీ వాసులకు నిరాశ ఎదురైంది.మేము దళితులము కాబట్టే మాపై కక్ష య్య పూరితంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.ఇన్ని రోజులుగా తాగునీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కనీసం మా కాలనీ వైపు స్థానిక ఎమ్మెల్యే కాని,సంబంధిత అధికారులు చూడక పోవడం బాధాకరం అన్నారు.గ్రేటర్ కార్యాలయం గ్రీవెన్స్ హాల్ బయట తమ సమస్యల్ని వెలిబుచ్చారు.మేము దళితులము కాబట్టి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కావాలనే ఇదంతా చేస్తున్నాడని అన్నారు.మా కాలనీ ని వెల్లగొట్టే ప్రయత్నం చేస్తున్నారని దాని లో భాగంగా మంచి నీటి సౌకర్యం లేకుండా చేశారని కాలనీ వాసులు తెలిపారు.ఇంత జరుగుతున్న మా కాలనీ వైపు ఎమ్మెల్యే గాని, సంబంధిత అధికారులు చూడక పోవడం అన్యాయం అన్నారు. అలాగే మా కాలనీ తో సంబంధం లేని వారు అధికారుల సమావేశంలో పాల్గొని మా వైపు నుండి తప్పుడు సమాచారం ఇస్తున్నారని మండిపడ్డారు. మేము ఈ కాలనీ ఏర్పాటు చేసు కొని 20 సంవత్సరాల కు పైగా ఉంటున్నాము. రెక్కల కష్టం తో ఇండ్లు నిర్మించు కున్నాము ఎక్కడికి వెళ్ళలేమని ఇక్కడే జీవిస్తామన్నారు.మాకు గనుక అన్యాయం చేస్తే చావు తప్ప మరేమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బస్కుల కుమారస్వామి,జన్ను ప్రవీణ్,ఎర్రోళ్ల కర్ణాకర్,పుల్లా రత్నాకర్, రడపాక బాబు, రడపాక రేణుక,జన్ను సునీల్, మాచర్ల యమునా, కొడకండ్ల సదాంత్, పున్నం చందర్, కోటిలింగం, జయరాం తదితరులు పాల్గొన్నారు.

## పాతూరి సాధనకు డాక్టరేట్ పట్టా ప్రదానం

వరంగల్ బ్యూరో ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం, శ్రీనగర్ గ్రామానికి చెందిన పాతూరి సాధనకు జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్ విభాగంలో డాక్టరేట్ (పీహెచ్‌డీ) పట్టా లభించింది. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన 56, 57, 58వ బ్యాచ్‌ల కంబైన్డ్ కాన్వకేషన్ కార్యక్రమం సోమవారం రాజేంద్రనగర్‌లో అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా సాధన గౌరవ నీయులైన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా పీహెచ్‌డీ డాక్టరేట్ పట్టాను స్వీకరించారు. గమనార్హమైన విషయం ఏమిటంటే, ఆమె ఇదే విశ్వవిద్యాలయంలో బీఎస్సీ, ఎమ్మెస్సీ తో పాటు పీహెచ్‌డీ వరకు విద్యను పూర్తి చేశారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన యువతి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందే విధంగా ఉన్నత విద్యలో రాణించడం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. సాధన తల్లిదండ్రులు పాతూరి నరసింహారావు, శారద తమ కుమార్తె సాధించిన ఈ ఘన విజయాన్ని తమ జీవిత కష్టాలకు దక్కిన ఫలితంగా అభివర్ణిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. సాధన భర్త మధుర గీత్, మామ రవెళ్ల రామారావు (వరంగల్ స్పెషల్ బ్రాంచ్ సబ్ ఇన్‌స్పెక్టర్, లక్ష్మీ మ్మ మెగా టౌన్షిప్), అత్తయ్య సుగుణ ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ సాధన భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షి ంచారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే స్కామ్‌ల ప్రభుత్వం

**బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణ మోహన్ రావు**

వర్ధన్నపేట ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



ఎన్నికల్లో ఖర్చు చేసిన డబ్బును వడ్డీతో సహా వసూలు చేయడమే కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల లక్ష్యమని బీసీ కమిషన్ మాజీ చైర్మన్, బీజేపీ రాష్ట్ర నాయకులు డా. వకుళాభరణం కృష్ణ మోహన్ రావు అన్నారు. సోమవారం ఎన్నికల సందర్భంగా మధ్యాహ్నం బైక్ ర్యాలీ పట్టణంలోని అన్ని ప్రధాన వీధుల మీదుగా సాగి అంబేద్కర్ కూడలిని చేరుకుంది. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం చివరి రోజున రాష్ట్ర పార్టీ తరఫున వర్ధన్నపేట మున్సిపాలిటీలో బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతికి చరమగీతం పాడి, పట్టణాలకు నిజమైన ప్రగతి రావాలంటే మున్సిపాలిటీలలో బీజేపీ గెలుపు అనివార్యమన్నారు. ఓటు వేస్తున్నప్పుడు నిజాయితీ గల పార్టీ ఏదో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని, ఆ నిజాయితీ, నిబద్ధత బీజేపీ పార్టీకి మాత్రమే ఉందని అన్నారు. రేవంత్ ప్రభుత్వం ప్రజలను మోసం చేయడం తప్ప మరొకటి చేయలేదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, ఎన్నికల ఇన్‌చార్జ్ డాక్టర్ వన్నల వెంకట్ రమణ, గుజ్జ సత్యనారాయణ రావు, బన్నె ప్రభాకర్ మంజులా రెడ్డి, వార్డుల బీజేపీ అభ్యర్థులు పాల్గొన్నారు. కుమారస్వామి, తిరుపతి రెడ్డి, శివకుమార్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఆకారపు గుడిలో అన్నాభిషేకం

వరంగల్ సిటి ఫిబ్రవరి9 ప్రభాతవార్త



మాఘమాసం సోమవారం పురస్కరించుకొని శ్రీ కాశీ విశ్వేశ్వరాలయం ఆకారపు వారి గుడిలో కాశీ విశ్వేశ్వరస్వామి వారికి కన్నుల పండుగగా అన్నాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆకారపు హరీష్ కుమార్ స్వాతి దంపతులు,ఆలయ ప్రధాన అర్చకులు లంకా శివకుమార్,ఆలయ ఈవో పి కిషన్ రావు పాల్గొన్నారు.భక్తులు అన్నాభిషేకం మరియు హారతి సమర్పించి పరవశించిపోయారు. శివరాత్రి కి ముందు వచ్చినటువంటి సోమవారం పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. భక్తులు శివరాత్రి కి అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని సేవించుకోవాల్సిందిగా కోరారు.ఇట్టి కార్యక్రమంలో అనంతుల మల్లికార్జున్, మాడిశెట్టి వేణుమాధవ్, బండారు ఫణిభూషణ్, పద్మజ,స్వర్ణ,రమ,మాధురి, విజయ భక్తులు పాల్గొన్నారు

## జిల్లా సదస్సుకు హాజరైన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు“ మేడి పాపన్న మాదిగ

గీసుగొండ ప్రభాతవార్త .




ఈరోజు ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మార్పీఎస్ సదస్సు “క్రిస్టియన్ కాలనీ అంబేద్కర్ భవన్లో “ అధ్యక్షులు ఖినమిండ్ల క్లమెంట్ఖిఆధ్వర్యంలోజరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ఖిరాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగఖి హాజరైనారు. వీరు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్ నిధులు కాళేశ్వరం ప్రాజెక్టుకు తరలించి ఎస్సీల సబ్ ప్లాన్ నిధులను దుర్వినియోగం చేసినారు .తక్షణమే ఎస్సీ కార్పొరేషన్ కు 15 వేల కోట్ల నిధులు మంజూరు చేసి అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేయాలి . అదేవిధంగా ఖిలీడ్ క్యాప్ఖి భూములను లీజుల పేరుతో అన్యా క్రాంతం కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలోని భూములకు 10 వేల కోట్ల రూపాయలు కేటాయించి చెర్మన్ ను నియమించి మాదిగలకు జీవనోపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. అసైన్డ్ భూములకు పట్టాలు ఇచ్చి అమ్ముకునే విధంగా చట్టం చేయాలనీ కోరారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఖిదళిత రత్నఖి కేదాసి మోహన్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో దళితులకు తీవ్ర నష్టం జరిగిందని ఇప్పుడు కూడా అదే నష్టం జరుగుతుందని దళితుల పక్షాన ఏ ప్రభుత్వం ఆలోచన చేయడంలేదని అన్నారు. ప్రభుత్వం మెడలు వంచి పని తీసుకోవాలంటే గ్రామ స్తాయి నిర్మాణాలు చేసుకోవాలని జిల్లా నాయకులను కోరారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో నియోజకవర్గ ,మండల స్థాయి , గ్రామ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సదస్సుకురాష్ట్ర ఉపాధ్యక్షులు పొలిమారి బాలస్వామి, వికలాంగుల రాష్ట్ర అధ్యక్షుడు సాతూరి వెంకన్న, హనుమకొండ జిల్లా అధ్యక్షులు గంగారపు సుమన్, జనగామ జిల్లా అధ్యక్షులు మేడ స్వామి, మహబూబాద్ జిల్లా అధ్యక్షులు బోడ ఎల్లయ్య ,యువసేన అధ్యక్షుడు ప్రేమ్సాగర్, నర్సంపేట ఇంచార్జ ఆకుల పెల్లి ఉప్పలయ్య, గీసుగొండ మండల అధ్యక్షులు బరిగల యాకుబ్, దుగ్గొండి నల్ల బాబురావు, అమరేందర్ రాష్ట్ర నాయకురాలు సాతూరి పద్మ, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు మహాలక్షి మ్మ, కొమ్ముల లత తదితరులు హాజరైనారు.

## దేవాలయ భూముల ను కాపాడండి



వరంగల్ సిటి ఫిబ్రవరి9 ప్రభాతవార్త

బుడుగ జంగాల ఇలా వేల్పు యైన శ్రీశ్రీశ్రీ మారెమ్మ తల్లి దేవాలయం భూములను కొంతమంది అక్రమించాలని చూస్తున్నారని వారి నుండి దేవాలయ భూములను కాపాడాలని ఖిలా వరంగల్ మండలం తహసిల్దార్ ఇక్బాల్ ను బుడుగ జంగాల పెద్దలు ఆశ్రయించారు.సోమావారం ఖిలా వరంగల్ తహసీల్దార్ కార్యాలయానికి బేడ బుడుగ జంగాల కాలనీ వాసులు,పెద్దలు చేరుకొని కాలనీ లోని శ్రీశ్రీశ్రీ మారెమ్మ తల్లి దేవాలయ భూములను కొంతమంది కబ్జా చేయాలని చూస్తున్నారని వెల్లడించారు.గతం లో కూడా ఇలాంటి ప్రయత్నాలు చేశారని,కాలనీ వాసులము సంబంధిత పోలీసు స్టేషన్ లో దేవాలయ భూములకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుపడం తో కబ్జాదారులు వెనకడుగు వేశారని తెలిపారు.దేవాలయ భూముల కోసం మళ్ళీ ప్రయత్నం చేస్తున్నారని వారి నుండి మారెమ్మ తల్లి దేవాలయం ను కాపాడాలని ఎమ్మార్వో కు బేడ బుడుగ జంగాల పెద్దలు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమం లో కాలనీ పెద్దలు, మహిళ లు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

**- డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో వసతులు బాగుండాలి**

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లాలో జరిగే మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. ఈనెల 11న జరిగే జనగామ, స్టేషన్‌ఘనపూర్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్, పోలింగ్‌స్టేషన్‌లో చేపట్టాల్సిన ఏర్పాట్లపైన అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్‌తో కలిసి ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్‌లు, నోడల్ అధికారులతో సోమవారం గూగుల్ మీటింగ్ ద్వారా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పోలింగ్‌కి సంబంధించిన ప్రతీ అంశాలవారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రేపు ఏర్పాటు చేసే డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో పక్కాగా అన్ని ఏర్పాట్లు ఉండాలన్నారుపోలింగ్ అధికారులకు నాణ్యమైన ఆహారం అందించాలని పోలింగ్ కేంద్రాలకు వెళ్లేందుకు సరిపడా వాహనాలను అందుబాటులో పెట్టాలన్నారు. పోలింగ్ అధికారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని, నోడల్ అధికారులు కూడా తమపరిధిలోగల ప్రతీఅంశంపైన బాధ్యతాయుతంగా తమ విధులను నిర్వర్తించాలన్నారు. సమయానికి పోలింగ్ రిపోర్ట్‌లను అందించాలని, వందశాతం వెబ్ కాస్టింగ్‌కి ఏర్పాటు చేశామని, ఎఫ్‌ఎస్‌టీ, ఎస్‌ఎస్‌టీ టీమ్‌లు అప్రమత్తంగా ఉండాలని, బ్యాలట్ పేపర్ జాగ్రత్త నిర్వహణ ఉండాలన్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ పేపర్‌ని జాగ్రత్తగా స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపర్చాలన్నారు. ఎన్నికల సిబ్బంది ప్రతిఒక్కరూ నియమ నిబంధనలకు లోబడి పనిచేయాలని, నిబంధనలు అతిక్రమించే సిబ్బందిపై ఎన్నికల సంఘం నిబంధన ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎన్నికల సిబ్బంది అందరూ బాధ్యతగా పనిచేసి జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.

# 27వార్డులో జైన రమేష్‌కు పెరుగుతున్న ప్రజాదరణ

**- వార్డులో వార్ వన్‌సైడే**

**- చివరిరోజు ప్రచారంలో "కారు" జోరు**





ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ పట్టణంలో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిగా 27వ వార్డులో అభివృద్ధి అనే సంకల్పంతో సేవే లక్ష్యంగా అడుగిడిన జైన రమేష్‌కు వార్డులో రోజురోజుకు ప్రజాదరణ పెరుగుతూ వార్డులో వార్ వన్‌సైడ్‌గా వాతావరణం నెలకొంది. సోమవారం ప్రచారం చివరిరోజు కావడంతో వార్డులో విస్తృతంగా జైన రమేష్ ఓటును అభ్యర్థిస్తూ "కారు" హవాతో ప్రచార హోరును ఉత్సాహంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రచార కార్యక్రమంలో భాగంగా జనగామ పట్టణంలోని రెడ్డివాడ, పోలీస్‌స్టేషన్ ఏరియాతోపాటు, రైల్వేస్టేషన్ ఏరియా, పాతబీట్ బజార్‌లోని ప్రతీ షాపుతోపాటు ఇంటింట ఓటర్లను కలిసి "కారు" గుర్తుకు ఓటువేసి మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థి జైన రమేష్ ఓటర్లను ఓటు అభ్యర్థించారు. ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో జైన రమేష్ గెలుపు ఖాయమని కాలనీవాసులు ముక్తకంఠంతో చెబుతున్నారు. ఈసందర్భంగా జైన రమేష్ మాట్లాడుతూ గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన ఈప్రభుత్వం మోసం ఎలా మోసంచేస్తుందో ఒకసారి ఆలోచించాలని, సమాజసేవను జీవితలక్ష్యంగా చేసుకుని నిరంతరం ప్రజల మధ్య ఉండేతాను అదే సేవాభావంతో 27వ వార్డులోని ప్రజలందరికి కూడా ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ నిత్యం వార్డులోని సమస్యలను పరిష్కరిస్తు ఉంటానని, ప్రభుత్వ పథకాలు అందరికి అందేవిధంగా కృషిచేస్తానని, వార్డు అభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని, అన్యాయాన్ని ఎదురించాలంటే బీఆర్‌ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటువేసి నా విజయానికి మార్గంగా వార్డు ప్రజలు సహకరించాలని జైన రమేష్ ఓటర్లను ఓటు అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, యువజన విభాగం, మహిళా విభాగం నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా ప్రచారం నిర్వహించారు.

# భూగర్భ జలాలను పరిరక్షించాలి

**- సోక్‌పిట్లతో భూగర్భజలాల పెంపు**

**- రైతులకు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

స్థిరమైన వ్యవసాయ అభివృద్ధికోసం సోక్ పిట్ల ఏర్పాటు అత్యంత అవసరమని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పేర్కొన్నారు. జిల్లా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో జనగామ మండలం, జనగామ గ్రామంలోని వివిధ రైతు పొలాలలో ఎర్త్ ఆగర్‌యంత్రం ద్వారా సోక్‌పిట్లు త్రవ్వే విధానంపై ప్రత్యక్ష ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా హాజరై మాట్లాడుతూ వ్యవసాయ కార్యకలాపాల సమయంలో ఉపయోగించిన అదనపునీరు, వర్షపునీరు పొలాలలో నిల్వ కాకుండా నేలలోకి ఇంకిపోయే విధంగా సోక్‌పిట్లు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. సోక్‌పిట్ల ఏర్పాటువల్ల భూగర్భ జలమట్టం పెరగడమే కాకుండా, నేలఆరోగ్యం మెరుగుపడి పంటల దిగుబడులు పెరుగుతాయని వివరించారు. వివిధ పరిమాణాలున్న 4రకాల బిట్లను ఉపయోగించి సోక్‌పిట్లు త్రవ్వడంద్వారా వచ్చే వ్యయాన్ని అంచనా వేయడం కోసమే ఈ డెమో కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం రైతుపొలాలను సందర్శించి డెమోను పరిశీలించారు. సేంద్రీయ పద్ధతుల్లో సాగుచేస్తున్న రైతుపొలాలను సందర్శించారు. ఆయాపొలాలలో రైతులు తెగుళ్ల నియంత్రణకోసం బ్లూ స్టిక్కీ ట్రాప్స్, యెల్లో స్టిక్కీ ట్రాప్స్ వినియోగిస్తున్న విధానాన్ని పరిశీలించి, ఇది పర్యావరణానికి హానికరం కాకుండా తెగుళ్ల నియంత్రణకు ఉపయోగపడే మంచి పద్ధతిగా పేర్కొన్నారు. అలాగే టమాటాసాగు చేస్తున్న రైతు పొలాన్ని సందర్శించగా, అక్కడ పంటలో స్టాక్కింగ్ (కూలిపోవడం) సమస్య ఉన్నట్లు గమనించారు. ఈ సందర్భంగా సరైన విధంగా స్టాక్కింగ్ ఏర్పాటు చేసుకుంటే పంటనష్టం తగ్గి, దిగుబడులు పెరుగుతాయని రైతుకు సూచించారు. పాలీహౌస్‌ను కూడా సందర్శించి అందులో కూరగాయల సాగుచేస్తున్న రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. పాలీహౌస్ సాగుద్వారా నాణ్యమైన దిగుబడులు పొందవచ్చని, అలాగే మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటల సాగుచేయడంవల్ల రైతులకు మంచి ఆదాయం లభిస్తుందని తెలిపారు. అలాగే, ట్రెలిస్ సిస్టమ్ ద్వారా క్రీపర్ కూరగాయలు సాగుచేస్తున్న పొలాలను కలెక్టర్ పరిశీలించి ఈ వ్యవస్థ వలన కూరగాయలు నేలపై పడకుండా ఉండి, గాలి ప్రసరణ మెరుగుపడి, తెగుళ్ల ప్రభావం తగ్గడంతో పాటు దిగుబడులు గణనీయంగా పెరుగుతాయని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రైతులకు వివిధ పంటల సాగుకు సంబంధించిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై జిల్లా వ్యవసాయశాఖ అధికారులు విస్తృత అవగాహన కల్పించాలని, అలాగే రైతులను కూరగాయల సాగు వైపు మరింత ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, వ్యవసాయశాఖ అధికారులు, రైతులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## జనగామ వార్త



### బ్రహ్మోత్సవాలకు ఎంపి కిరణ్‌కుమార్‌రెడ్డికి ఆహ్వానం



బచ్చన్నపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలంలోని కొడవటూరు సిద్దేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 13నుంచి నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ శనివారం భువనగిరి ఎంపి కిరణ్ కుమార్‌రెడ్డి ఆహ్వానపత్రికను ఆలయ ఈవో చిందం వంశీ, సర్పంచ్ నీలకవిత మురళి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన పూజారి ఓంనమశ్శివాయ, సిబ్బంది శ్రీనివాస్, లక్ష్మీకాంతరెడ్డి అందించి ఆహ్వానించారు. నాలుగు రోజులపాటు జరిగే ఈఉత్సవాలను ప్రశాంతంగా, ఘనంగా నిర్వహించేందుకు అన్నిచర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఇతర జిల్లాలనుంచి కూడా పెద్దఎత్తున భక్తులు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### సిద్దేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



బచ్చన్నపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలం కొడ్వటూరులోని శ్రీ సిద్దేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల పర్యవేక్షణ నిమిత్తం సహాయ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయశాఖ భాస్కరరావు సోమవారం సందర్శించి పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈసందర్భంగా బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈవో చిందంవంశీ, ప్రధాన అర్చకులు ఓం నమశ్శివాయ, గ్రామసర్పంచ్ నీల మురళి కవిత, కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మల్లం శ్రీనివాస్, అర్చకులు, సిబ్బంది శ్రీనివాస్, రాజేందర్‌రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, బానుచందర్‌రెడ్డి పాల్గొన్నారు.

### ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్ ప్రయోగ పరీక్షలు

**- డీఐఈఓ కె.జితేందర్‌రెడ్డి**

జనగామ కల్చరల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :

ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాలల్లో ప్రయోగ పరీక్షలు సోమవారం ఎనిమిదవరోజు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (డీఐఈఓ) కె.జితేందర్‌రెడ్డి సోమవారం తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏడుకేంద్రాల్లో జనరల్, ఒకేషనల్ ప్రయోగ పరీక్షలు ఉదయం9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడం జరిగిందన్నారు. ఉదయం జనరల్ పరీక్షలకు మొత్తం 298మంది విద్యార్థులకు గాను 298మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. అదేవిధంగా ఒకేషనల్ గ్రూప్‌కు సంబంధించి మొత్తం 307మంది విద్యార్థులకు గాను 39మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 268మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. అలాగే మధ్యాహ్నం జరిగిన జనరల్ పరీక్షలకు మొత్తం 255మంది విద్యార్థులకు గాను ముగ్గురు విద్యార్థులు గైర్హాజరు కాగా 252మంది విద్యార్థులు హాజరయ్యారని, ఒకేషనల్ గ్రూప్‌కు సంబంధించి 197మంది విద్యార్థులకు గాను 19మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 178మంది పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. జనగామలోని పరీక్షాకేంద్రాలను డీఐఈఓ కె.జితేందర్‌రెడ్డి, జనగామలోని పలు పరీక్షా కేంద్రాలను డీఈసీ సభ్యులు ఎస్.శ్రీనివాస్, వి.శేఖర్, ఫ్లయింగ్‌స్క్వాడ్ సభ్యులు సందర్శించి పరిశీలించినట్లు తెలిపారు.

# నర్సంపేట వార్త

## చెప్పింది చేస్తా.....చేసేదే చెప్పుతా.....

### -నర్సంపేట రోడ్‌షోలో ఎమ్మెల్యే మాధవరెడ్డి

నర్సంపేట,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త





దొంగ జీవోలతో చిత్తు కాగితాలు,చెల్లని కాగితాలు చూపించి ప్రజలను మోసం చేయడం తనకు తెలియదని నియోజకవర్గ అభివృద్ధితో పాటు పట్టణ అభివృద్ధి ప్రగతి కోసం తాను చెప్పింది చేస్తా,చేసేదే చెప్పుతా అని ఇదే నా నైజాం అని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలో వరంగల్ రోడ్డు నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు రోడ్ షో నిర్వహించారు.ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పులపాలైందన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని అర్థం చేసుకున్న సోనియాగాంధీ తెలంగాణ ఇస్తే మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని రూ.6లక్షల కోట్ల అప్పులు చేసిన ఘనత కేసీఆర్‌దేనన్నారు.పదేండ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు,డబుల్ బెడ్‌రూం ఇల్లు ఇవ్వలేదన్నారు.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,వంట గ్యాస్ సబ్సీడీ,200యూనిట్ల ఉచిత కరెంటు,రైతులకు రుణమాఫీ,నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామన్నారు.ఇందులో భాగంగా నర్సంపేట పట్టణంలో 1500ల రేషన్‌కార్డులు ఇచ్చి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. అదేవిధంగా పట్టణానికి 800ఇండ్లు,విలీన గ్రామాలకు 300 ఇండ్లు ఇచ్చామన్నారు. పట్టణంలోని డ్వాక్రా మహిళలకు 110కోట్ల వడ్డీలేని రుణాలు అందించామని రూ.1కోటి 61లక్షల పావులవడ్డీ చెక్కులు అందజేశామన్నారు.12 మహిళ సంఘాలకు భవనాలు నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. మిషనభగీరథ పేరుతో నియోజకవర్గంలో రూ.600కోట్లు వృధా చేశారని ప్రజలకు త్రాగునీరు అందడం లేదన్నారు.పట్టణ ప్రజలకు 24 గంటలు నిరు అందించాలనే లక్ష్యంతో పట్టణంలో 100బోర్లు వేశామని అశోక్‌నగర్‌లోని ఢీ ఫ్లోరైడ్ ప్రాజెక్టు పునరుద్దరణకు ముఖ్యమంత్రిని 10కోట్లు అడిగామన్నారు. అదేవిధంగా పట్టణంలో సీసీ రోడ్లు,సైడ్ కాల్వల నిర్మాణం,జంక్షన్‌ల అభివృద్ధి,పార్కులు,స్మశాన వాటికల అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు.విద్యా అభివృద్ధిలో భాగంగా అసంపూర్తిగా ఉన్న మెడికల్ కళాశాలను పూర్తి చేసి ప్రారంభించామన్నారు.నర్సింగ్ కళాశాల కోసం రూ.250కోట్లు మంజూరు చేయించామన్నారు. అశోక్‌నగర్‌లో రూ.200కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించామని అన్నారు.అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలో ఎంతో అభివృద్ధి చేశానని రాబోయే మూడేండ్లలో నర్సంపేటను నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతానన్నారు. 11న జరిగే మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి,30 వార్డులలో పోటీ చేసే అభ్యర్థులు పాల్గొన్నారు.

## గంప కేదారికి సేవా రత్న అవార్డు

నర్సంపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



మండలంలోని భాంజీపేట గ్రామానికి చెందిన గంప కేదారి హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ సంస్థ ద్వారా విశిష్ట సేవలందించినందుకు గాను సంబంధిత సంస్థ హైదరాబాద్ పట్టణంలోని రవీంద్రభారతిలో నిర్వాహకులు ఆదివారం కేదారి దంపతులకు సేవా రత్న అవార్డును అందించడంతోపాటు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత సంస్థ నిర్వాహకులు సత్యనారాయణ, విశ్రాంత న్యాయమూర్తి మలయాద్రి, తదితర నిర్వాహకులు పాల్గొన్నారు. సమాజసేవే పరమావధిగా సేవలందిస్తున్న కేదారికి అవార్డు రావడం పట్ల గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు అభినందనలు తెలియజేశారు.

## నర్సంపేట డిపోలో లేబర్ కోడ్‌ను రద్దు చేయాలి



నర్సంపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

నర్సంపేట డిపోలో లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని వరంగల్ రీజియన్ సెక్రెటరీ బి యు చారి అన్నారు. దేశవ్యాప్తసమ్మెలో పాల్గొందాం అనే నినాదంతో కార్మిక సోదరి సోదరులారా 12వ తారీకు జరుగుతున్న ఆల్ ఇండియా దేశవ్యాప్త సమ్మె ప్రతి కార్మికులు పాల్గొనాలని రాష్ట్ర కమిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ పిలుపునిచ్చింది. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవడం కోసం జరిగే ఈ సమ్మెలో ఆర్టీసీ కార్మికులందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంతీసుకొచ్చిన చట్టాలు పోరాడి సాధించుకున్న పని గంటలను పెంచి కార్మికులపై ఒత్తిడి పెంచే యజమాన్యం పోకడలను తిట్టి కొట్టాలని ఇలాంటి చట్టాలను రద్దు చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ పిలుపు మేరకు నర్సంపేట డిపోలో కరపత్రాలు జిల్లా కమిటీ డిపో కమిటీ కలిసి కార్మికులకు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ టు డిపో సెక్రెటరీవై శ్రీనివాస్, రిజియన్ కమిటీ సభ్యులు నర్సంపేట డిపో సెక్రెటరీ ఒరుగంటి కొమ్మాలు, డిపో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం

### -గర్భిణీ్త్రసీలు పౌష్టిక అహారం తీసుకోవాలి
### -చిన్నపిల్లలకు టీకాలు వేయించాలి
### -కాల్చి వడపోసిన నీరు త్రాగాలి

దుగ్గొండి,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంత ప్రజలు దూరప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి రాకేష్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు బిపి,షుగర్,రక్తపూత పరీక్షలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చూస్తామన్నారు.సర్కార్ దావాఖానాలో ప్రసవాలు అయితే ఉచితవైద్యం రావాణాసౌకర్యం మందులు అందేవిధంగా చేస్తామన్నారు.గర్భిణీస్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మించే పసిపాపలు ఆరోగ్యవంతంగా జన్మిస్తారన్నారు.కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల బారినపడకుండా కాల్చివడపోసిన నీరు త్రాగాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యేవిధంగా చేయాలన్నారు.పుట్టిన గంటలోపు పసిపాపకు మురిపాలు పట్టించాలన్నారు.గ్రామాల్లో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలు అందేవిధంగా చేయాలన్నారు. ఆశాకార్యకర్తలు గర్భిణీస్త్రీల నమోదు ప్రతి ఇంటికివెళ్లి చేయాలన్నారు.సిబ్బంది సమయ పాలన పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్స్ భరత్‌కుమార్, పృధ్వీరాజ్, దుర్గారాణి, సిహెచ్ఓ సలోమి,సూపర్‌వైజర్ సంధ్యారాణి, ఫార్మసిస్టు విజయలక్ష్మీ,స్టాఫ్‌నర్సు జ్యోతి,ఎల్‌టి స్వప్న, ఏఎన్ఎంలు ప్రభావతి, విజయలక్ష్మీ, సరస్వతి, రజిత, సునీత, సరిత, ఆశాకార్యకర్తలు శ్రీదేవి, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచారా నిందితులను కఠినంగా శిక్షించాలి

నల్లబెల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



సభ్య సమాజం తలదించుకునే విధంగా ఓ అభాగ్యురాలైన 8 సంవత్సరాల బాలికపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించి ప్రభుత్వం బాలికకు మెరుగైన వైద్యం అందించాలని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు సాంబయ్య కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తాసిల్దార్ ముప్పు కృష్ణకు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు అనంతరం సాంబయ్య మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం పొనగండ్ల గ్రామానికి చెందిన 8 సంవత్సరాల బాలికపై కన్ను మిన్ను కానని కామాంధులైన ఇద్దరు వ్యక్తులు అత్యాచారం చేసి ఆపై ఇంట్లో వదిలేసిన సంఘటనలో విశ్రాంత జడ్జి చేత న్యాయ విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. బాధిత చిన్నారికి ప్రభుత్వం మెరుగైన వైద్యాన్ని అందించడంతోపాటు ఆ కుటుంబానికి పది లక్షల రూపాయల ఆర్థిక పరిహారాన్ని అందించి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ కొలువును ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చట్టాలను ఏర్పాటు చేసి పోలీస్ శాఖను బలోపేతం చేయాలని ఆయన కోరారు. ఈ సంఘటనపై సంబంధిత జిల్లా కలెక్టర్ కు స్థానిక తాసిల్దార్ కార్యాలయం ద్వారా వినతి పత్రాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నల్లబెల్లి మండల అధ్యక్షుడు పరికిరత్నం, స్థానికులు నాగేల్లి ప్రకాష్, మేరు సంఘం నల్లబెల్లి మండల కార్యదర్శి ఓదెల రవి, ఎరుకల నరేష్, జితేందర్, ప్రకాష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి



నల్లబెల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

గ్రామానికి చెందిన కనీస సౌకర్యాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మండలంలోని కన్నరావుపేట సర్పంచ్ పల్నాటి మూర్తి పేర్కొన్నారు. సోమవారం కన్నారావుపేట సర్పంచ్ మూర్తిని గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామైక్య సంఘాల మహిళలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా గ్రామైక్య సంఘానికి సంబంధించిన సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకు వెళ్లడంతో సాధ్యమైనంతవరకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు జనగాం సరిత. కార్యదర్శి వేముల లక్ష్మి. సభ్యులు సరస్వతి,కవిత,రాణి, శకుంతల, అనిత స్వప్న అరుణ కల్పన సుభద్ర కవిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

### -అదనపు కలెక్టర్ సంధ్యారాణి

నర్సంపేట,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త




ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. సోమవారం నర్సంపేట పట్టణంలో మున్సిపల్ కార్యాలయం నుండి నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఓటుహక్కు ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది అని అన్నారు.ఓటర్లు డబ్బులు, మద్యం,ఇతర కానుకలకు ప్రలోభ పడవద్దన్నారు.స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. అంతకు ముందు మున్సిపల్ కార్యాలయం నుంచి పట్టణ పురవీధుల గుండా విద్యార్థులు,అధికారులు కలిసి ప్లకార్డులతో ఆర్టీసీ బస్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు.ముందుగా ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో స్వీప్ జిల్లా నోడల్ అధికారి పెద్దిరెడ్డి భాగ్యలక్ష్మీ,ఆర్డీఓ ఉమా,మున్సిపల్ కమిషనర్ భాస్కర్ తహసీల్దార్ రవిచంద్ర రెడ్డి,ఎంపీడీవో శ్రీనివాస్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# నైన్ పాక ప్రాథమిక పాఠశాలలో విద్యా బోధన బేస్

## రాష్ట్ర పరిశీలకులు ఎండి యాసిన్

**చిట్యాల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :**

మండలంలోని నైన్ పాక మండల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు బోధించే విధానం బేస్ అని రాష్ట్ర పరిశీలకులు ఎండి యాసీన్ అన్నారు. ఈ మేరకు నైన్ పాక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను రాష్ట్ర పరిశీలకుల బృందం సోమవారం సందర్శించి, విద్యార్థుల సామర్థ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. మూడవ తరగతి విద్యార్థులను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, ప్రభుత్వ పరంగా విద్యా వ్యవస్థలో చోటు చేసుకున్న పరిణామాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పనితీరు, విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు.



విద్యార్థులను అడిగే ప్రశ్నలకు వారు ఇచ్చే సమాధానాలను తెలుసుకొని సంతృప్తిని వ్యక్తం చేశారు విద్యార్థుల సామర్థ్యాన్ని తెలుసుకున్న రాష్ట్ర పరిశీలకుల బృందం విద్యార్థులను అభినందిస్తూ, బహుమతులను అందజేశారు. జిల్లా వ్యాప్తంగా నడుస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో నైన్ పాక విద్యార్థులు ఆదర్శంగా నిలుస్తున్నట్లు వారు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు . విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, ఎందుకు నిదర్శనంగా నైన్ పాక ప్రాథమిక పాఠశాల నిలుస్తుందని పేర్కొన్నారు. నైన్ పాక ప్రాథమిక పాఠశాల జిల్లాలోనే ఆదర్శంగా నిలుస్తుందని కితాబు ఇచ్చారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిళ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాముకుంట్ల తిరుపతయ్య, ఉపాధ్యాయులు సదానందం, అనిల్, ఇ క్రముద్దీన్, శ్యామ్, హసీనా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 8 ఏళ్ల చిన్నారిపై అత్యాచారం

## మద్యం మత్తులో ఇద్దరు యువకుల అఘాయిత్యం

## రేగొండ మండలం పొనగల్లులో ఘోరం

**రేగొండ జనవరి 09 ప్రభాతవార్త :**

అభం శుభం తెలియని ఆ చిన్నారిపై ఇద్దరు యువకులు కనికరం లేకుండా కాటేశారు. ఏమి జరుగుతుందో తెలియకుండానే ఆ చిన్నారి తీవ్ర నొప్పి, రక్తస్రావానికి గురై అపస్మారక స్థితిలోకి చేరుకుంది. మానవత్వం కోల్పోయిన ఆ ఇద్దరు యువకులు ఆ చిన్నారిని చిదిమేసి ఏమీ తెలియనట్టు పారిపోయిన సంఘటన రేగొండ మండలంలోని పొనగలు గ్రామంలో జరిగింది. మండలంలోని గ్రామానికి చెందిన ఓ చిన్నారి తల్లిదండ్రులు చాలా పేదరికం కి చెందినవారు. రోజు వ్యవసాయ కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ప్రతిరోజు మండలంలోని ఓడితల గ్రామంలో ఉన్న ప్రైవేటు పాఠశాలకు స్కూల్ వ్యాన్లో పంపిస్తుంటారు. ఆదివారం కావడంతో పిల్లల ఇంటి వద్ద ఉంచి భార్యాభర్తలిద్దరూ కూలి పనికి వెళ్లారు. ఇంటి పక్కన ఉండే ఇద్దరు యువకులు చిలుకూరి శ్రీకాంత్, చిలుకూరి గణేష్ లు 8 ఏళ్ల చిన్నారిని ఆడుకుంటుండగా ఎత్తుకెళ్లి అత్యాచారం చేశారు. ఆ చిన్నారికి తీవ్ర రక్తస్రావం అవుతుండడంతో నడవలేని పరిస్థితిలో ఉండడంతో భుజాలపై ఎత్తుకొచ్చి వారి ఇంట్లో పడేసి పారిపోయారు. కూలి పని ముగించుకొని ఇంటికి వచ్చిన తల్లిదండ్రులు ఆ చిన్నారిని చూసి ఒక్కసారిగా భయాందోళనలకు గురయ్యారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని వివరాలు సేకరించారు. వెంటనే రక్తస్రావం అవుతున్న చిన్నారిని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని వంద పడకల ఆసుపత్రికి తరలించారు. చిన్నారిపై అత్యాచారానికి పాల్పడిన ఇద్దరు యువకులని భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. యువకులపై ఫోక్స్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పి రాజేష్ తెలిపారు.

**మద్యానికి బానిసై మానవత్వం మరచిన యువకులు**

వాళ్ళిద్దరు యువకులు ఆ చిన్నారికి దగ్గర బంధువులు. ఆ చిన్నారి తల్లిదండ్రులకు సంబంధించిన స్థలంలోని శ్రీకాంత్ అనే యువకుడు కుటుంబం నివాసం ఉంటుంది. నిత్యం ఆ చిన్నారితో ఆడుకునే యువకులే ఇలాంటి దారుణానికి పాలుపడ్డారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐదేళ్ల క్రితమే తన తల్లి చనిపోవడంతో శ్రీకాంత్ మద్యానికి బానిసై ఊళ్లో ఆవారాగా తిరుగుతున్నాడని గ్రామంలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మూడు రోజుల క్రితం చిలుకూరి గణేష్ అనే 17 ఏళ్ల యువకుడు ఆ చిన్నారిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ చిన్నారి తల్లిదండ్రులకు చెప్పుకో పోవడంతో ఆదివారం మళ్లీ గణేష్ తో పాటు అతని పెద్దనాన్న కుమారుడైన శ్రీకాంత్ ఆ చిన్నారిపై అత్యాచారం చేయడంతో తీవ్ర రక్తస్రావానికి గురైంది. మద్యం మత్తులో ఉన్న ఆ యువకులు ఆ చిన్నారున్ని చిదివేసిన సంఘటన జిల్లాలో తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేస్తుంది.

**ఆ యువకులకు కఠిన శిక్ష వేయాలి**

మానవత్వం మరిచి ఎనిమిది ఏళ్ల చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడిన ఆ ఇద్దరి యువకులను కఠినంగా శిక్షి ంచాలని మండలంలోని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మద్యానికి బానిసై మానవత్వం మర్చిపోయారని ఇలాంటి వాళ్లను వదిలేది లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం పనిచేసుకుంటూ కూలి పని చేసుకునే గ్రామంలో ఇలాంటి మృగాలు తిరగడం భయాందోళనకు గురిచేస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మద్యమత్తులో పసి మొగ్గను నలిపేసిన ఆ యువకులను కఠినంగా శిక్షి ంచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# దివంగత సామాజిక కార్యకర్త ఫ్లెక్సీ తొలగింపు పై కుటుంబ సభ్యుల ఆందోళన

## కేటీఆర్ కార్నర్ మీటింగ్ సభకు వెళ్లకుండా పోలీసుల అడ్డగింత

**భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:**



భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గత సంవత్సరం దారుణ హత్య కు గురైన సామాజిక కార్యకర్త నాగవెల్లి లింగమూర్తి సంవత్సరిక కార్యక్రమానికి సంబంధించిన ఫ్లెక్సీలు అంబేద్కర్ సెంటర్లో కుటుంబ సభ్యులు గత మూడు రోజుల క్రితం ఏర్పాటు చేయగా సోమవారం తెల్లవారుజామున ఆ ఫ్లెక్సీలు తొలగించబడ్డాయి... ఫ్లెక్సీలు ఎందుకు తొలగించారో అనే కారణం కోసం మున్సిపల్ ఆఫీసుకు కుటుంబ సభ్యులు వెళ్ళగా అధికారులు వారికి స్పందించలేదు.. నాగవెల్లి సరళ మాట్లాడుతూ అంబేద్కర్ సెంటర్లో కేటీఆర్ ప్రోగ్రామ్ ఉందని నా భర్తను హత్య చేసిన బిఆర్ఎస్ నాయకులు ఆ ఫ్లెక్సీ ని కావాలనే తొలగించారని మున్సిపల్ ఆఫీస్ దగ్గర, అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టింది.. అక్కడికి పోలీసులు చేరుకొని వారిని కేటీఆర్ కార్నర్ మీటింగ్ కు వెళ్లకుండా మున్సిపల్ ఆఫీస్ లోనే వారిని బలవంతంగా బంధించారు.. బిఆర్ఎస్ సభ అనంతరం రాజలింగమూర్తి కుటుంబ సభ్యులు అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు.

# ఆర్థిక సహాయం

**మొగుళ్లపల్లి, ఫిబ్రవరి09, ప్రభాత వార్త:**

మండలంలోని మేదరమట్ల గ్రామానికి చెందిన దేశిని తిరుపతి గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అతని కుమార్తెలు దేశిని మోనిక, భారతక్క, మానసలతో విద్యాభ్యాసం చేసిన తోటి మిత్రులు ఆర్థిక సహాయాన్నిఅందించి ఆ కుటుంబానికి భరోసాగా నిలిచారు. అతని ఆత్మకు శాంతి చేకూరాలని వారు ఆకాంక్షి ంచారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# కఠోర శిక్షణ.. కంటికి రెప్పలా సమాజ సేవ

## ఏటా 50 మందికి పైగా శిక్షణ

**మొగుళ్లపల్లి, ఫిబ్రవరి09 , ప్రభాత వార్త:**




వారంతా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ఎన్ సీసీలో చేరారు. గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విరాళాలు సేకరించి సైనిక సంక్షేమ నిధికి అందించారు. శారీరక, మానసిక దృఢత్వం కోసం శిక్షణ తీసుకుంటున్నారు. నాయకత్వ లక్షణాలను పుణికి పుచ్చుకుంటున్నారు. అన్నింటికీ మించి దేశభక్తినిపెంపొందించుకుంటున్నారు. అదే విధంగా ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఎన్ సీసీ కోటాలో ప్రవేశం పొందుతున్నారు. వారే మండలం లోని మొట్లపల్లి, మొగుళ్లపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల ఎన్సీసీ విద్యార్థులు గ్రామాల్లో సేవా కార్యక్రమాలు..మొగుళ్లపల్లి, మొట్లపల్లిలో ఎన్ సీసీ విద్యార్థులు అ నేక



సేవా కార్యక్రమాలు చేశారు. పాఠశాల, గ్రామంలో మొక్కలు నాటి పచ్చదనం కోసం పాటు పడుతున్నారు. పారిశుధ్య పనుల్లో పాలు పంచుకుంటూ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. మద్య పానం సేవించడం వలన కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఓటరు నమోదు కోసం ర్యాలీలు చేపట్టారు. అదేవిధంగా ప్రమాదాల్లో చనిపోయిన లేదా గాయపడిన సైనికుల కుటుంబాలకు అందించే సంక్షేమ నిధి కోసం ఇంటింటికి తిరిగి విరాళాలను సేకరిస్తారు. 2010 నుంచి ప్రారంభం..పాఠశాలలో 2010లో ఎన్ సీసీ యూనిట్ ప్రారంభించారు. వరంగల్ గ్రూప్ లోని 10వ బెటాలియన్లో ఈ యూనిట్ను నెలకొల్పారు. అప్పుడు స్కూల్ అసిస్టెంట్ విధులు నిర్వహించే మహేశ్ కృషితో ప్రారంభమైంది. ఏటా 50 మంది విద్యార్థులకు శిక్షణ అందిస్తున్నారు. విద్యార్థులను మొదటి సంవత్సరం 25 మంది, రెండో సంవత్సరం 25 మందిగా విభజించారు. ప్రతీ సంవత్సరం 40 పరేడ్ ల చొప్పున మొత్తం 80 పరేడ్లు పూర్తిగా శిక్షణ అందిస్తున్నారు. ఏటా నూతనంగా 25 మంది విద్యార్థు లను చేర్చుకొని రెండో సంవత్సరం పూర్తి చేసుకున్న 25 మంది విద్యార్థులకు ఎన్ సీసీ ఏ సర్టిఫికెట్ అందించి శిక్షణ ముగిస్తున్నారు.

# ఇకపై యాప్ ద్వారానే యూరియా బుకింగ్

**మొగుళ్లపల్లి, ఫిబ్రవరి09 , ప్రభాత వార్త:**

మండలంలోని రైతులకు ప్రభుత్వం కొత్త నిబంధన తీసుకువచ్చింది. ఫిబ్రవరి 8, 2026 నుండి యూరియా కావాలంటే ఖచ్చితంగా ఫోన్ ద్వారా బుక్ చేసుకోవాలి. గూగుల్ ప్లే స్టోర్ లో కి వెళ్లి"ఫర్టిలైజర్ బుకింగ్ అప్" అని సెర్చ్ చేసి డౌన్లోడ్ చేసుకోవాలి,అనతరం మీ ఫోన్ నంబర్, ఓటిపి మరియు పట్టాదార్ పాస్ పుస్తక వివరాలతో బుక్ చేస్తుకోవాలి. మీ సాగు భూమి విస్తీర్ణం బట్టి యాప్ ఆటోమేటిక్గా బస్తాల సంఖ్యను నిర్ణయిస్తుంది. మరియు ఏ డీలర్ వద్ద ఎంత యూరియా నిల్వ ఉందో యాప్‌లోనే చూసుకోవచ్చు.బుక్ చేసుకున్న 24 గంటల లోపు ఎరువులు తీసుకోవాలి, లేదంటే బుకింగ్ రద్దవుతుంది. మీ పాత ఫోన్ నంబర్ మారితే వెంటనే మీ అగ్రికల్చర్ ఆఫీసర్ ను కలిసి అప్‌డేట్ చేసుకోవచ్చాని మండల వ్యవసాయాదికారి సురేందర్ రెడ్డి తెలిపారు.

# సిడబ్ల్యూఎఫ్ఐ జాతీయ కార్యదర్శిగా రాములు ఎన్నిక

గార్ల,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:



ఈ నెల 6,7తేదీల్లో రాజస్థాన్ రాష్ట్రంలోని సికార్ పట్టణంలో జరిగిన కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 11వ జాతీయ మహాసభలో గార్ల మండలం పినిరెడ్డిగూడెంకు చెందిన వంగూరు రాములును జాతీయ కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. రాములు విద్యార్థి దశ నుండే గ్రామాల్లో వ్యవసాయ కార్మికులకు జరుగుతున్న దోపిడిపై అనేక కూలీ పోరాటాలకు నాయకత్వం వహించి కూలీ రేట్లు పెంచారన్నారు. 1995లో డివైఎఫ్ఐ యువజన మండల కార్యదర్శిగా, ఇల్లందు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శిగా ఉంటూ యువజన సమస్యలు, సారాయిపై వ్యతిరేక పోరాటం, అవినీతి అధికారులపై పోరాటం వంటి అనేక పోరాటాలు నిర్వహించారు. 2000సంవత్సరం నుండి సీఐటియు ఖమ్మం జిల్లా కార్యదర్శిగా ఉంటూ వీఆర్ఏ, పంచాయతీ, మున్సిపల్ యూనియన్, భవన నిర్మాణకార్మికులు, హామాలీ యూనియన్ జిల్లా నాయకునిగా అనేక పోరాటాలు చేశారు. 2008నుండి సీఐటియు రాష్ట్ర కోశాధికారిగా, 2014నుండి తెలంగాణ బిల్డింగ్ అండర్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఉంటూ 2025అక్టోబర్ నెలలో హైద్రాబాద్‌లో జరిగిన రాష్ట్ర మహాసభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైయ్యాడన్నారు. ఇటీవల జరిగిన జాతీయ మహాసభలలో జాతీయ కార్యదర్శిగా రెండవ సారి తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. మారుమూల గ్రామం నుండి ఆల్ ఇండియా కార్యదర్శి వరకు ఎదిగిన వంగూరు రాములుకు సీఐటియు జిల్లా అధ్యక్షులు కందునూరి శ్రీనివాస్, అనుబంధ సంఘాల నాయకులు, బాల్యమిత్రులు, గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

## అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలి

గార్ల,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:




అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో భారత ప్రధాని మోడీ చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్ డిమాండ్ చేశారు. సోమవారం మండలకేంద్రంలోని నెహ్రూసెంటర్‌లో సంబందిత దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ అమెరికాతో భారత్ చేసుకున్న ఒప్పందాలు అమలులోకి వస్తే భారత వ్యవసాయ రంగం పూర్తిగా నాశనం అవుతుందని వ్యవసాయ రంగంపై ఆధార పడ్డ రైతులు, కూలీలు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి చీకటి ఒప్పందాలు దుర్మార్గమైన చర్యలుగా అభివర్ణించారు. దీనికి వ్యతిరేకంగా యావత్‌భారతదేశం మొత్తం పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జి.సక్రు, వీరభద్రం, మానియా, మల్లేష్, రాందాస్, మనోహర్, సర్వయ్య, మంగ్య, శ్రీనివాస్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఇటుక బట్టిల హెచ్ఆర్సి కేసు విచారణ

బయ్యారం,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:

బయ్యారం మండలంలో అనుమతి లేకుండా ఇటుక బట్టీలను నిర్వహిస్తున్నారని మండలానికి చెందిన కొందరు 2022సంవత్సరంలో హెచ్ఆర్సిలు కేసు వేయగా దర్యాప్తులో భాగంగా సోమవారం రెవెన్యూ, పంచాయతీ, ఫారెస్ట్, పంచాయతీరాజ్, మైనింగ్, పొల్యూషన్, లేబర్ సంబందిత జిల్లా, మండల అధికారులు పాల్గొని ఇటుక బట్టీల నిర్వహణను పర్యవేక్షించారు. వారి వద్ద ఉన్న అనుమతి ధృవీకరణ పత్రాలను పరిశీలించినట్లు తహాశీల్దారు నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటుక బట్టీల నిర్వహణపై అన్ని శాఖల అధికారులు సమగ్ర విచారణ చేపట్టి రిపోర్టును సంబందిత హెచ్ఆర్సి అధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు. ఇటుకబట్టీల యాజమాన్యం తమ ఇటుక బట్టీలను సంబందిత అనుమతి పత్రాలతో మండల తహాశీల్దారు కార్యాలయానికి నివేదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బయ్యారం ఫారెస్ట్ రేంజ్ అధికారి సువర్చల, పొల్యూషన్ ఏఈ సుభాష్ నాయక్, ఇండస్ట్రీస్ జిల్లా అధికారి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా పంచాయతీరాజ్ డివిజనల్ అధికారి స్వరూప, ఏటీడీవో కొత్తగూడెం భాస్కర్, మైనింగ్ అధికారి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు శిక్షణ

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:



మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో సోమవారం మున్సిపల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించినట్లు మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్యాం ప్రసాద్ లాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఐదు మున్సిపాలిటిల పరిధిలో జరిగే ఎన్నికలను సజావుగా నిర్వహించడానికి రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ విభాగం సిబ్బంది, కీలకపాత్ర వహించాలన్నారు. ఎన్నికల విదుల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ప్రతి విషయానికి సంబందించి సమాదానం ఆర్వో పుస్తకంలో ఉంటుందని తెలిపారు. ఇప్పటికే పిఓ, ఏపిఓ, ఓపిఓలకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం పట్టణంలోని పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ సెంటర్ స్ట్రాంగ్‌రూం, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లను తనిఖీ చేశారు. ఆయన వెంట అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్, నోడల్ అధికారి కృష్ణవేణి తదితరులు ఉన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:




ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను పురస్కరించుకొని లీడ్ బ్యాంకు మేనేజర్ కె.యాదగిరి జిల్లా అధనపు కలెక్టర్ అనిల్ కుమార్, బ్యాంకర్లతో కలసి సంబందిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రజలు ఆర్థిక నేరాలు, బ్యాంకు కేవైసీ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలియని లింక్‌లను ఓపెన్ చేయకూడదని, ప్రభుత్వ రంగ సంస్థ బ్యాంకులు ఎప్పుడు వ్యక్తిగత వివరాలు కేవైసి అప్‌డేట్ లింకులు పంపదని, ఓటిపి, పిన్ తదితర రహాస్య సమాచారాన్ని ఎవరితో పంచుకోవద్దని సూచించారు. అనుకొని పరిస్థితుల్లో ఏదైనా మోసాలకు గురైతే తక్షణమే సైబర్‌క్రైమ్.గౌ.ఇన్, 1930కి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా బ్యాంకుల మేనేజర్లు, సిఎఫ్ఎల్ సిబ్బంది, సివిల్ సప్లై డిస్ట్రిక్ట్ మేనేజర్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.




## కిసాన్‌సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దినేనికి సన్మానం

బయ్యారం,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:



బయ్యారం మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్దినేని వెంకటేశ్వర రావును మహబూబాబాద్ జిల్లా కిసాన్‌సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమించినందున మహబూబాబాద్ ఎంపి బలరాంనాయక్ సోమవారం తన క్యాంపు కార్యాలయంలోశాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మానుకోట పార్లమెంట్ లీగల్ అడ్వైజర్ గుగులోతు కిషన్‌నాయక్, మాజీ సొసైటి డైరెక్టర్ జూలకంటి సీతరాంరెడ్డి, బయ్యారం పట్టణఅధ్యక్షులు నాయిని శ్రీనివాస్‌రెడ్డి, నందగిరి భద్రయ్య, రిటైర్డ్ ఆర్మీ సతీష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ బలరాంనాయక్‌ను కలసిన బయ్యారం కాంగ్రెస్ నాయకులు

బయ్యారం,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:



ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ పార్వతి గెలుపొందగా సోమవారం మహబూబాబాద్ ఎంపి బలరాం నాయక్‌ను ఎంపీ క్యాంపు కార్యాలయంలో నాయకులు తిరుమల చంద్రారెడ్డి, వేల్పుల శ్రీనివాస్, బరిగేల ఉపేందర్‌తో కలసి మర్యాదపూర్వకంగా కలిశారు. గెలిచిన సర్పంచ్ మాలోతు పార్వతిని ఎంపి అభినందించారు. రాబోయే ఎంపిటిసి, జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరు ఐకమత్యంతో కలసి పనిచేస్తే మెరుగైన ఫలితాలు వస్తాయని సూచించారు. ప్రజలు ఇచ్చిన పదవులతో నిస్వార్థంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని తద్వారా పార్టీ ప్రతిష్ట పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎంపీ నిధుల నుండి బాలాజీపేట పంచాయతీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ ఎంపీని కోరారు.

## సేవాలాల్ జయంతి ఉత్సవాలకు పది కోట్లు కేటాయించాలి

బయ్యారం,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో ఫిబ్రవరి 15న సేవాలాల్ మహరాజ్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించే ఉత్సవాలకు పది కోట్లు కేటాయించాలని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి భూక్య రవినాయక్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. సేవాలాల్ జయంతి వేడుకలు జరిగే సమయంలో బంజారాలు తమ జాతి మనుగడ కోసం కొన్ని డిమాండ్లు నెరవేర్చాలని ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూనే ఉన్నారన్నారు. ప్రధానంగా గోరబోలి బాషను 8వ షెడ్యుల్లో చేర్చాలని, ఫిబ్రవరి 15న ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. లంబాడీ ఐక్యవేధిక మండల అధ్యక్షులు జర్పుల శ్రీను, సాదు, సోమ్లు, మాన్య, హరిరాం, కిషన్, రవీందర్, చిన్నస్, సర్ధార్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం పిఆర్ టియు లక్ష్యం

*నరసింహులపేట, ఫిబ్రవరి 9, ప్రభాత వార్త*

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పి ఆర్ టి యు లక్ష్యం అని పి ఆర్ టి యు టి ఎస్ మండల శాఖ అధ్యక్షులు ఎర్ర పూర్ణచందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పి ఆర్ టి యు 55వ ఆవిర్భావ



దినోత్సవ సందర్భంగా ఎమ్మార్సీ కార్యాలయం ముందు పతాక ఆవిష్కరణ చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ పంచాయతీ రాజు ఉపాధ్యాయులకు కనీస సౌకర్యాలు అయినటువంటి క్యాజువల్ లీవ్ సెలవులు కూడా తీసుకోలేని రోజుల్లో ఉపాధ్యాయ సమస్యల సాధన ధ్యేయంగా సామల యాదగిరి నైతుత్వంలో మానుకోట గడ్డపై ఆరోజు మొదలైన సంఘం నేడు రెండు రాష్ట్రాల్లో ఉపాధ్యాయుల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ గుర్తించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి సమస్యలు పరిష్కరించే అంతవరకు నిరంతరం కృషి చేస్తున్న సంఘం పిఆర్టి సంఘమని ఆయన పేర్కొన్నారు అనంతరం పిఆర్టి శాఖ పౌండర్ మెంబర్ అయినటువంటి రిటైర్డ్ ఉపాధ్యాయుడు గండి బిక్షం ఎల్లారెడ్డి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొండం సంజీవ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ జిల్లా బాధ్యులు ఏ వెంకట్ రెడ్డి శేఖర్ మోహన్ రెడ్డి నగేష్ మండల బాధ్యులు శీను మహిపాల్ యాకసాయిలు కరుణాకర్ శామ్ భాయ్ భాగ్యలక్ష్మి ్మ రజిత శంకర్ సి ఆర్ పి లు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు కూలీ సంఘం గోడ పత్రికల ఆవిష్కరణ

*నరసింహుల పేట ఫిబ్రవరి 9 ప్రభాతవార్త*

మండలంలోని పడమటిగూడెం గ్రామంలో సోమవారం అఖిలభారత రైతు




కూలి సంఘం గోడ పత్రికలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా అఖిలభారత రైతు కూలీ సంఘం తొర్రూర్ డివిజన్ అధ్యక్షుడు చిర్ర యాకన్న మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం దేశంలో కార్మికులు రైతు కూలీలను హక్కు లేని బానిసలుగా మార్చే దిశగా దాడి చేస్తుందని ప్రభుత్వం అనుసరిస్తున్న విధాలను నిరసిస్తూ ఈ నెల 12వ తేదీన జరుగుతున్న సారవత్రిక సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు ఈ కార్యక్రమంలో కొమ్ము కుమార్ చిర్ర హనుమంతు అనిల్ అమృత యాకయ్య మల్లయ్య లింగమ్మ కొమరయ్య అశోక్ కాశిరెడ్డి రామిరెడ్డి యాక సాయిలు పాల్గొన్నారు.

## ఆలయాలు సంస్కృతికి నిదర్శనం

*నర్సింహులపేట,ఫిబ్రవరి09. ప్రభాతవార్త*

సనాతన హైందవ ధర్మానికి,సంస్కృతికి ఆలయాలు నిదర్శనమని నర్సింహులపేట ఎస్సై సురేష్,సర్పంచ్ పెదమాముల యాకయ్య పేర్కొన్నారు.సోమవారం మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర నవగ్రహ ప్రసన్నాంజనేయ స్వామి 20వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల కరపత్రాలను ప్రధాన అర్చకులు శ్రీ దేవేంద్ర శర్మ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఆలయాలను సంరక్షి ంచుకోవాలని,ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కాస యాకయ్య,6వ వార్డు సభ్యురాలు షేక్ హసీనా,శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ మాజీ చైర్మన్ లు మంచినీళ్ళ లక్ష్మి ్మ నారాయణ,బొల్లం రమేష్ బాబు,వేముల నరసింహా రెడ్డి,బోల్లోజు శ్రీనివాసచారి,ఎర్ర వెంకట్ రాం నర్సయ్య,ఎరనాగి వెంకన్న,దోమల



## కేటీఆర్ పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు....

*తొర్రూరు ఫిబ్రవరి 9 ప్రభాతవార్త*

బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై సోమవారం తొర్రూరు పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ,ఎస్సీ,ఎస్టీ బీసీ, మహిళ, యూత్ కమిటీల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, కాంగ్రెస్ మండల వర్కింగ్



ప్రెసిడెంట్ మేకల కుమార్ లు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని గాంధీ సెంటర్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్నర్ సభలో సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు. సీఎం స్థాయి వ్యక్తిపై తీవ్ర పదజాలంతో వ్యాఖ్యలు చేసిన కేటీఆర్ పై కేసు నమోదు చేయాలని ఎస్సై ఉపేందర్ ను కోరారు. సీఎం పరువు దిగజారే లా మాట్లాడే స్థాయి కేటీఆర్ కు లేదన్నారు. సంస్కార హీనంగా మాట్లాడిన కేటీఆర్ పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష, సర్పంచ్ లు మై పాషా,బంగారు రమేష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్ యాదవ్,యూత్ నాయకులు హరికృష్ణ,పట్టణ మహిళా నాయకులు ధరావత్ జమున సోమన్న, వెలుగు మహేశ్వరి, యశోద, రాణి తదితరులు పాల్గొన్నారు.

## లాలుతండాలో కల్వర్టు పనులు ప్రారంభం

*ఇనుగుర్తి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:*

మండలంలోని లాలు తండా గ్రామ పంచాయితీ పరిధిలో నూతనంగా నిర్మాణం చేయనున్న కల్వర్టు పనులను సోమవారం సర్పంచ్ భూక్య



లక్ష్మీ ్మ వెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామస్తులు ఏండ్లుగా కల్వర్టు లేక ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించి శాశ్వత పరిష్కారం చూపడమే ధ్యేయంగా పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చూస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ పథకం నిధుల ద్వారా కల్వర్టు పనులను నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రజిత రాజు, వార్డు సభ్యులు మాలోతు రవి, భూక్య జీవన్, వీరన్న బానోతు దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో ఆర్మీ విద్యార్థులకు ఘనసత్కారం

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్‌సీసి ఎయిర్‌వింగ్, ఆర్మీ గ్రూపులకు చెందిన ఆరుమంది విద్యార్థులు న్యూఢిల్లీలో-2026 జనవరిలో జరిగిన గణతంత్ర దినోత్సవ ఎన్‌సిసి కవాత్‌లో పాల్గొని కళాశాలకు గౌరవం తీసుకొచ్చారు. సోమవారం కళాశాలకు చేరుకున్న విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరిజ్యోతి మాట్లాడుతూ ఎన్‌సీసి క్రమశిక్షణకు ప్రతీకగా నిలుస్తుందని, కఠిన సాధన ద్వారానే జాతీయ స్థాయి అవకాశాలు సాధ్యమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారులు డాక్టర్ స్వామి, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ నహీదా పర్వీన్, అధ్యాపకులు, పిఆర్ఓ డాక్టర్ ఆదిరెడ్డి, విద్యార్థుల






## అభివృద్ధికి చేయూత నివ్వండి...

**అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించండి....**

**ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి కేటీఆర్ కు లేదు....**

**ఎమ్మెల్యే యశ్వస్విని రెడ్డి ..**

**టీపీసీసీ ఉపాధ్యక్షురాలు అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి**

*తొర్రూరు ఫిబ్రవరి 9 ప్రభాతవార్త*

తొర్రూరు మున్సిపల్ ఎన్నికల ప్రచారం చివరి రోజు కాంగ్రెస్ పార్టీ ప్రచారం ఊపందుకుంది. పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ ప్రజల్లో రాజకీయ చైతన్యాన్ని రగిలించింది. సుమారు పది వేల మంది ప్రజలు, యువకులు, మహిళలు, పార్టీ కార్యకర్తలు ఈ ర్యాలీలో పాల్గొని కాంగ్రెస్ పార్టీకి జోష్ తెప్పించారుపట్టణ ప్రధాన వీధుల గుండా సాగిన బైక్ ర్యాలీ కాంగ్రెస్ జెండాలతో, నినాదాలతో తొర్రూరు పట్టణాన్ని హోరెత్తించింది. ప్రతి కూడలి వద్ద ప్రజలు స్వచ్ఛందంగా ర్యాలీలో చేరి, కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నినాదాలు చేశారు ర్యాలీ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం దిశగా సాగుతోందన్న స్పష్టమైన సంకేతాలను ఇచ్చింది..ర్యాలీ అనంతరం హరిపిరాల క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో వారు మాట్లాడుతూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు..ప్రజల కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి కేటీఆర్‌కు లేదన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి ప్రజలకు ఏం చేశారో . రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన వారు ఇప్పుడు నీతులు చెప్పడం సిగ్గుచేటు అన్నారు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయ మన్నారు. పట్టణ ప్రజలు ఇప్పటికే ఆలోచించి నిర్ణయం తీసుకున్నారని. అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజా సంక్షేమం కోసం పని చేసే కాంగ్రెస్ అభ్యర్థులనే గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. అలాగే, పట్టణ ప్రజలు మయమాటలకు మోసపోవద్దు. గత 10 సంవత్సరాలుగా దయాకరరావు ప్రజలను మోసం చేశారు. ఇప్పుడు మళ్లీ మాయమాటలతో మీ ముందుకు వస్తున్నారు. తస్మాత్ జాగ్రత్త అంటూ ప్రజలను అప్రమత్తం చేశారు.. మున్సిపాలిటీలో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం వంటి కీలక సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యతగా తీసుకుంటుందని, పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు..బీఆర్ఎస్ నేతలు మళ్లీ మాయమాటలతో ప్రజల ముందుకు వస్తున్నారని వారి మాటలను నమ్మవద్దని తెలిపారు. గత పది సంవత్సరాలుగా దయాకరరావు ప్రజలను మోసం చేస్తూ మాయమాటలు చెప్పాడే తప్ప పట్టణ అభివృద్ధి ఏది లేదని విమర్శించారు.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిందని అదే విశ్వాసం. ఈ భారీ బైక్ ర్యాలీ, కార్నర్ మీటింగ్‌కు వచ్చిన జన సమూహాన్ని చూస్తుంటే అర్థమవుతుందని అన్నారు మీ అందరినీ చూస్తుంటే నాకు చాలా సంతోషంగా ఉంది అని ఝాన్సి రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు.. కావున పట్టణ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి అభివృద్ధి చేసే అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థుల చేతి గుర్తుపై ఓటు వేసి 16 వార్డులలో గెలిపించాలని వారు కోరారుఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు, మండల నాయకులు, కౌన్సిలర్ అభ్యర్థులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్, యువ కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అందరూ ఏకగ్రీవంగా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా సమిష్టిగా పనిచేయాలని సంకల్పం ప్రకటించారు..



# గిరిజనుడికి ఆర్థికసాయం ప్రకటించిన కెటిఆర్

*గూడూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త*

శారీరక ఎదుగుదల లేకుండా ఉన్న గిరిజన విద్యావంతుడికి స్వయం ఉపాధి కొరకు బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ రూ.2 లక్షల ఆర్థికసాయం ప్రకటించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు సోమవారం రోడ్డు మార్గాన



నర్సంపేట నుండి మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి వెళుతున్న కెటిఆర్ మార్గ మధ్యంలోని గూడూరు వద్ద బిఆర్ఎస్ శ్రేణుల కోరిక మేరకు కొద్దిసేపు ఆగారు. రోడ్డు పక్కనే ఉన్న ఓ టీస్టాల్ వద్ద టీ సేవిస్తున్న సమయంలో మండలంలోని తీగలవేణి గ్రామానికి చెందిన (శారీరక ఎదుగుదల లేక కురుచగా ఉన్న వ్యక్తి) గిరిజన యువకుడు దారావత్ వినోద్‌కుమార్ స్థానిక నాయకుల సాయంతో కెటిఆర్‌ను కలిసాడు. పార్టీ వీరాభిమానిగా అతనిని కెటిఆర్‌కు పరిచయం చేస్తున్న సమయంలో 'మీ కోసం నా ప్రాణమైనా ఇస్తా సార్' అని మాట్లాడి కెటిఆర్‌ను ఆ యువకుడు మరింత ఆకట్టుకున్నాడు. గతంలో పంచాయతి ఎన్నికల ప్రచారం సందర్భంగా మహబూబాబాద్ పర్యటనలో తాను చూసిన వ్యక్తే కావడంతో కెటిఆర్ ఆసక్తిగా ఆ యువకుడితో ముచ్చటిస్తున్న క్రమంలో తనకు సాయం కావాలని కోరాడు. బ్రతుకుదెరువు కోసం తమ గ్రామంలో దుకాణం పెట్టుకుంటానని కోరడంతో కెటిఆర్ రూ.2 లక్షల ఆర్థికసాయం ప్రకటించారు. త్వరలో ఆ మొత్తాన్ని అందజేస్తామని చెప్పి దుకాణం ప్రారంభానికి తనను పిలవాలంటూ అందరి నవ్వుల మధ్య కెటిఆర్ ఆ యువకుడిని కోరారు.

# ఉపాధ్యాయుడు మృతి

*గూడూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త*

విధి నిర్వహణకు వెళ్లేందుకు సిద్ధమవుతున్న సమయంలో ఒక్కసారిగా అస్వస్థతకు గురైన ప్రభుత్వ ఉపాధ్యాయుడిని ఆసుపత్రికి తరలిస్తున్న



క్రమంలో మార్గమధ్యంలోనే మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. పట ్టణంలోని చంద్రుగూడెం ప్రాథమిక పాఠశాలలో ఉపా ధ్యా యుడిగా విధులు నిర్వహిస్తున్న బిజ్జ సంపత ్కుమార్ (42) సోమవారం యదావిధిగా తమ స్వగ్రా మమైన మట్టెవాడ నుండి పాఠశాలకు బయలుదేరిన సమయంలో తీవ్ర అస్వస్థతకు గురికాగా వెంటనే అతనిని అంబులెన్స్‌లో గూడూరు సిహెచ్‌సి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. గుండెపోటు కారణంగానే ఉపాధ్యాయుడు సంపత్‌కుమార్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు, తోటి ఉపాధ్యాయులు తెలిపారు.

# కెటిఆర్‌కు బిఆర్ఎస్ శ్రేణుల స్వాగతం

*గూడూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త*

మహబూబాబాద్‌లో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి వెళుతున్న క్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్‌ను మార్గమధ్యంలోని గూడూరు వద్ద పార్టీ శ్రేణులు ఆపి ఆయనకు ఘన స్వాగతం పలికారు. కెటిఆర్ ఈ మార్గంలో వస్తున్నట్లుగా తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సోమవారం మధ్యాహ్నం ఆయన రాక కోసం గూడూరు సమీపంలోని జ్యోతిబాపూలే గురుకులం వద్ద జాతీయ రహదారిపై వేచి ఉండి ఆయన కాన్వాయ్ రాగానే ఆపారు. కారులో నుండి దిగిన కెటిఆర్‌ను స్థానిక నాయకులు బొకే అందజేసి స్వాగతం పలికారు. అక్కడి నుండి నినాదాలు చేస్తూ ద్విచక్రవాహన ర్యాలీతో గూడూరు బస్టాండ్ మీదుగా మహబూబాబాద్ రోడ్డుకు తరలివెళ్లారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ కూడా ఉండగా కెటిఆర్‌కు స్వాగతం పలికిన వారిలో పార్టీ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి సోదరులు, మండల అధ్యక్షుడు వెంకటకృష్ణారెడ్డితో పాటు పలువురు ఆ పార్టీ మండల నాయకులు ఉన్నారు. గూడూరులోని ఓ టీస్టాల్ వద్ద కూడా కెటిఆర్ కొద్దిసేపు ఆగగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సందడి చేసారు. ఆయనతో ఫోటోలు దిగేందుకు పోటీ పడ్డారు.



# దేశవ్యాప్త సమ్మెకు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పూర్తి మద్దతు...

*మహాముత్తారం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త*

ఏప్రిల్ 12న దేశవ్యాప్తంగా రైతు సంఘాలు, కార్మిక సంఘాలు, ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మెకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్ పీసీ) పక్షాన మద్దతునిస్తున్నామని ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం అమెరికాకు లొంగిపోయి ఏకపక్షంగా అమెరికాతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం (ఎఫ్ టీఏ) చేసుకున్నట్లు విమర్శిస్తూ, ఈ ఒప్పందం ప్రకారం అమెరికా నుండి వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతి సుంకాలు పూర్తిగా ఎత్తివేసినట్లు కొమ్మిటీ సభ్యులు తెలిపారు. అమెరికాలో వ్యవసాయ రంగానికి 50 శాతం సబ్సిడీ ఇస్తున్నప్పటికీ, భారతదేశంలో కేవలం 3 శాతమే అందిస్తున్నారని, దీంతో అమెరికా ఉత్పత్తుల ధరలు తక్కువగా ఉండి మన రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు రాకపోవడం జరుగుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

**అమెరికా ఉత్పత్తులు మన మార్కెట్‌ను కోల్పోతాయా..?**

అమెరికాలో వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు చాలా తక్కువగా ఉండగా, భారతదేశంలో ఎక్కువగా ఉన్నాయని, దిగుమతి సుంకాలు ఎత్తివేయడంతో అమెరికా పంటలు మన మార్కెట్‌లో విస్తరించి, స్థానిక రైతులకు ధరలు పడిపోతాయని కమిటీ సభ్యులు చెప్పారు. దీని ఫలితంగా రైతులు ఆత్మహత్యలకు పూనుకుంటారని హెచ్చరించారు.

**2021 రైతు ఉద్యమం గుర్తు చేస్తూ...**

**2021లో రైతుల ఉద్యమంతో మూడు వ్యవసాయ చట్టాలను రద్దు** చేయించుకున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం రైతుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని చెప్పి మోసం చేసిందని విమర్శించారు. ఇటీవలి బడ్జెట్‌లో రైతులకు సబ్సిడీలను గత సంవత్సరం కంటే తగ్గించడంతో ఎరువులు, పురుగుమందుల ధరలు పెరుగుతాయని, ఉపాధి హామీ పథకం హక్కుగా మారాలని కోరారు. సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల పిలుపునిచ్చిన ఏప్రిల్ 12 సార్వత్రిక సమ్మెకు మా సంఘం పూర్తి మద్దతునిస్తున్నామని యుఎస్ పీసీ ప్రకటించింది. పోరాట కమిటీ స్టీరింగ్ కమిటీ సభ్యులు అశోక్, సేవా నాయక్, ఎన్. తిరుపతి, కె. కుమారస్వామి, జి. జగపతిరావు, ఎ. తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిర్వహించాలి.

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

రేపు జరుగనున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్




అధికారులు, సహాయ పోలింగ్ అధికారులకు మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఎన్నికల సంగం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా ర్యాన్డమైజేషన్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పూర్తిగా పాటిస్తూ సిబ్బందిని కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు.ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు నిష్పక్షపాతంగా, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అలాగే ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.ఎన్నికల సిబ్బంది అందరూ తమకు కేటాయించిన విధులపై పూర్తి అవగాహనతో, సమయపాలన పాటిస్తూ విధులకు హాజరుకావాలని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్మ, ఈడీఎం శ్రీకాంత్ పాల్గొన్నారు.




# గణిత పోటీల్లో షఫీ ప్రతిభ

*కేసముద్రం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త*

మండలంలోని పెనుగొండ గ్రామానికి చెందిన అబ్దుల్ షఫీ వేదిక్ మాథ్స్ పరీక్ష పోటీలో తన ఉత్తమ ప్రదర్శన తో జోనల్ స్థాయి 7వ తరగతి విభాగం



లో మొదటి స్థానం సంపాదించి ట్రోఫీ అందుకున్నాడు. బ్రెయిన్ డీ సంస్థ తరుపున వేదిక్ మాథ్స్ పోటీలను నిర్వహించగా మహబూబాబాద్ లోని మహర్షి విద్యాలయం లో చదువుతున్న 7వ తరగతి విద్యార్థి అబ్దుల్ షఫీ మొదటి స్థానం లో నిలిచి ట్రోఫీ అందుకోవడం తో పాఠశాల కరస్పాండెంట్ సుధా అర్జున్ రెడ్డి, ప్రిన్సిపాల్ కళ్యాణ్ కుమార్, ఉపాధ్యాయ బృందం అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# పలిమెల మండల రైతులకు మ్యానువల్ పద్ధతిలో యూరియా సరఫరా చేయాలి..

**పలిమెల సర్పంచ్ జవ్వాజి పుష్పలతతిరుపతి**

*పలిమెల, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త*

పలిమెల మండలంలో యూరియా పంపిణీలో గందరగోళం నెలకొందని సర్పంచ్ జవ్వాజి పుష్పలత తిరుపతి తెలిపారు. మండలంలోని ఎక్కువ ప్రాంతాల్లో మొబైల్ సిగ్నల్స్ పని చేయవని, 90 శాతం రైతులకు స్మార్ట్‌ఫోన్లు లేవని పేర్కొన్నారు. గ్రామీణ మారుమూల ప్రాంతం అయిన పలిమెల మండలంలో సెల్‌ఫోన్ సిగ్నల్స్ లేకపోవడంతో రైతులు యాప్‌లో కనెక్ట్ కావలేరని, మ్యాన్యువల్ పద్ధతిలో పంపిణీ చేయాలని అధికారులను కోరారు. "ఊర్లలో 90 శాతం రైతులకు స్మార్ట్‌ఫోన్ లేవు. యాప్ ఎలా డౌన్‌లోడ్ చేసుకుంటారు?" అని ప్రశ్నించారు. పట్టాలు చేసినప్పుడు అధికారులు ఇష్టానుసారం నెంబర్లు పెట్టడంతో రైతుల పట్టాదారు పాస్‌బుక్‌తో లింక్ కాలేదని, దానివల్ల ఇబ్బందులు తప్పవని తెలిపారు. అధికారులు మానవతా దృక్పథంతో ఆలోచించి రైతుల సమస్యలు పరిష్కరించాలని సూచించారు. జిల్లా కలెక్టర్‌తోపాటు జిల్లా అధికారులు పునరాలోచించి, మండల రైతులకు ఇబ్బందులు లేకుండా సజావుగా



యూరియా పంపిణీ చేయాలని కోరారు. వ్యవసాయ శాఖ అధికారులు రెవెన్యూ అధికారులతో కలిసి సాంకేతిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

# కేయూ లో యోగా శిక్షణ ప్రారంభం

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ డీన్ స్టూడెంట్ అఫైర్స్, విశ్వవిద్యాలయ యోగ సెంటర్, వరంగల్ ఇన్నర్ వీల్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో 12రోజుల యోగా ట్రైనింగ్ ఫిబ్రవరి 10వ తేది నుంచి విశ్వవిద్యాలయ సోషియాలజీ విభాగ ఓపెన్ హాల్‌లో ప్రతీరోజు సాయంత్రం 5గంటల నుంచి నిర్వహిస్తునట్టు, మొదటిరోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి, గౌరవ అతిథులుగా మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.భిక్షాలు, వరంగల్ ఇన్నర్ వీల్‌క్లబ్ అధ్యక్షురాలు ఎం.రేణుక, ఇన్స్ట్రక్టర్ యోగ మొగిలయ్య భండారి విచేస్తారని డీన్ స్టూడెంట్ అఫైర్స్ ఆచార్య మామిడాల ఇస్తారి ఒక ప్రకటనలో తెలిపారు.

# గులాభిమయమైన మానుకోట

## -బిఆర్ఎస్ చివరి రోజు ప్రచారంలో పాల్గొన్న కేటీఆర్



మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:

మహబూబాబాద్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో చివరి రోజు బిఆర్ఎస్ పార్టీ ప్రచారంలో రాష్ట్ర మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారకరామారావు పాల్గొన్నారు. రోడ్‌షో నిర్వహించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేశారని, మరోవైపు కేంద్రంలో బిజెపి పార్టీ ఉండి కూడా తెలంగాణకు ఒక్క రూపాయి కూడా కేటాయించని పార్టీ బిజెపి అని మరో వైపు తెలంగాణ తెచ్చిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ, బీదల పార్టీ పోటీలో ఉందని ప్రజలకు బిఆర్ఎస్‌కు పట్టం కట్టాలన్నారు. ఆరు గ్యారెంటీల్లో ఇచ్చిన ఏ ఒక్క హామిని అమలు చేయలేదని దుయ్యబట్టారు. అరచేతిలో వైకుంఠం చూపెట్టి బిఆర్ఎస్ కంటే తాము అధికంగా ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చారని వాటన్నింటిని విస్మరించారని కనీసం రైతులకు యూరియా బస్తాలు కూడా ఇవ్వలేకపోయారని రేవంత్‌రెడ్డి చెప్పిన విధంగానే వెనకటి రోజులు వచ్చాయని బస్తాల కోసం చెప్పులు లైన్‌లో పెట్టే రోజులు వచ్చాయని ప్రజలు గమనించాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోయారని ఒక్కసారి మోసపోతే తప్పు మనది కాదని రెండవ సారి మోసపోతే కచ్చితంగా తప్పు మనదే అని ఓటర్లతో అన్నారు. బిఆర్ఎస్ హాయంలో జిల్లాలను ఏర్పాటు చేశారని, తండాలను గ్రామ పంచాయతీలను చేశారని, జిల్లాలో ప్రభుత్వ మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులకు పట్టం కట్టి మున్సి పాలిటిలో బిఆర్ఎస్ జెండా ఎగురవేయాలని కోరారు. ఈ ప్రచారంలో జిల్లా ఇంచార్జ్ వినయ్‌భాస్కర్, మాజీ మంత్రి సత్యవతిరాథోడ్, మాజీ ఎంపి కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, 20వ వార్డు అభ్యర్థిని తేజస్విని, పార్టీ నాయకులు, ప్రజలు పెద్దఎత్తున తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలల వ్యాన్‌ల ఫిట్ నెస్ పై అనుమానాలెన్నో ...!?

## చల్లగరిగ స్కూల్ వ్యాన్ దగ్ధంపై బెంబేలెత్తుతున్న తల్లిదండ్రులు

## ఆర్టీవో, జిల్లా, మండల అధికారులపై అనుమానాలు

## విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రైవేటు విద్యాసంస్థలు



చిట్యాల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలలపై అనుమానాలను నివృత్తి చేసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలపై మోజు పెంచుకున్నారు. అనర్హత ఉన్న ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయుల మోజులో నేడు విద్యార్థుల తల్లిదండ్రులు మోసం పెంచుకోవడం పరిపాటిగా మారింది. స్థానికంగా



ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించకుండా, డిగ్రీ ఫైడ్ కోసం తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలను ఆశ్రయించి తమ పిల్లలను చేర్పించడం ఆనవాయితీగా మారింది. ఈ వ్యవహారం జిల్లావ్యాప్తంగా కొనసాగుతున్నప్పటికీ అధిక ఫీజులను తల్లిదండ్రుల నుండి రాబడుతున్న యాజమాన్యం అందుకు తగినట్లుగా చర్యలు చేపట్టకపోవడం విమర్శలకు తావిస్తుంది. సుదూర ప్రాంతాల నుండి ప్రైవేటు పాఠశాలలకు వెళ్లేందుకు యాజమాన్యాలు వ్యాన్ ల ను ఏర్పాటు చేస్తూ ఉంటారు. అయితే ప్రైవేటు వ్యాన్ ల ఫిట్ నెస్ పై పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. గత రెండు రోజుల క్రితం మండలంలోని చల్లగరిగ రైసింగ్ సన్ పాఠశాలకు వెళ్లిన స్కూల్ వ్యాన్ జూకల్ వద్ద షార్ట్ సర్క్యూటివ్ తో దగ్ధం కావడం విమర్శలకు తావిస్తోంది. ఆర్టీవో, జిల్లా, మండల విద్యాసంస్థల అధికారుల నిర్లక్ష్యం మూలంగా ఇలాంటి సంఘటనలు జరగడం పరిపాటిగా మారిందని విమర్శలు ఉన్నాయి. వివరాల్లోకి వెళితే జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విద్యార్థుల ఎన్రోల్మెంట్ గమనిస్తే డీఈవో తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు 321 ఉండగా 3616 మంది బాలురు,3559 మంది బాలికలు ఉన్నారని పేర్కొన్నారు. మొత్తం 7175 మంది విద్యార్థులు చదువుతున్నట్లు పేర్కొన్నారు. అప్పర్ ప్రైమరీ స్కూల్ లు 48 ఉండగా 896 బాలురు, 788 బాలికలు మొత్తం 1684 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే హైస్కూల్ లు 70 ఉండగా3664 మంది బాలురు,1970 మంది బాలికలు మొత్తంగా 5634 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్నట్లు చెప్పారు. అలాగే పదవ తరగతితో పాటు ఇంటర్ చదువుతున్న పాఠశాలలు 16 ఉండగా 1047 మంది బాలుర విద్యార్థులు,3458 అంది బాలికలు మొత్తంగా4505 మంది విద్యార్థులు నిత్యం హాజరవుతున్నట్లు చెప్పారు. జిల్లాలో ప్రైవేటు పాఠశాలలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ప్రైమరీ స్కూల్స్ 4 ఉండగా 337 మంది బాలురు, 286 మంది బాలికలు ఉన్నట్లు చెప్పారు. అప్పర్ ప్రైమరీ స్కూల్ లు29 ఉండగా 2448 మంది బాలురు,2126 మంది బాలికలు ఉన్నట్లు చెప్పారు. ప్రైవేట్ హై స్కూల్స్ 29 ఉండగా 8076 మంది బాలురు,7026 మంది బాలికలు మొత్తంగా 15012 మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలను ఆశ్రయించి విద్యను అభ్యసిస్తున్నట్లు డీఈవో రాజేందర్ తెలిపారు. ప్రతి విద్యా సంవత్సరానికి ముందు ప్రైవేటు పాఠశాలలకు చెందిన వ్యాన్ ల ను ఫిట్నెస్ కు పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు చెందిన వ్యాన్ లు దగ్ధం కావడం దురదృష్టకరమని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలల వ్యాన్ ల ఫిట్ నెస్ పై ఇకనుండి ప్రత్యేక దృష్టి సాధించనున్నట్లు ఆయన ప్రభాతవార్తతో తెలిపారు. ఫిట్నెస్ విషయంలో తాము ఇలాంటి ఉదాసీనత కనబరచబోమని, ఈ వ్యవహారాన్ని జిల్లా ఆర్టీవో చూడాల్సిన అవసరం ఎంతగానో ఉందని పేర్కొన్నారు. విద్యార్థుల కు ప్రాణాపాయ స్థితిలను తాము సీరియస్ గా తీసుకుంటున్నామని హెచ్చరికలు జారీ చేశారు . విద్యార్థులకు నష్టం కలిగే ఏ విషయాన్ని తాము అంగీకరించబోమని, చర్యలు తీసుకోవడం తప్పదని హెచ్చరించారు. విద్యార్థులను ప్రైవేటు పాఠశాలలకు పంపకుండా , తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు పంపించి నాణ్యమైన విద్యను పిల్లలకు అందించాలని కోరారు.



# ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారమే లక్ష్యం

## ప్రజాదివాస్‌లో జిల్లా ఎస్పీ సంకీర్త్ వెల్లడి

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ప్రజాదివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన పిర్యాదుదారుల నుండి మొత్తం 10 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని పరిష్కరిస్తున్నామని, ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.

# కాళేశ్వరంలో మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై ముమ్మర కసరత్తు

## అధికారులతో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ సమన్వయ సమీక్ష

## భక్తులకు ఇబ్బందులు కలగకుండా పక్కా ప్రణాళిక

## మహాశివరాత్రి జాతర వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

మహదేవపూర్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో 15న జరగనున్న మహాశివరాత్రి జాతరను అత్యంత వైభవంగా, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించేందుకు యంత్రాంగం సిద్ధమవుతోంది. సోమవారం కాళేశ్వరం దేవాలయ సమావేశ మందిరంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ అధ్యక్షతన పోలీస్, రెవెన్యూ, దేవాదాయ, ఇతర ముఖ్య శాఖల అధికారులతో సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ..గత ఏడాది అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి మరింత మెరుగైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా భక్తుల రద్దీని నియంత్రించేందుకు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, భద్రతా చర్యలు కట్టుదిట్టంగా ఉండాలని సూచించారు. తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుధ్య నిర్వహణ మరియు అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని సంబంధిత శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఎలక్ట్రికల్, ఆర్ అండ్ బి, ఫారెస్ట్ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. స్నానఘట్టాల వద్ద భద్రత, క్యూ లైన్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అనంతరం మహాశివరాత్రి జాతరకు సంబంధించిన అధికారిక వాల్ పోస్టర్లను సబ్ కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు. కాటారం డి.ఎస్.పి సూర్య నారాయణ, దేవస్థాన కార్యనిర్వహణ అధికారి ఎస్. మహేష్, మహాదే వపూర్ సీఐ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ రామారావు, ఎంపీడీవో రవీంద్రనాథ్, కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి, సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డితో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## కలెక్టర్-అబ్జర్వర్ సమక్షంలో పోలింగ్‌సిబ్బంది ర్యాండమైజేషన్



**జనగామ టౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా జనరల్ అబ్జర్వర్ నర్సింహారెడ్డిల సమక్షంలో సోమవారం నిర్వహించారు. కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ ప్రక్రియ ని నిర్వహించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న జనగామ, స్టేషన్‌ఘనపూర్ మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు,



సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించారు. జనగామ మున్సిపాలిటీకి సంబందించి 30వార్డులలో 66 పోలింగ్ స్టేషన్‌లకు 20శాతం రిజర్వ్‌తో 80మంది పీఓలు, 80మంది ఏపీఓలు, 240మంది ఓపీఓలను, స్టేషన్‌ఘనపూర్‌కి సంబందించి 18 వార్డులకు 36 పోలింగ్ స్టేషన్‌లకు 20శాతం రిజర్వ్‌తో 44మంది పీఓలు, 44మంది ఏపీఓలు, 132మంది ఓపీఓలను ర్యాండమైజేషన్ ద్వారా నియమించారు. మున్సిపాలిటీకి సంబందించి 26పో లింగ్ లొకేషన్‌లకు 28మంది, ఘనపూర్‌కి సంబందించి 7లొకేషన్ లకు 9మంది మైక్రో అబ్జర్వర్‌లను కూడా ర్యాండమైజేషన్ ద్వారా కేటాయిం చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపుకలెక్టర్ పింకేష్‌కుమార్, నోడల్ అధికారి హౌసింగ్ పీడీ మాతృనాయక్, ఈడీఎం గౌతమ్ పాల్గొన్నారు.

## కిట్స్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

**. కోదాడ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :**

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించినట్లుకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ తెలిపారు. హైదరాబాద్ లోని ప్రముఖ ఉత్పత్తి రంగ కంపెనీలు అయిన ప్రీమియం సోలార్ రేడియంట్ కంపెనీ, ఫోక్స్‌కాన్ కంపెనీ, లార్సన్ అండ్ ట్యూబ్రో సంస్థల ఆధ్వర్యంలోని మూడు కంపెనీలు నియామకాలు జరిపిన ట్టు తెలిపారు. మూడు కంపెనీ లమానవ వనరుల ప్రతినిధులు శ్రీనివాస రావు, ప్రవీణ్ కుమార్, దీరజ్, కృష్ణవేణి, ఆధ్వర్యంలో నియామకాలు జరిగాయి. ఈ నియామకాలలో మొత్తం 164 మంది కళాశాల విద్యార్థినులు ఎంపిక అయినట్టు మానవ వనరుల ప్రతినిధిలు తెలిపారు. ఎంపిక అయిన విద్యార్థి నులకు నాలుగు లక్షల వరకు వార్షిక వేతనం ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ఎంపికయిన విద్యార్థి నులను కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, టీపీవో పుష్ప లత, అధ్యాపకులు అభినందించారు.

## చదువులపై ప్రభావం చూపుతున్న ఎన్నికలు

**నడిగూడెం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :**

ఎన్నికలు పదవ తరగతి విద్యార్థుల చదువుపై ప్రభావం చూపుతున్నాయి. గత డిసెంబర్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతలుగా జరగగా ఉపాధ్యాయులు ఎన్నికల విధులకు హాజరయ్యారు. ఎన్నికల శిక్షణ, పోలింగ్ తదితర కార్యక్రమాల్లో విధులను నిర్వహించిన ఉపాధ్యాయులు ప్రస్తుతం మున్సిపాలిటీ ఎన్నికల విధులకు సిద్ధమయ్యారు. శిక్షణలు కూడా ఇచ్చారు. దీంతో విద్యార్థులకు విద్యాబోధనకు అంతరాయం ఏర్పడింది. పదవ తరగతి వార్షిక పరీక్షలు మార్చి 14 నుంచి ప్రారంభం కానున్నాయి. ఎన్నికలు రావడంతో ఉపాధ్యాయులు ఎన్నికల విధులకు హాజరు కావడంతో సిలబస్ వెనుకబడి విద్యార్థులు తరగతులు కోల్పోవాల్సిన పరిస్థితి నెలకొంది. జిల్లాలోని కోదాడ, హుజూర్నగర్, నేరేడు చర్ల, తిరుమలగిరి, సూర్యాపేట మున్సిపాలిటీలలో 141 వార్డులు ఉన్నాయి. ఆర్వో, ఏఆర్‌ఓ, పిఓ, ఓ పి ఓ, జోనల్ ఆఫీసర్లుగా ఉపాధ్యాయులకు విధులు కేటాయించారు.

# గ్రామంలోని సమస్యలను పరిష్కరిస్తాం

### -సర్పంచ్ డ్యాగల రాజశేఖర్

**రఘునాథపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలం మండెలగూడెం గ్రామంలోని ప్రధాన సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని గ్రామసర్పంచ్ డ్యాగల రాజశేఖర్ అన్నారు. సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని శ్మశాన వాటిక దగ్గర స్నానపు గదులకు నీటి సరఫరాచేసి వాడుకలోకి తేవడం కోసం కృషి చేస్తామన్నారు. పారిశుధ్యం, మంచినీటి సరఫరాలో కొత్తగా గేట్‌వాల్స్ ఏర్పాటు చేయడం, వీధిదీపాలు రానివి, తీసివేసి కొత్తవి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.



గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం. ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయడం, గ్రామంలో అక్రమ ఇసుక రవాణా చెయ్యరాదని గ్రామ ప్రజల సమక్షంలో తీర్మానం చెయ్యడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి నరేష్, ఉపసర్పంచ్ బోనాసి కొమురయ్య, వార్డు సభ్యులు వనజ, ముప్పిడి ఉపేందర్, చంద్రకళ. మధుసుధన ప్రేమలత, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

### - డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో వసతులు బాగుండాలి
### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ జిల్లాలో జరిగే మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. ఈనెల 11న జరిగే జనగామ, స్టేషన్‌ఘనపూర్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్, పోలింగ్‌స్టేషన్‌లో చేపట్టాల్సిన ఏర్పాట్లపైన అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్‌తో కలిసి ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్‌లు, నోడల్ అధికారులతో సోమవారం



గూగుల్ మీటింగ్ ద్వారా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పోలింగ్‌కి సంబందించిన ప్రతీ అంశాలవారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రేపు ఏర్పాటు చేసే డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో పక్కాగా అన్ని ఏర్పాట్లు ఉండాలన్నారుపోలింగ్ అధికారులకు నాణ్యమైన ఆహారం అందించాలని పోలింగ్ కేంద్రాలకు వెళ్లేందుకు సరిపడా వాహనాలను అందుబాటులో పెట్టాలన్నారు. పోలింగ్ అధికారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని, నోడల్ అధికారులు కూడా తమపరిధిలోగల ప్రతీఅంశంపైన బాధ్యతాయూతంగా తమ విధులను నిర్వర్తించాలన్నారు. సమయానికి పోలింగ్ రిపోర్ట్‌లను అందించాలని, వందశాతం వెబ్ కాస్టింగ్‌కి ఏర్పాటు చేశామని, ఎఫ్‌ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ టీమ్‌లు అప్రమత్తంగా ఉండాలని, బ్యాలట్ పేపర్ జాగ్రత్త నిర్వహణ ఉండాలన్నారు. పోలింగ్ అనంతరం బ్యాలట్ పేపర్స్‌ని జాగ్రత్తగా స్ట్రాంగ్‌రూమ్‌లో భద్ర పరచ్చాలన్నారు. ఎన్నికల సిబ్బంది ప్రతీఒక్కరూ నియమ నిబంధనలకు లోబడి పనిచేయాలని, నిబంధనలు అతిక్రమించే సిబ్బందిపై ఎన్నికల సంఘం నిబంధన ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎన్నికల సిబ్బంది అందరూ బాధ్యతగా పనిచేసి జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.

# భూగర్భ జలాలను పరిరక్షించాలి

### - సోక్‌పీట్లతో భూగర్భజలాల పెంపు
### - రైతులకు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించాలి
### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

స్థిరమైన వ్యవసాయ అభివృద్ధికోసం సోక్ పిట్ల ఏర్పాటు అత్యంత అవసరమని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పేర్కొన్నారు. జిల్లా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో జనగామ మండలం, జనగామ గ్రామంలోని వివిధ రైతు పొలాలలో ఎర్త్ ఆగర్‌యంత్రం ద్వారా సోక్‌పిట్లు త్రవ్వే విధానంపై ప్రత్యక్ష ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా హాజరై మాట్లాడుతూ వ్యవసాయ కార్యకలాపాల సమయంలో ఉపయోగించిన అదనపునీరు, వర్షపునీరు పొలాలలో నిల్వ కాకుండా నేలలోకి జీర్ణమయ్యే విధంగా సోక్‌పిట్లు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. సోక్‌పిట్ల ఏర్పాటువల్ల భూగర్భ జలమట్టం పెరగడమే కాకుండా, నేలఆరోగ్యం మెరుగుపడి పంటల దిగుబడులు పెరుగుతాయని



వివరించారు. వివిధ పరిమాణాలున్న 4రకాల బిట్లను ఉపయోగించి సోక్‌పిట్లు త్రవ్వడంద్వారా వచ్చే వ్యయాన్ని అంచనా వేయడం కోసమే ఈ డెమో కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం రైతుపొలాలను సందర్శించి డెమోను పరిశీలించారు. సేంద్రీయ పద్ధతుల్లో సాగుచేస్తున్న రైతుపొలాలను సందర్శించారు. ఆయాపొలాలలో రైతులు తెగుళ్ల నియంత్రణకోసం బ్లూ స్టిక్కీ ట్రాప్స్, యెల్లో స్టిక్కీ ట్రాప్స్ వినియోగిస్తున్న విధానాన్ని పరిశీలించి, ఇది పర్యావరణానికి హానికరం కాకుండా తెగుళ్ల నియంత్రణకు ఉపయోగపడే మంచి పద్ధతిగా పేర్కొన్నారు. అలాగే టమాటాసాగు చేస్తున్న రైతు పొలాన్ని సందర్శించగా, అక్కడ పంటలో స్టాల్కింగ్ (కూలిపోవడం) సమస్య ఉన్నట్లు గమనించారు. ఈ సందర్భంగా సరైన విధంగా స్టాల్కింగ్ ఏర్పాటు చేసుకుంటే పంటనష్టం తగ్గి, దిగుబడులు పెరుగుతాయని రైతుకు సూచించారు. పాలీహౌస్‌ను కూడా సందర్శించి అందులో కూరగాయల సాగుచేస్తున్న రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. పాలీహౌస్ సాగుద్వారా నాణ్యమైన దిగుబడులు పొందవచ్చని, అలాగే మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటల సాగుచేయడంవల్ల రైతులకు మంచి ఆదాయం లభిస్తుందని తెలిపారు. అలాగే, ట్రెలిస్ సిస్టమ్ ద్వారా క్రీపర్ కూరగాయలు సాగుచేస్తున్న పొలాలను కలెక్టర్ పరిశీలించి ఈ వ్యవస్థ వలన కూరగాయలు నేలపై పడకుండా ఉండి, గాలి ప్రసరణ మెరుగుపడి, తెగుళ్ల ప్రభావం తగ్గడంతో పాటు దిగుబడులు గణనీయంగా పెరుగుతాయని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రైతులకు వివిధ పంటల సాగుకు సంబంధించిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై జిల్లా వ్యవసాయశాఖ అధికారులు విస్తృత అవగాహన కల్పించాలని, అలాగే రైతులను కూరగాయల సాగు వైపు మరింత ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, వ్యవసాయశాఖ అధికారులు, రైతులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికల్లో 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి తప్పనిసరి

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగానికి 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తప్పనిసరిగా చూపించాలని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ స్పష్టం చేశారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఈ నెల 11 తేదీన జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో, ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లే సమయంలో ఓటర్ స్లిప్‌తో పాటు 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తప్పనిసరిగా వెంట తీసుకురావాలని ఆయన తెలిపారు. ఓటర్ల సౌకర్యార్థం ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ఓటర్ల సౌకర్యార్థం ఎన్నికల కమిషన్ అనుమతించిన గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటిని చూపించి ఓటు హక్కును వినియోగించుకోవచ్చని రాహుల్ శర్మ స్పష్టం చేశారు. పై గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి చూపించి ప్రతి అర్హత కలిగిన ఓటరు తన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఆయన కోరారు.

**అనుమతించిన 18 రకాల గుర్తింపు కార్డులు...**

**ఎన్నికల కమిషన్ అనుమతించిన 18 రకాల గుర్తింపు కార్డులు ఇవి:**

ఓటర్ గుర్తింపు కార్డు ఆధార్ కార్డు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు, ఫోటోతో కూడిన పోస్టాఫీస్ / బ్యాంక్ పాస్‌బుక్, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ కార్డు, ఫోటోతో కూడిన ఎస్సీ / ఎస్టీ / బీసీ కుల ధృవీకరణ పత్రాలు, భారతీయ పాస్‌పోర్టు ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్కేంద్ర / రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డు, ఎంపీ / ఎమ్మెల్యే / ఎమ్మెల్సీ అధికారిక గుర్తింపు కార్డు, దివ్యాంగుల గుర్తింపు కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం, రేషన్ కార్డు, ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్, స్వాతంత్ర్య సమరయోధుల ఐడీ కార్డు, ఆర్జీఐ ద్వారా జారీ చేయబడిన ఎన్‌పీఆర్ స్మార్ట్ కార్డులలో ఏదైనా ఉన్నా అనుమతి ఉంటుందన్నారు.

# ఆచార్య శ్రీనివాసరావుకు జాతీయ అవార్డ్

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగం ఆచార్యులు పెదమళ్ళ శ్రీనివాసరావుకు గ్లోబల్ ఫౌండేషన్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ వారు " భారత్ గౌరవ్ "ఉగాధి పురస్కారం -2026ను విద్యా, సామాజిక సేవారంగాల్లో పని చేస్తున్నందుకు ప్రకటించారు. ఈ సంస్థ పౌండర్ ప్రెసిడెంట్ కె.కృష్ణమూర్తి ఈ అవార్డును మార్చి 22, 2026న సురవరం ప్రతాప్‌రెడ్డి ఆడిటోరియం హైదరాబాద్ లో అందజేస్తారని తెలిపారు.



ప్రొఫెసర్ శ్రీనివాసరావు కాకతీయ యూనివర్శిటీలో గత 18 సంవత్సరాలుగా నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ యూనివర్సిటీ డిసేభుల్డ్ సెల్ డైరెక్టర్, డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ జాయింట్ డైరెక్టర్, యూనివర్శిట్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్, యూనివర్శిటి స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీగా, యూనివర్శిటీ హాస్టల్స్ డైరెక్టర్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ హెచ్‌ఆర్‌ఎం విభాగం హెడ్, బోర్ట్‌ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా పనిచేసి పలుకాలేజ్‌లకు ప్రస్తుతం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా కొనసాగుతున్నారు. శ్రీనివాసరావు వందశాతం దివ్యాంగుడు క్యాంపస్‌లోనే ఎం.ఎ., ఎల్.ఎల్.బి., పిహెచ్.డి. పరిశోధన ఆంధ్రప్రదేశ్‌లో దివ్యాంగుల సంక్షేమ పథకాల పనితీరుపై 2006లో పూర్తి చేశారు. ఐసిఎస్‌ఎస్‌ఆర్ న్యూఢిల్లీ మేజర్ రీసెర్చ్ ప్రాజెక్ట్స్ "తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగుల విద్య, ఉపాధి" మీద పరిశోధన 2018 లో పూర్తి చేసినారు. ఆచార్య శ్రీనివాసరావు దగ్గర తొమ్మిదిమంది పరిశోధనలో డాక్టరేట్ పొందారు. పదిమంది కొనసాగుతున్నారు. సెమినార్లలో 120పరిశోధన వ్యాసాలు వ్రాస్తే అందులో 60 దివ్యాంగుల సమస్యలపైనే వ్యాసాలు రాశారు. దివ్యాంగుల హక్కులు సాధికారిత సంస్థ ఏర్పాటుచేసి దివ్యాంగుల ఉన్నతి కొరకు నిరంతరం పాటు పడుతూ వ్యక్తిగత జీవితాన్ని కూధ ప్రక్కన పెట్టారు. 1996 నుండి తెలంగాణ ఉద్యమంలో చాల చురుకుగా పాల్గొన్న వ్యక్తి. గత 25 సంవత్సరాల నుండి దివ్యాంగుల సమస్యల పరిష్కారం కొరకు అనేక ఉద్యమాలు నడిపి తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. ఖమ్మం జిల్లా, ఎర్రుపాలెం మండలం, బనిగండ్ల పాడు గ్రామానికి చెందిన ఆచార్య శ్రీనివాసరావుకు పలువురు విద్యార్థులు, పరిశోధకులు, డాక్టరేట్లు, ఉద్యోగులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరం

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్‌లో డీన్, స్టూడెంట్ అఫైర్స్ కంప్యూటర్ సైన్స్ విభాగం సంయుక్తంగా కేయూ స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన "సైబర్ సురక్ష: మొబైల్ రక్షణపై అవగాహన శిబిరం" కేయూ సెనేట్‌హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కేయూ క్యాంపస్‌లోని అన్ని కాలేజీల నుండి 254మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, ఈ శిబిరంలో జరిగిన రెండు సెషన్‌లలో సైబర్‌క్రైం పోలీసుశాఖ, టెలికం విభాగాల నుండి అధికారులు విద్యార్థులకు సైబర్ నేరాల మీద అవగాహన కల్పించారని ప్రో మామిడాల ఇస్తారి, డీన్ స్టూడెంట్ అఫైర్స్, డా. బి.రమ, కంప్యూటర్ సైన్స్ విభాగ అధిపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ అశోక్‌కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ చరణ్ మాట్లాడుతూ సైబర్ నేరాల నివారణలో ప్రభుత్వ పోర్టల్‌ల పాత్ర ఎంతోకీలకమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పనిచేస్తున్న నేషనల్ సైబర్ క్రైం పోర్టల్ ద్వారా సైబర్ మోసాలు, ఆన్‌లైన్ ఫ్రాడ్‌లు, సోషల్ మీడియా దుర్వినియోగం, ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసాలు, మహిళలు పిల్లలపై జరిగే సైబర్ నేరాలు వంటి వాటిని సులభంగా ఫిర్యాదు చేయవచ్చని వివరించారు. ఈ పోర్టల్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయడమే కాకుండా, ఫిర్యాదు స్థితిని తెలుసుకోవడం, అవసరమైన ఆధారాలు అప్‌లోడ్ చేయడం, సంబంధిత అధికారుల ద్వారా త్వరిత చర్యలు తీసుకునే విధంగా వ్యవస్థ రూపొందించబడిందని తెలిపారు. కేయూ రిజిస్ట్రార్ ప్రో రామచంద్రం మాట్లాడుతూ ఆధునికయుగంలో సాంకేతికతో విజ్ఞానంతో పాటు అనర్థాలు కూడా ఉన్నాయని తెలిపారు. టెలికాం డిపార్ట్మెంట్ రాఘవరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డా రాధిక, డా.రమేష్ కుమార్, డా.సి.ఎచ్. నీలిమా, డా.సాలోని ఫాతిమా, డా.రాజ్‌కుమార్, డా.భారవీ శర్మ, డా.మమత, డా.సవిత జ్యోత్స్న, పీ.ఆర్.వో పృథ్వీ, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించిన ఎస్పి శబరీష్

మహబూబాబాద్ క్రైమ్, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం పట్టణంలోని డిగ్రీ కళాశాల, ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాలలో ఓట్ల లెక్కింపు కేంద్రాలను జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్ పరిశీలించారు. 750 మంది పోలీస్ సిబ్బందితో బదోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, బారికేడింగ్ పోలీస్ పికెట్లు, పార్కింగ్ సదుపాయాలు, వీడియా గది తదితర ఏర్పాట్లను పరిశీలించి సంబందిత అధికారులకు సూచనలు ఇచ్చారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలో జరుగకుండా ముందస్తు భద్రతా చర్యలు తీసుకుంటున్నామని ప్రత్యేక నిఘా బృందాలు నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తాయని ఎస్పీ తెలిపారు. ఎన్నికల్లో మొత్తంగా ఐదుగురు డిఎస్పీలు, 16సీలు, 27మంది ఎస్సైలు, 96ఏఎస్సైలు, 543కానిస్టేబుల్స్, 63మహిళా సిబ్బందితో కలపి 750మంది ఎన్నికల విధుల్లో పాల్గొంటారని తెలిపారు. ఎన్నికల నిబందనలను ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పి హెచ్చరించారు. అన్ని శాఖలతో సమన్వయంగా పనిచేసి జిల్లాలో పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో సిద్దంగా ఉందని ఎస్పి శబరీష్ తెలిపారు.



# ముగిసిన ప్రచారం

## -మూగబోయిన మైకులు

**మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:**

మున్సిపల్ ఎన్నికల ఘట్టం చివరి అంకానికి చేరుకుంది. గత వారం రోజులుగా వినూత్న రీతిలో ఆయా పార్టీలు పోటాపోటీగా ప్రచారం నిర్వహించారు. ఆయా వార్డుల్లో పోటీలో నిలబడిన అభ్యర్థులు తమ తమ నాయకులను ప్రచారానికి పిలుపించుకొని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయా పార్టీలు డప్పు వాయిద్యాలు, మైక్‌సెట్‌లతో గడపగడపకు తిరిగి తమ కంటే తమకే ఓటు వేయాలని ఓటర్ల ఇంటి చూట్టూ తిరిగారు. తమను గెలిపిస్తే వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని అనేక హామిలను సైతం ఇచ్చారు. రోజంతా ప్రచారం నిర్వహించి సాయంకాలంలో మద్యం, డబ్బు పంపినికి పాల్పడుతున్నట్లు ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. చివరి రోజు ఓటర్లను ప్రభావితం చేసే విధంగా ఆయా పార్టీలు ఆఫర్‌ల మీద ఆఫర్‌లు ఇస్తూ ఓటర్లను తమవైపు మల్చుకునేలా ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. మరికొంత మంది వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు ప్రజలకు రోజుకు 400చొప్పున ఇచ్చి మరీ ప్రచారంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేసుకున్నారు. చివరి రోజు ఓటర్లను ప్రభావితం చేసే విధంగా డబ్బు, మద్యం పంపిణీ విచ్చల విడిగే జరిగే అవకాశం ఉందని ఒక్కో ఓటుకు 3నుండి5వేల వరకు పంపిణి చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# ఈ నెల 11న వర్ధన్నపేట, నర్సంపేట మున్సిపాలిటీల్లో సెలవు

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వర్ధన్నపేట ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



వ్తరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట, నర్సంపేట మున్సిపల్ ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుటకు ఈనెల 11న జరగనున్న పోలింగ్ రోజున ప్రభుత్వం సెలవును ప్రకటించింది. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ, సంస్థల ఉద్యోగులకు, ప్రైవేట్ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు సాధారణ సెలవు, ఎన్నికల ప్రాంతంలో ఉన్న షాపులు సంస్థలు ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ రోజున వేతనంతో కూడిన సెలవు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు ఉపయోగించే ప్రభుత్వ భవనాలు విద్యాసంస్థల భవనాలకు ఈనెల 10వ తేదీన (మంగళవారం) పోలింగ్ కు ముందు రోజు, 11వ తేదీన (బుధవారం) పోలింగ్ రోజు, 13వ తేదీ (శుక్రవారం ) ఓట్ల లెక్కింపు తేదీల్లో సెలవును ప్రకటించినట్లు పేర్కొన్నారు. అందుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఓటర్లు తప్పకుండా తమ విలువైన ఓటును పోలింగ్ రోజున వినియెగించు కోవాలని కలెక్టర్ కోరారు.

# ఘనంగా55 వ పి ఆర్ టి యు టి ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని పి ఆర్ టి యు టి ఎస్ కార్యాలయంలో ఘనంగా 55వ పి ఆర్ టి యు టి ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా పి ఆర్ టి యు టి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సామల యాదగిరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమమే కాకుండా విద్యావ్యవస్థ బలోపేతం కోసం పి ఆర్ టి యు కృషిచేసిందని అదేవిధంగా ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఎన్నో జీవోలు సాధించిన ఘనత పి ఆర్ టి యు ది వారన్నారు ఉపాధ్యాయులు ఉమ్మడి సర్వీసు రూల్స్ గాని 010 జీతాలు గాని అప్రెంటిషిప్ రద్దు గాని అదేవిధంగా మహిళా ఉపాధ్యాయులకు స్పెషల్ క్యాజువల్స్ మెటర్నిటీ లీవ్స్ మరియు చైల్డ్ కేర్ లీవ్స్ ఇప్పించిన ఘనత పి ఆర్ టి యు దే అని వారన్నారు సంఘానికి విశిష్ట సేవలు అందించి పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు చింతపండు నర్సింగం మానేరు శంకరయ్య జనార్దన్ ల ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఉపాధ్యాయ మాసపత్రిక సంపాదకవర్గ సభ్యులు అబ్దుల్ జమీల్ రాష్ట్ర జిల్లా మండల శాఖ బాధ్యులు పాల్గొన్నారు

## పిహెచ్డి అర్హత సాధించిన విద్యార్థికి సన్మానం

నడికుడ,ఫిబ్రవరి 09 (ప్రభాతవార్త):



ప్రభుత్వ కళాశాలలో చదివి యుజీసీ అడ్వాన్స్డ్ పరీక్షల్లో ప్రతిభ చూపిన నడికుడ మండలం కంటాత్మకూర్ గ్రామానికి చెందిన బస్స రాజు పిహెచ్డి లో మంచి ఫలితాలు రావడంతో అంబేద్కర్ యువజన నాయకులు శాలువాతో సన్మానించి అభినందించారు. పీహెచ్డీ లో అర్హత సాధించడం గొప్ప విషయమన్నారు. ఉన్నత చదువు పూర్తి చేసి గ్రామానికి గుర్తింపు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు నెంబర్ బుస్స తిరుపతి, 1వ వార్డు నెంబర్ బుస భాగ్యరాజు, మాజీ వార్డ్ నెంబర్ బైరపాక భద్రయ్య, పంచాయతీ సెక్రెటరీ బుస శీను, గూడూరు అ ఖిల్,మంతపూరి తిరుపతి,దేవరాజు, దాసరి జయసాగర్,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని రాజుని మనసారా దీవించారు.

## సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడోత్సవాలలో సత్తా చాటిన శ్రీనివాస రామానుజన్ స్కూల్ విద్యార్థులు

ప్రభాతవార్త సుబేదారి:



హనుమకొండ జేఎన్ఎస్ గ్రౌండ్స్ లో సీఎం కప్ హనుమకొండ జిల్లా స్థాయి క్రీడోత్సవాలు సోమవారం రోజు ఉదయం ప్రారంభమయ్యాయి ఈ క్రీడోత్సవాలలో బాల్ బ్యాట్మెంటన్ హనుమకొండ జిల్లా ఛాంపియన్స్ గా ధర్మసాగర్ మండలం శ్రీనివాస రామానుజన్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి జట్టుకు ఎంపికయ్యారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సెక్రెటరీ భైరవీరన్న ప్రొఫెసర్ ఎర్రగడ్డ స్వామి హన్మకొండ జిల్లా బాల్ బ్యాట్మెంటన్ సెక్రటరీ మేడం శ్రీనివాస్ ధర్మసాగర్ ఎస్.జి.ఎఫ్.ఐ సెక్రటరీ మైసయ్య పిడి సుధాకర్ కుమారస్వామి తిరుపతిరెడ్డి బ్రహ్మచారి రవి తో పాటు సీనియర్ క్రీడాకారులు క్రీడాభిమానులు పాల్గొని ఈ క్రీడోత్సవాలలో విజయవంతం చేశారు

## ప్రేమ విఫలమై యువకుడి ఆత్మహత్య

కాజీపేట్ ఫిబ్రవరి09(ప్రభాత వార్త)



మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని మడికొండ ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటున్నటువంటి యాదవ కులం చెందిన ఆవుల.ప్రణయ్ కుమార్, తండ్రి,రవి, వయసు 24 సంవత్సరాలు, యువకుడు, ప్రైవేట్ జాబ్, చేస్తూ జీవనం సాగించేవాడు అదే గ్రామానికి చెందినటువంటి ఒక అమ్మాయిఆవుల.ప్రణయ్ గత రెండు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు.ఈ క్రమంలో యువతీ తల్లిదండ్రులకు వారి విషయం తెలిసి అతనికి దూరంగా ఉంచడం కోసం అమ్మాయిని మేనమామ ఇంటికి నల్గొండకు పంపించారు. అక్కడ నుండి అమ్మాయి వాళ్ళ మేనమామ ఫోన్ చేసి యువకుడిని బెదిరించడంతో యువకుడు భయపడి ఇంట్లో ఎవరు లేని సమయం చూసి గదిలో ఉరి వేసుకుని చనిపోయాడు. ఊరి నుండి వచ్చిన వాళ్ళమ్మ చూసి బోరున విలపించి చుట్టూ పక్కల వాళ్ళని పిలువగా అతను అప్పటికే చనిపోయాడు. మృతుని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మడికొండ పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కరాటే పోటీలలో మేధా హై స్కూల్ విద్యార్థులు ప్రతిభా

కాజీపేట్ ఫిబ్రవరి09(ప్రభాత వార్త)




న్యూ డ్రాగన్ ఫైటర్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ నిర్వహించిన 5వ ఇంటర్నేషనల్ ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ 2026 తెలంగాణా ఎల్బి,నగర్లో ఇండోర్ స్టూడియంలో సరూర్నగర్ లో జరిగిన పోటీలలో కాజీపేట రహమత్ నగర్ మేధా హై స్కూల్ చెందిన విద్యార్థులు కటాస్ విభాగంలో 11 మంది బంగారు బతకాల సాధించారు. ఈ సందర్భంగా మేధా హై స్కూల్ ప్రిన్సిపల్, డైరెక్టర్, డాక్టర్, వి.మధుకర్ రెడ్డి, విద్యార్థులను అభినందించారు

## సీనియర్ జర్నలిస్ట్ రమణకు శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్ట్ నాయకులు లు

హన్మకొండ బ్యూరో..ఫిబ్రవరి 9.(ప్రభాత వార

_)సీనియర్ జర్నలిస్ట్, మన తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి వల్లాల వెంకటరమణ జన్మదినం సోమవారం ఘనంగా జరిగింది. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, పూర్వ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి, సీనియర్ జర్నలిస్టులు వేముల సదానందం, చెరకు వేణు ప్రసాద్ తదితరులు వివి రమణను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు మిత్రులు వివి రమణను శాలువాతో సత్కరించి పూల బొకేను అందజేశారు. శతమానం భవతి అంటూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## న్యూఢిల్లీలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎన్సిసి క్యాడర్ను సన్మానించిన ప్రిన్సిపాల్

ఫిబ్రవరి 09, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్




:స్థానిక లాల్ బహదూర్ కళాశాల ఎన్సిసి పదో తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవం న్యూఢిల్లీలో పాల్గొని కళాశాలకు తిరిగి వచ్చిన ఇద్దరు క్యాండేట్స్ ను ఘనంగా సన్మానించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ డి.హెచ్. రావు తెలిపారు. కళాశాల నుండి ఢిల్లీలోని ఎర్రకోట గణతంత్ర పరేడ్లో పాల్గొని వచ్చిన ఇద్దరు క్యాడేట్స్ బి.మోహన్ నాయక్ సీనియర్ అండ్ ఆఫీసర్, సాయి చందర్, ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ ఎన్సిసి డైరెక్టర్ ఆధ్వర్యంలో ఎంపికై 45 రోజులు న్యూఢిల్లీలో క ఠోరమైన శిక్షణ పొంది జనవరి 26 రిపబ్లిక్ డే న్యూఢిల్లీ ఎర్రకోట భారత రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ఆర్మీ చీఫ్లు, విదేశీ అధ్యక్షులు పాల్గొన్న ప్రపంచం తిలకించి ఈ పరేడ్ లో భారత రాష్ట్రపతి, త్రివిధ దళాల ఆర్మీ అధికారులు, భారత ప్రధానమంత్రి, ఉపరాష్ట్రపతి మరియు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ పర్యటనంకరం ప్రత్యేక ఇందులో పాల్గొని రాష్ట్ర గవర్నర్ ఈనెల ఏడో తారీఖున హైదరాబాద్ రాజ్ భవన్ విందులో పాల్గొని సోమవారం కళాశాలకు వచ్చిన సందర్భంగా ఘనంగా సన్మానించినట్లు తెలిపారు. ఎన్సీసీ క్యాడేట్స్ ఇప్పటివరకు 77 మంది న్యూఢిల్లీ పర్యంలో పాల్గొన్నారు. వేలమంది ఎంపికలో ఎల్బీ కళాశాల క్యాడేట్స్ ఎంపిక అవడం ఢిల్లీలో పాల్గొనడం ఎంతో మంది ఇన్స్పిరేషన్ అని ఆర్మీ ఉన్నత అధికారులుగా స్థిరపడాలని యొక్క లక్ష్యమని పేదరికం నుంచి వచ్చి గౌరవమైన హోదాలో రెండు రాష్ట్రాల పరేడ్ లో ఓరుగల్లు ఆణిముత్యాలు ఎల్బీ కళాశాల నుండి పాల్గొనడం ఎంతో సంతోషం వ్యక్తపరిచి డప్పు, చప్పులతో మెయిన్ గేట్ నుంచి పూలదండలు బ్యాండు, నృత్యాలు, తపాకాసులు, కేకులు కే రింతలతో ఎన్సిసి క్యాడర్స్ వారికి కళాశాల ప్రాంగణంలో స్వాగతం పలితాలికినరు .కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించి వారి విజయాలను ప్రిన్సిపాల్ మరొక్కసారి గుర్తు చేసి ఇతర విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే. రాజేందర్ రెడ్డి కెప్టెన్, డాక్టర్ వి. మధుకర్ రావు, కే. భాగ్యలక్ష్మి ్మ, జూనియర్ అండ్ ఆఫీసర్ ఆర్ఏ శివాని, సాయి గణేష్, ఆసియా, సాహిత్య రవళి సిరివెన్నెల శ్రీకాంత్, రశ్మిత మొదలు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించి వారి విజయాలను ప్రిన్సిపాల్ మరొక్కసారి గుర్తు చేసి ఇతర విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలని తెలిపారు.

## కొత్త పాతోళ్లా మద్యే మున్సిపోల్స్

(పరకాల ప్రభాతవార్త )

మున్సిపాలిటీ ఎన్నికలు ప్రస్తుతం కొత్త వాళ్లతో పాటు మాది అభ్యర్థుల మధ్య కొనసాగుతున్నాయి. అనుభవం ఉన్న వాళ్ళతో కొత్తవాళ్లు పోటీ పడడం ఆసక్తికరంగా మారింది. నూతన అభ్యర్థులు విజయం సాధించడానికి ఎలాంటి పరిస్థితులు ఎదురైనా వెనుకాడేది లేదన్న ధీమాతో రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. మాజీ లైన్ వారు తమకు అనుభవం ఉంది కదా అనే నమ్మకంతో ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. కాగా పరకాల పురపాలక ఎన్నికల ముఖచిత్రము మారిపోయింది. ప్రతి పార్టీకి చెందిన ప్రత్యేక ప్రచార రథాలు తెల్లవారుజాము నుంచే పురపాలక ప్రాంత పరిధిలో తిరుగుతున్నాయి. పుర పాలక మండలిలో 22 కౌన్సిలర్ వార్డుల అభ్యర్థులు ఉదయం,సాయంత్రం తమ అనుచరణ గణంతో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తుండడం విశేషంగా మారిపోయింది. ఉదయం సాయంత్రం నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారం పాల్గొంటున్న వారికి ఆయా అభ్యర్థులు ఉదయం రూ 200 సాయంత్రం రూ 200 లు పారితోషకం అందిస్తున్నారని ప్రచారకులు చెబుతున్నారు. ప్రచారంలో కూడా అనుభవజ్ఞులు హాజీ తులసి ముందుకు కదులుతున్నారు. కొత్తవాళ్లు గెలుపు దిశగా దూసుకుపోతున్నారు. ఈ క్రమంలో పరకాల పురపాలక మండలిలోని 22 కౌన్సిలర్ వార్డు స్థానాలలో తీవ్ర పోటీ నెలకొంది. పరకాల పుర ఎన్నికల చిత్రం రంగుల మయంగా మారింది.

## ఆడబిడ్డల ఖిబతుకమ్మఖి స్థలానికి కబ్జా సెగ

భీమదేవరపల్లి: ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త )

మంత్రి పొన్నం ప్రభాకర్ భూమి పూజ చేసిన స్థలంలోనే అక్రమ రిజిస్ట్రేషన్హనుమకొండ జిల్లా కలెక్టర్కు రంగయ్యపల్లి సర్పంచ్ మండల రజిత,గ్రామస్తుల భారీ వినతిప్రభుత్వాలు, దాతలు గ్రామాభివృద్ధి కోసం అడుగులు వేస్తుంటే, కొందరు స్వార్థపరులు అక్రమ మార్గాల్లో సామాజిక ఆస్తులను కాజేస్తున్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రంగయ్యపల్లి గ్రామంలో ఒక గ్రామవాసి ఉదారతతో ఇచ్చిన బతుకమ్మ ఆట స్థలంపై కబ్జాకోరుల కన్ను పడింది. తప్పుడు పత్రాలతో రెవెన్యూ అధికారులను బురిడీ కొట్టించి, గ్రామస్తులందరి ఉమ్మడి కల అయిన బతుకమ్మ స్థలాన్ని అక్రమంగా పట్టా చేయించుకున్న వైనం ఇప్పుడు జిల్లావ్యాప్తంగా కలకలం రేపుతోంది.ఉదారతను అడ్డుకుంటున్న అక్రమార్జగ్రామంలోని ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ జరుపుకోవడానికి సరైన స్థలం లేక పడుతున్న ఇబ్బందులను గమనించిన అదే గ్రామానికి చెందిన శ్రీ లక్కిరెడ్డి తిరుపతి రెడ్డి, ఒక గొప్ప సంకల్పం తీసుకున్నారు. తన సొంత ఖర్చుతో వంగర గ్రామ గౌడ సంఘం వద్ద ఉన్న సర్వే నంబర్ 177/ది పరిధిలోని 30 లక్షల రూపాయల విలువైన 30 గుంటల భూమిని సేకరించారు. ఆ స్థలాన్ని మోడల్ బతుకమ్మ ఘాట్గా అభివృద్ధి చేసి గ్రామ పంచాయతీకి అప్పగిస్తానని గ్రామస్తుల సాక్షి గా హామీ ఇచ్చారు. దాత చొరవను గుర్తించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారు కూడా స్వయంగా రంగయ్యపల్లికి విచ్చేసి ఆ స్థలంలో భూమి పూజ నిర్వహించి, తన వంతు సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.అధికారుల కళ్లుగప్పి.. అక్రమ పట్టా!ఇంతటి పవిత్రమైన ఆశయంతో సాగుతున్న ఈ ప్రక్రియలో గ్రామవాసి ఎల్లబోయిన రంగయ్య (తండ్రి: కొమురయ్య) ప్రవేశించాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సదరు సర్వే నంబర్ 177/ది భూమికి సంబంధించి తప్పుడు ధృవపత్రాలు సృష్టించి, రెవెన్యూ రికార్డుల్లో తన పేరును అక్రమంగా చేర్చుకున్నట్లు సమాచారం. ఈ భూమిపై తనకు ఎలాంటి హక్కు లేకపోయినా, అధికారుల అండదండలతో లేదా వారిని తప్పుదోవ పట్టించి పట్టా చేయించుకోవడమే కాకుండా.. ప్రభుత్వం ఇచ్చే రైతుబంధు, రుణమాఫీ వంటి ఫలాలను కూడా చట్టవిరుద్ధంగా పొందుతూ ప్రభుత్వ ధనాన్ని కొల్లగొడుతున్నాడని గ్రామ పంచాయతీ ప్రతినిధులు మండిపడుతున్నారు.

## ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా సర్పంచ్ అజయ్ కుమార్



భీమదేవరపల్లి: ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త)

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గ్రామ ప్రజలతో మాట్లాడుతూ వ సమస్యలను తెలుసుకుని, ప్రభుత్వం నుంచి నిధులు అందగానే ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ పారిశుద్ధ్య పనుల పట్ల సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోడిగె శ్రీనివాస్,గ్రామ కార్యదర్శి మధు, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.